UNIVERSAL
LIBRARY
OU_204396
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

3-70—5

# విశ్వస్వరాజ్యం

## (క్రొత్తనాటకం)

రచయిత:

వేదాంతకవి అను

వేదాంతం వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

1945

పీరైటు ] [ వెల రు 1—8—0

హక్కులన్నీ గ్రంథకర్తవి.

## ప్ర క ట న

నా లిఖితపూర్వకమైన అనుమతి లేనిదే, ఎవ్వరూ ఎక్కడా ఏవ్యాపారాలకీ, ఏప్రదర్శనాలకీ, సినిమాలకీ, ఫోన్‌రికార్డులకీ, రేడియోలకీ, ఈ విశ్వస్వరాజ్యం నాటకంలో కథగానీ, పద్యాలుగానీ, గేయాలుగానీ, వచనాలుగానీ, వాడుకోగూడదు. నా పర్మిషన్ లేకుండా, అతిక్రమించి యీ నాటకాన్ని ఎవరైనా ఎటువంటి వ్యాపారాలకి ఉపయోగించుకొన్ననూ నేను జరిపెడి క్రిమినల్ సివిల్ చర్యలకు బాధ్యు లగుదురు.

ఇట్లు
వే దాం త క వి
అను
వేదాంతం వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

ప్రథమ ముద్రణ — 1000 ప్రతులు.

శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల
రా జ మం డ్రి
1945

# నా మాట

ఈ "వి శ్వ స్వ రా జ్య ం" నాటకాన్ని నాచిన్నతనంలో వ్రాసింది. కొన్నాళ్లు రంగుపూసుకొని గజ్జెగట్టుకొని హంగుదార్లతో వూళ్లమీద పడ్డది.

పురాణనాటకాల్లో పద్యాల్ని బాగా వల్లించి జాడించి చదివే రోజులు నన్ను ముట్టడించి యిన్ని పద్యాల్ని విజృంభించే నాటకాన్ని వ్రాయించినై.

పద్యాలమీద మోజుపడి ప్రజలు మోరలెత్తుకొని కూర్చున్ననాడు, నటరాజులంతా వాళ్లకొ్కవల్సినన్ని పద్యాలు మోపులు కట్టుకొచ్చి పడేసే వాళ్లు. అయితే ఆపద్యాల్లో వున్న నిషా యేమిటోగాని, ప్రజలంతా వాస్తవ జగత్తును మఱచిపోయి స్వప్నజగత్తులో పడిపోయినారు.

పద్యాలూ రాగాలూ కల్సి యెటువంటి అయోమయస్థితిలోకి తెచ్చి పెట్టినైరా బాబూ అనుకొని, తిరిగి, నేను గూడా యీ స్వప్నజగత్తులో పడివున్న ప్రజల్ని వాస్తవజగత్తులో పడేయటానికి యీ నాటకంలో యిన్ని పద్యాలు మోపులుకట్టి పడేయాల్సివచ్చింది.

నాటకంలో కథ అంతా నా స్వంతకల్పన. ప్రస్తుతంలో ఈనాటకాన్ని చదివి నాట్యకళారాధకులూ, రసికజనమనోభిరాములూ ప్రదర్శించినట్లయితే ప్రజలకి విశ్వస్వరాజ్యం ఎక్కడుందో చూపిస్తారు.

వే దా ం త క వి.

# ఏమిటా?

దేశంలో రేగిన స్వాతంత్ర్య పిపాస కవితాప్రపంచంలో తగినంత సంచలనం కలిగించలేకపోయింది. దీనికి కారణం—కావ్యజగత్తు ప్రజా జీవితంతో సంబంధములేని స్వప్నజగత్తుగా తయారుకావడమే.

సాహితికి సంఘ జీవితానికి గల సన్నిహితత్వాన్ని పునరుద్ధరించి రెంటికి మెరుగులు దిద్దడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆకాశమార్గాన ప్రవహిస్తున్న కవితాస్రవంతిని భూలోకానికి మరల్చి ప్రజాజీవిత సుక్షేత్రంలో బంగరుపంటను పండిస్తున్న తెలుగు రైతులలో వేదాంతకవిగారొకరు.

నేలవిడచి సాముచేయడం అలవాటులేకపోవడంచేత, వేదాంతకవిగారు జాతీయ చైతన్యపు తాకిడినుండి తప్పించుకోలేకపోయారు. బానిసబతుకులో చితికి చీకాకైన జాతి దురవస్థను చూచి వ్యథితమై రెపరెప కొట్టుకున్న హృదయం వీరిది. ఈ హృదయంలో పొంగిపొరలిన ఆవేశంలో 'విశ్వ స్వారాజ్యము' అవతరించింది.

ధ్వని ప్రధానమైన ఈరూపకం తెలుగు నాటకరచనలో ఒక స్వతంత్ర పంథాలో నడచింది. నాటి ప్రేక్షకుల అభిరుచి కనుగుణ్యంగా పద్యమయ మయింది. హృదయాన్ని ఉద్రిక్తంచేయగల పద్యాలు అమూల్యాలంకారాలు ఈ రూపకానికి. పాలకవర్గపు రాజనీతిని, జాతీయోద్యమంలో వివిధవర్గాల స్థానాన్ని పాత్రను, స్పష్టంగా 1935 నాటికే అవగాహన చేసుకొన్న నిశిత దృష్టి వేదాంతకవిగారిది.

కారుచీకటులపై కలియబడి పోరాడుతున్న కష్టజీవుల కండగా నిల్చిన ప్రజాకవి వేదాంతకవి. కవితాలోకానికి ఇదిగో వారి హెచ్చరిక.

"మీ అద్వితీయ ప్రతిభా సంపత్తులను ఈసమయంలో పుష్ప మకరందము నాస్వాదించు సోమరి తుమ్మెదలమీదనే వృథాచేయకుడు. ఈసమయము భట్రాజు కవిత్వమునకు సమయముకాదు. దేశ బానిసత్వమును పటాపంచలుగ చేయగల వ్రాతలే వ్రాతలు."

"జగంకోస మీయుగంమూసలో సదువులు అన్నీ కరగాలోయ్"

(కొత్తపాటల్లోది)

ఈ మహత్తర లక్ష్యాన్ని రచయితలు మరువకుందురుగాక !

క॥ వెంకటరామశాస్త్రి.

# నాటకంలో ముఖ్యమైన పాత్రధారులు

భరతమాత—భారతీయులను కనిపెంచుతున్న తల్లి, జనకుని ఇల్లాలు

జనకుఁడు—భారతీయులను కాపాడుతున్న తండ్రి

విద్యానిధి—భరతమాత పెద్దకుమారుడు, చదువుకొన్నవాఁడు

ధర్మరాజు—భరతమాత రెండవ కుమారుఁడు, జమీందారుడు

బలుఁడు—భరతమాత మూడవ కుమారుడు, షావుకారు

శూరుఁడు—భరతమాత నాల్గవ కుమారుఁడు, రైతు

రత్నం—భరతమాత కడగొట్టు బిడ్డఁడు, కూలివాఁడు

తిక్కశాస్త్రి—భరతమాత సంస్థాన కవీశ్వరుఁడు, చమత్కారి

దండధరుఁడు—భరతమాత సంస్థాన భటుఁడు, ధైర్యముగలవాఁడు

ప్రభంజనుఁడు—భరతమాత సంస్థాన భటుడు, శౌర్యముగలవాఁడు

భేతాళుఁడు—దరిద్రదేవత పెద్దకుమారుఁడు, దుష్టబుద్ధిగలవాఁడు

భైరవుఁడు—దరిద్రదేవత రెండవ కుమారుఁడు, నీచమైనవాఁడు

## స్త్రీలు

రాజ్యలక్ష్మి—భరతమాత కోడలు, భరతమాత కొడుకుల ధర్మపత్ని

దరిద్రదేవత—లంకనుంచి వచ్చిన తల్లి, మోహినిగా మారినది.

శ్రీ

# విశ్వస్వరాజ్యము

## ప్రథమాంకము

### 1 వ రంగం

[ఉన్నతమైన పర్వతప్రాకారాలమధ్య సర్వసుందరవిశాలకాంతారములచే విలసిల్లుచున్న రాజధాని, వజ్రపురము, ప్రభాతకాలము, మహోత్సవములో ప్రజలు ప్రవేశింతురు.]

కీర్తన

వేదమాతలచేతఁ బెరిగిన తల్లి
రతనాలబొజ్జతో రాజిల్లు తల్లి
చెలువైన లోగిళ్లసిరులున్న తల్లి
నిఖిలవిద్యలనెల్ల నేర్పిన తల్లి
చల్లనిసంకల్ప మల్లారు తల్లి
పండునోములునోచి పండిన తల్లి
సౌందర్యములనేలు చక్కని తల్లి
ముల్లోకములవాని మురిపించు తల్లి
బ్రహ్మాండకర్తకు రాణివై తల్లి
కడలికావలివాంధ్ర నెలకొల్పుతల్లి
ఎత్తైన గిరికోటలెత్తిన తల్లి
శృంగారవనములఁ జిగిరించు తల్లి

బంగారు నదులను పాటించి తల్లి
నవరత్నఖనులను సవరించి తల్లి
పలురకమ్ములపంట పండించి తల్లి
భువనైకశూరులఁ బోషించి తల్లి
పోతుగడ్డను పురుషపుణ్యాల తల్లి
వీరనారీమణులు ప్రీతిల్లు తల్లి
మమ్ముగంటివికాదె మముగన్న తల్లి
ఈచిరంజీవుల నేలవే తల్లి

(తెరపడును) (నిష్క్రమింతురు)

## 2వ రంగం

[పైడిమేడలో నవరత్నఖచితహంసతూలికా తల్పమందు
పరుండి వున్న భరతమాత లేచి జనకునితో]

భరత—శ్రవణానందంగా ఈవినవచ్చిన గేయాలు ఎవరు ఆలాపన చేశారోగాని, మృదుమధురభావగంభీరములై ముద్దులు మూటలు గట్టుచున్నవి. మీరు వినలేదా?

జనక—విన్నాను.

గీ. కడుపుతీపిచే తల్లి పాల్గుడిపి నపుడు
పొర్లి కేరింతలనుగొట్టి ముద్దుగొలుపు
స్వర్ణడోలికలలోని పాపాయిలవలె
బిడ్డలందఱిమొఱ వినపడ్డదేమొ.

భరత—ఈగేయాలు మనతనయులు తీసినవేనా?
లేక భ్రమతో

ఉ. చీమచిటుక్కుమన్న మృదుశీతలగాలి పటుక్కుమన్న రా
కామణి కూనరాగము సుఖమ్ముగఁదీయఁ దదీయమాధురీ
కోమలగానముల్ సుతునిగొంతుకనేమొ యటంచు బిడ్డపై
ప్రేమనుజూపు భావమును వేడుకతో సెలవిచ్చుచుంటిరా.

జనకు——కాదుకాదు. నిజంగా మనబిడ్డల పాటలే అవి. (ముందు చూచి) అవచ్చే దెవరు?

భరత——(చూచి భయవిస్మయాలతో వుందును)

[భీకరవికారస్వరూపిణియై దరిద్రదేవత ప్రవేశించును]

జనక——నీ కెందుకు భయం? భయపడక. (చూచి) ఓసీ! క్రూరదృష్టికంర స్వరూపిణీ! ఎవతెవే నీవు? దగ్గఱకు రాకుము (భరతమాతను దగ్గఱకు తీసికొనును).

దరిద్ర——స్వామీ! దణ్ణం. నా పేరు దరిద్రదేవత. (భరతమాత దగ్గఱకు రాఁబోవుచూ) అమ్మా!

భర——నాకు భయం వేస్తున్నది. దానిని ముందు అవతలికి పంపించండి. (వణకును)

జనకు——(కోపముతో) ఛీ! దరిద్రదేవతా! పో మ్మావలకు ఏమిటి మొండివేషం?

దరిద్ర——స్వామీ!

గీ. లలిత సుస్నిగ్ధ నవరత్న కలితమైన
సౌధములు గల నీదు రాజ్యమున జనక!
చోటతలకాయ యంతయు దూర నాకు
నందులేకపోయెను గ్రహచార మేమొ.

జనకు——నీ చూపు సత్వపాపాలకే తోపు. నీ రూపం కోపిష్టివాళ్ళకి తీపు. నీ మాట నోటిముట్టుపై రోకటిపోటు. నీ రాక మృత్యుదేవతా

భాశ. కనుక, ఓ దిక్కుమాలిన దరిద్రదేవతా! ఏ దిక్కువారు నిన్ను సమ్మతించి రానిస్తారో అక్కడికి తరలి పొమ్ము.

చ. సరళ గుణప్రసూన లత, చక్కని నోములపంట పైన్ ధను
ర్ధర రణరంగ సింహాలను ధర్మ కుమారులఁ గన్నతల్లి యీ
పరమ పతివ్రతామణి తపస్సు ఫలించు వరాల గడ్డపై
చరణము పెట్టి యుండు వటె? చావక ఓసి! దరిద్రదేవతా.

దరిద్ర—అయ్యా! ఆగ్రహించకండి. మీదయతో నేను కూడా ఈ దేశంలో చల్లగా బ్రతుకుతా.

జనక—నీవంటి దరిద్రమొహాలికి ఈదేశంలో తావులేదు. తర్లిపొమ్ము.

మ. సకలైశ్వర్య కళావిలాస గుణయోషారత్నమై బ్రాహ్మియై
శుకయోగీంద్రకవీంద్ర వాగ్రసధునీ శుద్ధాంత ముగ్ధాంగనా
సుకుమారత్వము నూపు భారతకథాశృంగార పద్మాలయా
సుకుమారత్వము మాపవచ్చితివటే? చుల్కంగ ఓ ఘాతకీ.

భరత—ఇంతసేపు ఈ పాపిష్ఠురాలితో వాగ్వాదమా? దీని కిల్లా చను విచ్చి మాట్లాడినట్లయితే మరల దీనిని మరల్చుట మనతరమా?

గీ. ఒరులగుమ్మంబులేదని యొక్కనాఁడు
గూడ త్రొక్కి యెఱుంగము నేఁడు దీని
వలన మనము త్రొక్కవలసి వచ్చునేమొ
అకట! నాయిల్లు పొట్టఁ బెట్టుకొనునేమొ.

దీనికింకా శాంత వచనాలు పనికిరావు. ఇహ తగిన శాస్తిచేసి పంపించండి. దీని రోగం తగిలిన యింకా కుదుర్చుట యెవరి తరంగాదు. దీనిరోగానికి చిహ్నం సోమరితనం. ఏమిటి? పలకకుండావున్నారు? దీని మచ్చుమాటలకు లోఁబడలేదుకదా. ఓసి! దరిద్రదేవతా!

సీ. గుబురురత్నములున్న కోటగోడలపైన
చికిలింత మొలుపవచ్చితివ సవతి!
స్ఫటికసంపుటవజ్ర సౌధభాగములపై
జిల్లేడు పెంచనెంచితివ కులట?
చెలువైన రవ్వల సింహాసనముమీద
త్రాచుపాముల నిల్పఁదలఁచితివటె?
కొమరైన పసిఁడికావ్యములన్ని బొత్తిగా
చెదలవాతనుబెట్ట చేరితివటె?

గీ. విశ్వజనసోదరత్వము విశదపఱచి
పెంచఁబడు నాదుబిడ్డల మంచియొక
మత్యమును గంగలోఁగల్పి మహిమచితిపి
భరతమాతకడుపు కాల్ప పాల్పడితివె?

జనక—అనివార్యశౌర్యరణధుర్యులై ఔదార్యహృదయ గంభీరవిలక్షణా లక్షితవిశాల విచక్షణాదృష్టిగల భారతీయులే మనకు పుట్టినవారైనట్లైతే దీనియాటలిహ సాగనివ్వరు.

దరిద్ర—పిడికెడు బిచ్చంపెట్టడానికి శక్తిలేనప్పుడు పెట్టువాకిలిసైనా బుద్ధిమంతులు చూపింతురు. అదిలేకపోగా నాయాటలుగూడా సాగనివ్వమని చివ్వకుకాలుద్రువ్వెదరుగా? అయిననూ ఏ మాత్రం నాతో డీకొని జయింతురో చూస్తా! (మిర్రిచూచు)

భరత—(భయంతో) చూచితిరా! దానికసి. కంటితో పసిపట్టుచున్నది.

జనకు—చూడనీ. మనపిల్లలసంగతి తెలుసుకొనుటానికే చూస్తున్నది. భయపడక. అదిగో! మనబిడ్డలు వస్తున్నారు.

[విద్యానిధి, ధర్మరాజు ప్రవేశింతురు]

దరిద్రదేవత నక్కి నక్కి దాగుకొని చూచును.

భరత—నాతండ్రులారా! రండి.

విద్యా—తల్లీ! ఈకురూపి యెవతె?

భరత—నాయనా! విద్యానిధి!

ఉ. సుంతయుఁ గష్టముల్ బడనిసోమరుపోతులతోడ బుట్టు, ర
వ్వంత దయారసమ్ము కనుపట్టని వట్టిశిలామనస్సు, దు
ర్దాంత దురూహ మోహవిషదంత దిగంతవధాయమాన ని
ర్ఘాంత దరిద్రదేవతర; రాజ్యములో మునుపెప్డు లేదురా,

పైగా పైబడి బెదరిస్తున్నది.

విద్యా—(ఆశ్చర్యముతో) దరిద్రదేవతా; క్షామదేవతయన్న నిదియే?

ఉ. ముప్పదిమూరుకోట్ల జనముల్ బరిపాలనచేయు కోటలో
నెప్పుడు కాలుపెట్టితివి యేమతిహీనుఁడు నీతిదూరుఁడై
యిప్పురి నర్ఘ్యమిచ్చె? నిలుమీ! కనుమీ బలియిచ్చుకొందు, ని
న్నిప్పుడు భారతావనికి; ఏడుపుగొట్టు దరిద్రదేవతా.

నిన్ను చూచి జాలిపడ్డ ముసలివాళ్ళని బెదరిస్తున్నావా?

ఉ. నీబెదరింపు నాదు జననీజనకుల్ కని భీతిఁజెందు న
ట్లీబెదరింపు మమ్ము కదలింపవు వంపవు, నిన్నుమాత్రమే
యూబిలో పాతిపెట్టెదము యూహ యొనర్పవు; నీశరణ్యుఁడే
జేబులోయుండెనో కనుము సిగ్గుయులేని దరిద్రదేవతా.

ధర్మ—అన్నా! ఈవికృతాకారమేమిటి? చతుస్సముద్రవేలావలయితం బయిన వసుంధరాచక్రము నేలుభారతీయులను బెదరించుటేమిటి?...

చ. దుర్మద వృత్తి నొందొరులు దూకుడుగాఁ బయి దూకబోవు త
ద్దుర్మతు లిందు లేరు, తల ద్రుంచనె యుండిన? దక్కనిత్తు నా
కర్మము నూచి కాల్నిలుప గల్గుటకున్ దిలకంపవత్తు వా
చర్మము వల్చివైతును పిశాచపురూపు దరిద్రదేవతా.

[బలుడు ప్రవేశించును]

బలు—అన్నలారా! ఏ మది? ఎన్నడూ క్రోధావేశం ఎఱుగని మీ వర్చస్సు లిట్లా వుంటానికి కారణం ఏమిటి? తలిదండ్రులారా! మీరు కూడా చిన్నబోయి మిన్నకున్నారేమి? (ఆశ్చర్యముతో దరిద్రదేవతవంక చూచి) ఓసీ! రక్కసీ! నీ వెక్కడిదానవే? (దరిద్రదేవత పారిపోవుటకు చూచు) నిలు నిలు నీచురాల? దొంగభయములు అభినయింతు వేమి? నిన్ను నేలకి రాయనిదే వదలిపెట్టను.

జనకు—కుమారా! బలా! ఇది దరిద్రదేవత.

బలు—ఓసీ! గృహచ్ఛిద్రహేతుభూతకీ! దరిద్రదేవతా పాతకీ! నిలు నిలు.

శా. నీవా తొల్లి కుచేలు నింటఁ గొలువై నిష్ఠన్ వినాశమ్ముపై
ఆవేశమ్ముగఁ దాండవించితివి; దైత్యారాతి నీ గ్రుడ్లు నాఁ
డేవేళన్ బొడిపించెనో తిరిగి నేఁడే నీవు దేశమ్ములో
జీవింపన్ జనుదెంచినావటె? యిసీ! చెండాడెదన్ రక్కసీ!

[శూరుఁడు ప్రవేశం]

శూరు—సోదరా! ఎవరిపై మీ క్రోధావేశం? మన జననీజనకులపైకి ఎవరైనా దండెత్తి వచ్చారా? (దరిద్రదేవతను చూచి) రోత గొట్టు మొహంతో వున్న ఈమె ఎవతె?

బలు—ఇది దరిద్రదేవత. దీనిమూలంగానే కొంపలో ఇంతక్రోధ సంక్షోభాలకి కారణం.

శూరు—ఈ దరిద్రదేవతని రానిచ్చి యింతసేపెందుకు వూరుకున్నారు?

ఉ. ఓసి! దరిద్రదేవత! మహోగ్రరణావనిశూరులందున
గ్రేసరులై మదేభరిపుకేసరులై రసికావతంసులై
భాసిలుచున్న యీనిఖిలభారతయోధులమధ్యనిల్చి పే
ర్వాసి గడింపనీతరమె? దాతుముత్రోతుము పాదునూతిలోఁ.

దరిద్ర—అయ్యలారా! మీవంటి దక్షులకు నాబ్రదుకు భారమైన దైతే, పోనీ ఆవస్తున్న చంటివాని పాలపడనీయండి.

భరత—ఓసీ! నాపసికూనపాలిట, నాకూలిరత్నంపాలిట బ్రహ్మరాక్షసివై పడెదవటే? ఔరా!

గీ. ఆజగజ్జనకుఁడే అవనినేను
నోచుకొన్న నోములకు సంతోషపడక
పిరికివారి నాకిచ్చుచో వెఱవకీవు
చంటిపాపలజోలికి చనఁగగలవె?

విద్యా—తల్లీ! భరతసామ్రాజ్య కల్పవల్లీ!

మ. క్షితిపై జాతికి జీవమిచ్చు కరుణాక్షీరాంబుధిఁ బుట్టి నీ
రతనాల్ గర్భము నత్తగవ్వలనుప్రారబ్ధంబుచేఁగన్న నిఁ
వెతలఁ దుర్గతులఁ దురంతవధలఁ వేధించుదారిద్ర్యదే
వతకుఁ నీపసికూనలఁ బలికినొప్పంజెప్పి మేముందుమే.

[రత్నం ప్రవేశం]

రత్నం—అన్నా! సకలవిద్యాప్రవీణా! ఏల ఈఅపూర్వ నిర్వక్రమాలంకార ధౌరేయులగు సహోదరులూ యీ వీరసింహ కిశోరకుల గన్నతలిదండ్రులూ నీవూ కోపోద్దీపిత మానసులై యున్నారు?

(చూచి) ఈమె యెవతె? పాపం కళాకాంతులు తప్పి తెల్ల బోయియున్నది?

దరిద్ర—నాయనా! కూలిదొరా! ఈ దరిద్ర దేవతకింకా నీవే దిక్కు.

(అని దగ్గరకు పోబోవును)

భరత—(అడ్డుపోయి) ఆ, ఆ కిరాతకురాలా! నిలు నిలు.

జనకు—(లేచి) సమస్తధర్మవిధ్వంసకీ! ఆగుము.

విద్యా—(కోపమున) పాపభీతిలేనిపాతకీ! ఇటుచూడు మూడినదే

ధర్మ—(ఉగ్రుడై) ఓసీ! ప్రళయకాలభయంకర స్వరూపిణీ! ఇదిగో! ఖడ్గదేవత. బలిగోరి తీరుతుంది. జాగ్రత్త.

బలుడు—(పండ్లు కొరికి) ప్రేతభూతపిశాచ సంపర్క సంజాతకీ ఘాతకీ! ఒడలితాట నొలిచివేస్తా.

శూరు—(పెద్దగా) ఓసీ! దరిద్రదేవతా! దుష్టురాల! కుకర్మురాల!

(అచ్చటికి వచ్చుచున్న తిక్కశాస్త్రి ఆ కేకతో వులిక్కిపడి తత్తరపాటున చూడకుండా వచ్చి దరిద్రదేవతదగ్గఱ కూర్చోబోయి పరాకున దానిని చూచి "అమ్మో" అని లాపుకేక పెట్టుచూ కూలి పడును)

భరత—నాబిడ్డలారా! ఆబిడ్డడెవరో చూడండి పాపం.

విద్యా—(దగ్గఱకు వచ్చి) అయ్యా! భయములేదు.

తిక్కశాస్త్రి—(ఉలిక్కిపడి) భయపెట్టకుండా చంపుతావా?

ధర్మ—(దగ్గఱకొచ్చి) కాదు కాదు. వేమూపిశాచాలంగాము.

తిక్క—(ఏడ్పుతో) మఱేమిటారేంపిశాచాలు?

బలుడు—(నవ్వుతూ) అదికాదయ్యా!

తిక్క—ఓసి నీదుంపతెగ. నీకెన్నిగొంతులున్నవే? ఆ చంపు.

శూరు—(బిగ్గఱగా) చాదస్తమా పిలుస్తుంటే.

తిక్క—(ఉలిక్కిపడి) అమ్మబాబోయ్, చంపటానికి పిలిస్తే నెవరు వస్తారు ? ఇప్పుడు నాచాద స్తమే ప్రశస్తం.

రత్నం—మేము చంపేవారంకాదండి. చంపేది దరిద్రదేవత.

తిక్క—ఊ...ఏమిటీ, మీరెవరూ ? ... మ్రింగేవారా ? ఓసి నీదగ్గ తెన్నిటక్కుటమారవిద్య లున్నవే ? నిముషంలో ఎన్నిగొంతులు మారుస్తావ్.

భరతి—బిడ్డలారా ! ముందాదరిద్రదేవతను తరుమండి. తర్వాత వీరికి స్పృహవచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

తిక్క—ఓసి నీయెత్తు లెవరికి తెలియవులెద్దూ.

విద్యా—ఓసీ ! పాపిష్టురాల ! ఇంకా ఒక్కక్షణమిచ్చుట నీవు నిల్వటానికి ఆస్కారంలేదు పద. తమ్ములారా ! దీనిమత్సర ముడిగించి గెంటివేతమురండి.

దరిద్ర—(నవ్వి) ఏమిటి ! నన్ను గెంటటానికి మీకు గుండెలున్నవిగా ? (అందరూ చుట్టుముట్టడించి గెంటబోదురు. దరిద్రదేవత వికటాట్టహాసంతో భీకరాకారముతో విభ్రమము గొల్పుచూ అగ్నిదుమారాల్ని గ్రక్కుచూ, నానాజీవకోట్లనీ లేపి పరుగెత్తింపుచూ)

సీ. పసిడికొండపయిని ఘాలాతుని గృహమ్ము
గాటిలోఁ జేర్చుటఁ గాంచఁబడదె ?
వైకుంఠవాసుని ద్వారకానగరి, నా
నడిసముద్రమున గూల్చఁబడుటవినరె ?
అందఱదృష్టంబు లఱచేతఁ గలబమ్మ
పాలతికి చిప్పఁజూపుటలు కనరె ?
పూజనీయులయిన రాజాధిరాజుల
ఘోరాటవికిపోష్ట్ర గుర్తులేదె ?

గీ. సాంప్రతాపాగ్ని పర్వతాననము చిట్లి
భగ్గుమనునప్పు డెవ్వఁడు నెగ్గగలిగె ?
మీరలా ! నన్ను బంధించువారలౌర !
దేశమును ధ్వంసమునుజేసి తిందుమిమ్ము.

(ప్రతిజ్ఞ చేసి నిష్క్రమించును)

(అందఱూ విభ్రాంతిపడి చూచుచుందురు)

రత్నం—(లేచి) ఇంతమాత్రానికె వెఱవగూడదు.

మ. తరమే ? బ్రహ్మకు వానియబ్బకు సమస్తంబైన శస్త్రాస్త్రని
ర్ఝరణీనాథులకైన మమ్ముగెలువన్ ? రానిమ్ము కానిమ్ము దు
స్తరదారిద్ర్యపిశాచినిన్ బయికి; నాతల్లీ చిరంజీవులై
పరగన్ మాకిడు నీదుదీవెనలవే వ్యర్థంబులేగానిచోన్.

జనకు—నాయనా ! కూలిరత్నమా ! నీవు చెప్పినవన్నియు యథార్థములే. కానీ సాధింతునని ప్రచండప్రతిజ్ఞ చేసి పోయిన ఆదరిద్రదేవత యేరూపంతో రాజ్యముమీద పడనున్నదో జాగ్రత్తగా కనిపెట్టుచూ రాజ్యలక్ష్మి అభిమానాన్ని గాపాడుటకై తగు ప్రయత్నాలకు పోయిరండి.

[కుమార్లంతా లేచి]

కుమార్లు—జననీజనకులారా ! నమస్కారములు.

(వీర గేయాలు పాడుకొంటూ నిష్క్రమింతురు)

జనకు-భరత—(లేచి) చిరంజీవులారా ! సుఖముగా పోయిరండు.

భరత—పాపం ఇతఁ డెవ్వరో వీని సంగతి విచారెంతమూ ?

జనకు—(నవ్వి) భయంతో స్పృహతప్పి పడ్డాడు. వట్టి అలిపిరికివాడు. మనలను చూచి కూడా జడుసుకొంటున్నాడు పోదాం పద. లేచు నేమో. (భరతమాత-జనకుడు నిష్క్రమింతురు)

శిష్యు—(ఆవులింతలతో ఒడలు విఱుచుకొనుచూ) అబ్బా ఏమిటీ గొడవ? ఇ వెక్కడ పిశాచాలురాబాబు చంపుకు తింటున్నై, (లేచి నలువైపులా చూస్తూ) ఇప్పటికి గండం తప్పిందిబాబు, ఇంకా యోగం యెప్పుడు పడుతుందోగాని, బ్రదికి బయట పడ్డాను. (ఉలిక్కిపడి నలువైపులా చూస్తూ) సర్వసంపదలకీ, ఆలవాలమై ప్రసిద్ధికెక్కిన యీ భారతభూమి భూతప్రేతపిశాచాది గణాలకి గూడా ఆటపట్టని నేడు బాగా బోధపడ్డది. గతించిన భారతయుద్ధంలో మరణించిన కౌరవవీరు లేమాతారు మఱి?. మన కిప్పుడు పట్టివదలకుండావున్న పిశాచాలుగా మారారు. చింత చచ్చినా పులుపు చావనట్లు వీ ళ్లెంత చచ్చినా కొలుపు మానరు. కౌరవమేళం వదలిందనుకొంటే, మళ్లీ గౌరవ మేళం వచ్చిపడిందెట్లా (తొంగి తొంగి చూస్తూ) వీటి కంటపడకుండా వీటి మచ్చుమాపే పన్నాగం పన్నాలి.

(నిష్క్రమించు తెరపడు)

శ్రీ

# విశ్వస్వారాజ్యము

## ద్వితీయాంకము

### 1 వ రంగం

[మనోహర వనసీమ, సరసీరుహాలతో విరాజిల్లుచున్న సరోవరము, అచ్చటికి విద్యానిధి అశ్వారూఢుడై వస్తాడు, చక్కని పూలతీగెలదగ్గఱ దిగి, పూలను కోస్తూ]

విద్యా—

మ. చెలిమై చల్లని పిల్లతెమ్మెరలతోఁ జెల్లాట చెన్నారగా
గల యీనూత్నగుణప్రసూన లతికాకాంతాలలామంబు కో
మల సౌరభ్యము గుప్పితన్పు పగిదిన్ మత్ర్భాతృవర్గాని కె
ల్ల లతాతన్విగ రాజ్యలక్ష్మి యిఁక నుల్లాసంబు గల్గించుతన్.

సర్వసంపత్కరమైన యీవిశాల భారతవర్షాన చెలువైన నవరత్నహర్మ్యాలలో రాజ్యలక్ష్మి పండువంటి కాపురం రాణించటానికి,

సీ. సరసగుణామృత సాహితీసరసులై
విద్యానిధులు ధర్మవిధినినుండి
సుకమున కనులు పూడక తోటమాలులై
ధర్మరాజులును దోహదంబు లిచ్చి
గెలలువేసిన నారికేళవృక్షంబులై
బలిసి కుబేరులు కొలువుదీర్చి

సకల పుష్పఫలభూజనిశాల శాఖలై
శూరులు రసములు ధారఁబోసి

గీ. రత్నవేదికపై లేఁత ప్రభలనతికి
నీడు కడగొట్టు తమ్ములాహ్లాదపఱచి
పరిధవిల్లఁజేయు-మను నీవనముపగిది
యుద్ధరింపవలయుఁగాదె యుద్ధరిత్రి.

రాజ్యలక్ష్మికాఁబోలు వస్తున్నది. ఈమెకు కావలసిన వారిలో నే నొకనిగదా, నేను కనపడనట్లైతే విలపిస్తుందో, లేక ముఖారవిందం వికసిస్తుందో చూస్తా. (పూపొదలలో దాగుకొనును)

[కీర్తన పాడుతూ రాజ్యలక్ష్మి ప్రవేశం]

కీర్తన.

నామనోహరుల సిరులలోనే
నా వినోదములు కళలు చూపుగదే
సుకుమారీ! వనగౌరీ
సురుచిర సుందరనారీ ॥నా॥

అమ్మ దొంగా నేను చూడలేదనా దాక్కొన్నావు.

మ. అవినాభావముగా వినోద సుమనోద్యానమ్మునన్ బుట్టి పె
రిగి విలాసమ్మునఁ బూలమొక్కలకు గోర్కెల్ దీర్చి సౌందర్య ప
ద్య విధానమ్మున గద్యచందమున విద్వల్లోక కళ్యాణ గ్రం
థ విశేషంబున దాగు వారలముగాదా నీవు నే నెప్పుడున్.

రాజ్యభార నిర్వహణశక్తి యుడిగి, వైరాగ్యవృత్తికి తయారు కావటమా యీ దాగుడు మూతలాడటం? అసమాన మేధాసంపన్నులైన మీవంటి విద్యానిధుల పాదసాన్నిధ్యాన సుఖకాపురం చేస్తున్న

యీ రాజ్యలక్ష్మిని గూడా విరాగిని చేసి దాక్కోండి. అట్లా చేయటానికి మీ కిష్టం లేనట్లైతే యీ రాజ్యలక్ష్మిని అర్ధరాత్రివేళ యే గంగలోనైనా పడద్రోసి పొండి. ఎంత ఘోరకార్య ఘటనాచక్రమైనా త్రిప్పటానికి మీకు మీరు సమర్థులు. స్వతంత్రులు.

గీ. కొలకపూసవునాయసువులకునీవు
నీవుజారినతక్కన జీవులెల్ల
రాలిపోవు సిమ్మటబొందికాలిపోవు
రాజ్యలక్ష్మిక విద్యాపరాక్రమనిధి.

విద్యా—(చాటుగావచ్చి గొంతుమార్చి) ఎవతెవీవు ?

రాజ్య—(ఉలిక్కిపడి) అమ్మో (చూచి) ఎవతె ?

విద్యా—(నవ్వుచూ)

ఉ. పట్టుతివాసిపై మురియు భారతమాతసువర్ణగేహమున్
మెట్టినముద్దుకోడల ! సమీరకిశోరవిహారసీమ క
న్పట్టిన బూచివానిగని భీతిలుదానవు, ముందుముందుని
వెట్టులబూచివాండ్రఁ బిలుపింతువొకో భయపెట్టబిడ్డలన్.

రాజ్య—అందుకోసమా దాక్కొని భయపెడుతున్నారు ? (ఎదుట చూచి) ఆవచ్చేదెవరు ?

విద్యా—ఎవరోగాని యితఁడు చాలా భయస్థుడల్లేవున్నాడు. ఏవికార స్వరూపాన్ని చూచినాసరే, అది తన్ను చంపుకొనితినే పిశాచమేమోనని భయపడతాడు. స్పృహతప్పి పడిపోతాడు.

రాజ్య—(నవ్వి) అతడెక్కడికి పోతున్నాడు ?

విద్యా—ఈతనికంటికి ఎవరు కనిపించినా పిశాచాలుగా, భాసిస్తాడేమో గ్రహచారం. (బిగ్గఱగా పలుచు) ఎవరండోయ్ మీరు !

రాజ్య—(నవ్వి) అట్లా ఉలిక్కిపడ్డాడేమిటి ?

విద్యా—నేనిప్పుడు చెప్పిందేమిటి? ఇట్లారండిబాబు!

[తిక్క—శాస్త్రి ప్రవేశం]

తిక్క—(దూరముగా నిలబడి వెఱపుచూపులతో చూస్తుండును)

విద్యా—భయంలేదు లేదండి.

తిక్క—భయమో గియమో నాకేమీ తెలియదు. ముందు మీ రెవరో కొంచెం చెవిని వేయండయ్యా?

విద్యా—అప్పుడే మఱచిపోయారండీ! మొన్న మాదగ్గఱకు రాలా మీరు.

తిక్క—ఓసి నీదుంపతెగ. ఈవేషంతో మళ్లీ యెదురైనావటే? (పరుగెత్తును)

రాజ్య—(నవ్వుచూ) అయ్యో! ఇంత వెఱ్ఱివాఁడేమిటీ?

విద్యా—నేనింతకు ముందే చెప్పిందేమిటి! ఉండు. పట్టుకొస్తా.

(తిక్క—శాస్త్రి వెంట పరుగెత్తును)

రాజ్య—ఇటువంటివాఁడింకా దేనికి పనికొస్తాడు? ఎట్లా జీవిస్తాడు? (ముందు చూచి) అయ్యొ అయ్యొ! అట్లా పరుగెత్తుతాడేమిటి? వీరినికూడా పిశాచంగా భావించాడేమొ ఖర్మం. అయ్యొ వీడి పిచ్చి బండలపడ (నవ్వి) అబ్బా పడ్డాడు. పట్టుబడ్డాడు. అయ్యొ అయ్యొ అట్లా పెనగులాడుతాడేం? ఈపిరికి వాఁడిదివఱకుదాఁకా కాలమెల్లా గడిపాడో. వారు చెప్పింది నిజమే.

[ముచ్చెమటలతో విద్యానిధి, తిక్క—శాస్త్రి ప్రవేశింతురు]

తిక్క—(ఏడ్పుతో) దీనికేనా నన్ను బలియిచ్చేది?

విద్యా—దేనికీలేదు గాని కూర్చోండి.

రాజ్య—(నవ్వుచూ) అయ్యో! వ్రాత.

తిక్క—(వెఱ్ఱిచూపుతో) మీపొట్టబెట్టుకోటానికి సాక్షి సంతకాలతో వ్రాతగూడానా ?

విద్యా—మాట్లాడకుండా కూర్చోండి కాసేపు.

తిక్క—కూర్చుంటే ఏంచేస్తారు? ఇద్దఱూ కలసి తలపగులగొట్టి తింటారా?

రాజ్య—(నవ్వును)

విద్యా—నవ్వక.

మ. ఇతఁడేమో కవితామనోహరికిఁ బ్రాణేశుండుగాఁదోఁచు బల్
ప్రతిభావంతుడు కాకపోయిన మహావర్చస్సు కన్పట్టునే
శ్రుతులన్ నేత్రములన్ విశాలమహిమన్ శోభిల్లుచున్ ? గాని ఈ
మృతిలేనట్టి కవీంద్రులి ట్లయిరి యేమే! రాజ్యలక్ష్మీమణీ!

ఎందుకయ్యా భయం ?

అదలకుమయ్య ! భీకరబకాసుర ముఖ్యబలాఢ్యకోటి తుం
దుడుకును, పొంగులెత్తు ఘనదోర్బల దుర్భరమైన యుద్ధనిన్
దడయక బల్మిగొద్ది తలఁదన్నిన భూపతులన్న గూడ, యీ
పుడమిని లెక్కసేయరు కవుల్; భయమందకుమయ్య సత్కవీ.

అయితే మీరేమి స్వామీ ?

తిక్క—చెప్పాల్సిందేనా ? తిక్కశాస్త్రి అంటారు. అయితే మీపేరు?

విద్యా—పేరుకు తగ్గవారేనండి. నాపేరు విద్యానిధి.

తిక్క—(సంతోషంతో) ఏమిటీ ! మీరేనా విద్యానిధులు. నిఖిల సద్గుణనిధీ ! కవులపాలిటిపెన్నిధీ ! విద్యానిధీ ! కొంచెం నా మనవి వినండి.

సీ. కంతలువడి చూరుకట్లూడి, నిట్టాడి
కూలుచుండిన కూలిగుడిసెలోన
ముదిగొడ్డచేపాటు కదును దప్పి పొలమ్ము
గొనగ సాగిన రైతు కొంపలోన

దొంగదోపిడి చిల్లరంగడిలోఁ బడి
ఏడుచు కోమటి యింటిలోన
పిల్లలకోడియై పెండ్లాము కాళియై
జడిపించు బ్రాహ్మణ గడపలోన

గీ. ఎప్పుడు కానరానట్టి విహీన దృష్టి
సర్ప దంష్ట్రి దారిద్ర్య పిశాచి; పూజ్య
రాజ్య లక్ష్మి తరించు మీ రాజభవన
సరణి, తిరుగుట చూచియే జడుసుకొంటి.

అంతేగాని ప్రళయకాల భైరవుని త్రిలోచనాగ్ని జ్వాలలు చుట్టుముట్టుకొన్ననూ నేను భయపడువాఁడనుగాను.

రాజ్య—(కన్నీరు తుడుచుకొనుచుండును)

విద్యా—ఏమి టది రాజ్యలక్ష్మి! కంట తడిపెట్టుచున్నావు?

రాజ్య—ఇంకా దేని కంటారేమిటి?

చ. దయగలవారలై వివిధ ధర్మపథమ్ముల నన్ను నేలుమీ
అయిదుగు రన్నదమ్ములిదు నాసతికే జవదాటి నేర నిం
తయు, విధికేమి నాకడను దప్పకరా! కనిపించినో, దయా
మయుఁడ! దరిద్రదేవతకు మత్సరమెందుకు రాజ్యలక్ష్మిపై.

విద్యా—ఈ మాత్రానికేనా భయం పిచ్చదానా! భయం లేదులే.

మ. లలనారత్నమ! వేదశాస్త్రకవితాలక్ష్మీకటాక్షంబునన్
గల, నాబుద్ధిపటుత్వమంతయును ఈ, నాదీక్షనీరాచయే
న్నులకుంభస్థలిపైన సంకుశముగా గూటించుచున్నాఁడ్లు భూ
స్థలిఁగాల్పెట్ట దరిద్రదేవతకు సాధ్యంబౌనె ధైర్యంబునన్.

సుఖించుక, అయితే తిక్క-శాస్త్రిగారు!

తిక్క—నాయనా! నాకూ భయం వదలినట్టేలే.

విద్యా—మీరు మాభరతసామ్రాజ్యసంస్థానకవులుగా వుండండి.

తిక్క—ఎన్నాళ్లు కవులు ?

విద్యా—ఎల్లకాలం.

తిక్క—ఓహో ఇది అన్నిటికంటె బాగుందే. వర్షాకాలం, శీతాకాలం, ఎండాకాలం, వచ్చేదెప్పుడో తెలుసుగాని యెల్లకాలం ఎప్పుడు వస్తుందో తెలియటంలేదే !

రాజ్య—(నవ్వి) గొప్పగా చెప్పుకోదగ్గ కవులేనండి మీరు !

తిక్క—(మొహం చిట్లించి) కవులూ కవులెక్కడ ? నాలో కవులా ! నీలో కవులా ? మాలావు అందరత్తె వెళ్లాగె తేయేం.

విద్యా—(నవ్వి) మీరిప్పు డెచ్చటికి పోతారు ?

తిక్క—ఓహో ! మీరిందేమిటి ? ఎక్కడికైనా మీరి పోయేదేమిటి? ఎవరిమాట మీరారు ? మితిమీరి యేం మాట్లాడారు ? మీరిప్పు డెచ్చటికి పోతావని ఆడదాన్ని వెనకేసుకొని డబాయిస్తున్నావే !

విద్యా—అయ్యా ! తిక్కశాస్త్రిగారు ! మీరు రేపుదయం దయవుంచి కోటలోకి దయచేయండి. (రాజ్యలక్ష్మితో) వారు మహాకవులు పిచ్చివారని భావిస్తున్నావేమో.

రాజ్య—ప్రొద్దుపోయింది పోదాం పదండి.

విద్యా—అయ్యా ! నిరంకుశకవి చక్రవర్తి ! నమస్కారాలు సెలవివ్వండి. (నమస్కరింతురు)

తిక్క—చిరంజీవ సుఖీభవ. సుఖంగా వెళ్ళిరండి.

(రాజ్యలక్ష్మి విద్యానిధి అశ్వారూఢులై నిష్క్రమింతురు)

తిక్క—ఈవిద్యానిధి అఖండమేధానిధి. ఈ రాజ్యలక్ష్మమణి పరమపతివ్రతాశిరోమణి. వీళ్ళిద్దరి అన్యోన్యం అమూల్యం. వీళ్ళిద్దరి దాంపత్యధర్మం నావంటి కవిజీవులకు శరణ్యం. ఈదంపతుల

అనుగ్రహభాగ్యంతో బలంగలవాఁడనై ఇదివఱకు నన్ను అడల గొట్టిన యీపిశాచ గుంపుల్ని రూపుమాపేస్తా. ఈదురాశాపిశాచాలు ఎన్నెన్ని కొంపల్ని గుండాలేసి దిబ్బలు పెడుతున్నయ్యో చూడండి. అన్నానికి వాచిపోయిన పొట్టలు పసిలేళ్లు మెక్కుతున్నై. మెక్కనీయండి. గొఱ్ఱెక్రొవ్వితేగాని కసాయినుకాణా సికి పనికిరాదు.

(నిష్క్రమించు తెరపడును)

## 2 వ రంగం

[దర్బారు సౌధసింహద్వారం ఇరువంకల ఆయుధపాణులై పారావాళ్లుంటారు. గుఱ్ఱపుషాట్టులవారు, ఏనుగులంబారీలవారు, అశ్వారూఢులవారు, వస్తుంటారు. దండధరుఁడు, ప్రభంజనుడు జయజయశబ్దములఁ జెప్పుచుందురు.]

దండ—జయజయ జనకనిర్విశేషా! జనకరాజమనీషా జయ్‌జయ్.

ప్రభం—జయజయ భారతమాతా! సద్గుణమణి భాగ్యోపేతా! జయ్‌జయ్.

దండ—ప్రభంజనా! ఇంకా మనప్రభువరేణ్యులు దర్బారునకు దయ చేయలే దేమికారణమో?

ప్రభం—అదే తెలియటంలేదు. సమస్తదేశసామంతులూ విద్యాచాతుర్యనిధులైన అమాత్యవర్యులూ వచ్చి చాలాసేపైంది. ఇదివఱకెన్నడూ ఇంత ఆలస్యము చేయలేదు.

దండ—అమాంతంగా ప్రళయాలేమన్నా రాజ్యంలో పడ్డవా?

ప్రభం—ఆ; ఏమన్నావు? మనవంటి త్రిలోకైకవీరులైన బంటులూ సైనికులూ పహారాకాస్తున్న రాజ్యంలో ప్రళయాలు అడుగు

పెట్టడమేనా? రాజద్రోహులెవరైనావుంటే, మాతృద్రోహులెవరైనా వుంటే అడుగుపెడతయ్యేమోగాని లేకపోతే ఎటువాటికీ గుండెల్లేవు.

దండ—ఇదిగో నాచేతిలో ఈ గదాదండం వున్నప్పుడుగూడా అడుగు పెట్టలేవు.

ప్రభం—ఇదిగో! నాచేతిలో ఈగాండీవం ఉన్నంతవఱకూ ఇహ తప్పించుకొంటానికి ఎవ్వడికీగుండె లుండవ్ ప్రభువరేణ్యులు వస్తున్నారా!

దండ—(బిగ్గఱగా) జయజయ జనకనిర్విశేషా! జనకరాజమనీషా! జయ్‌జయ్

ప్రభం—జయజయ భారతమాతా! సద్గుణమణిభాగ్యోపేత! జయ్ జయ్

[భరతమాత జనకుడు వచ్చి దర్బారులోకి పోదురు.

భటులు నమస్కరించుచుందురు]

దండ—అమూల్యమేధానిధీ! అసమానవిద్యానిధీ! జై జై (విద్యానిధి వచ్చి వెళ్ళును)

ప్రభం—జయజయధారుణీకల్పభూజ! ధర్మపరిపాలన ధర్మరాజ! జై జై (ధర్మరాజు వచ్చివెళ్ళును)

దండ—జయజయ అతులితధనదోర్బలా! వితరణగుణబాహుబలా! జై జై (బలుఁడు వచ్చివెళ్ళును)

ప్రభం—జయజయమహాహాలాయుధధరా! అఖిలరణావనిశూరా! జై జై (శూరుడు వచ్చివెళ్ళును)

దండ—జయజయ అఖండకార్యఘటనాధురీణా! అనుపమానశ్రమజీవరత్నా జై జై (రత్నం వచ్చివెళ్ళును)

[తిక్క—శాస్త్రి ప్రవేశం]

తిక్క——ఏమనోం ? అరచిఅరచి మీగొంతుక లటికిపోయినయ్యా ?

దండ——(పట్టుకొని) నీవెవడవు ?

తిక్క——(ఇద్దఱివంకా చూచి భయపడి చలికెలపడును)

దండధరుడు ప్రభంజను పెడరెక్కలు పట్టుకొని లేవదీసి నిలబెట్టెదరు

తిక్క——ఇటువంటి మూర్ఖుల్ని అడ్డగించటానికి ఈ రెండు మత్తవేదండాలు ఇంత కష్టపడుతుంటే, ఇంకా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గామావంటిపెల్వానుల్కి—యిటువంటి మత్తేభాలు ఎన్ని కావల్సివస్తయ్యో.

దండ——అధిక ప్రసంగం చేయక. నీ వెవడవో చెప్పి కదలు.

తిక్క——అధిక ప్రసంగం కాదయ్యా ! మీ కది అవసర ప్రసంగమే నేనుగూడా దర్బారులోనికి వెళ్లదలంచి వచ్చా.

దండ——నీతో మా కవసరం ఏ ముంది ? మహారాజా దర్బారులో నీకేం అవసరముంది ?

ప్రభం——అసలు నీ పేరేమిటి ? నీ వెవడివి ?

తిక్క——చెబుతా. నేనేనా ? నేనే......

దండ——(కొట్టబోయి) ఏమటది ?

తిక్క——మాట మాటకీ అట్లా కొట్టాస్తే మీరు మామూళ్లెట్లా ముడ్తై ? ఎక్కడో పిచ్చివాళ్లల్లే వున్నారే ? అసలు మీ మామూళ్ల రివాజెటువంటిదో చెప్పండి.

ప్రభం——మా మూళ్లంటే ?

తిక్క——ఇంతేనా తెలివి. మా మూళ్లంటే తెలియటం లేదా ? మామూళ్లు పుచ్చుకొనేవాళ్ల పురాణం వ్రాయాలన్నా, చెప్పాలన్నా, గొప్ప గొప్ప కవి చక్రవర్తుల పదునైన మెదళ్ళన్నీ మొనలు విఱిగి బండబారిపోతై, తెలిసిందా?

ప్రభ—అంత సోదెందుకు కొద్దిగా చెప్పు.

తిక్క—కొద్దిగానా! అయితే వినండి. తమకు లోబడ్డ సామంతరాజుల దగ్గఱనుంచి మహారాజులు రత్నహారాల్ని హోదాగా స్వీకరించటం వొకటి. పెద్ద జమీందారులు, చిన్న జమీందారులు, మొఖాసాదారులు, ఇజారాదారులు, దివాలాదారులు మొదలు గాగలవాళ్ళంతా తమచెప్పుక్రింద తేళ్ళమాదిరి పడివున్న బక్క రైతుల దగ్గఱ, కూరనారలు, పాలుపెరుగులు, బఝ్ఝానాగఝ్ఝా తేరగా తెప్పించుకోవటం రెండోమామూలు. ఇంకా ప్రభుసంస్థానాల్లో సర్కారువారి ఆఫీసుల్లో దబాయించీ, గదమాయించీ, చెవులు పిండి వసూలుచేసుకోవటం మూడోమామూలు.

దండ—ఇహ ముగించటం రేపటికా? ఎల్లుండికా?

తిక్క—కొద్దిగానే చెప్పమన్నారు కనుక ఒక గంటసేపులోనే ముగిస్తా. ఇంకా తమ సెలవిస్తే, మళ్లీ యీనెలాఖరుదాకా సెలవిస్తూ వుంటాను.

ప్రభం—ఇంకేమీ వొద్దుగాని కట్టిపెట్టు.

తిక్క—సరే, మామూళ్ళంటు తెలిసిందా? ఈమో స్తరుగావుంటై. ప్రస్తుతం యీబాపతు మామూళ్ళు నాదగ్గఱ అయిపోయినై యేదోకొంచెం బక్కవాణ్ణి వెళ్ళనీయండి.

దండ—వీలులేదు. మేమేమాత్రం మామూళ్ళుపట్టేవాళ్ళంకాం.

తిక్క—పోనీయకపోతే పోనీయకపోయారుగాని దర్బారంటే యెట్లావుంటుందో పోస వొకతడవ కంటితో చూట్టానికైనా పుణ్యం కట్టుకోండి.

ప్రభం—దండధరా! పాపం చూచిపోతాడట. కొంచెంచూడనిద్దామా?

దండ—ప్రభంజనా! మనంకూడా వుండిచూడనిద్దాంపద. పదవయ్యా! మీ పేరేమిటి

తిక్క—తిక్కశాస్త్రి.

ప్రభం—(నవ్వి) భలేపేరుపెట్టుకొన్నావయ్యా!

(ఇద్దఱూ తెక్కలు పట్టుకొనివచ్చి దర్బారు చూపింతురు)

తిక్క— (ఆశ్చర్యంతో) ఆహా! ఎటువంటి ధర్మపరిపాలనా నిర్వహణ. ఎంతమనోహరమైనశాల. ఉండండికొంచెం నాయనా! ఆ సభాలక్ష్మికి నమస్కరించిపోతాను.

(ఇద్దఱూ తెక్కలు విడుతురు)

[తిక్కశాస్త్రి దర్బారులోకి పరుగెత్తును]

ప్రభం—దండధరా! పట్టుకొనుము. పట్టుకొనుము.

దండ—ఇంకా ఏమిటి పట్టుకొనేది? ఎంత మోసం చేశాడు

ప్రభం—వీడి వేషమంతా చూచి నే నిందాకే కనిపెట్టాను. నీ వేమను కొంటావో అని వూరుకొన్నాను.

దండ—బయటికి వచ్చినప్పుడు గాని వీడి భరతం పట్టను.

ప్రభం—ఇంకా మనకు చిక్కేది కల్ల. పద. దొరలు వస్తారు.

(నిష్క్రమింతురు తెరపడును)

## 3 వ రంగం

### దర్బారు

[సువర్ణరత్నఖచితసింహాసనాలమీద భరతమాత, జనకుడు, విద్యానిధి, ధర్మరాజు, బలుడు, శూరుడు, రత్నం కూర్చుందురు. భటులు వింజామరాలు వీచుచుందురు. బ్రాహ్మణులు స్వస్తివాచకాలు చదువు చుందురు. ఊర్వశి భరతనాట్యము సేయుచుండును. పరవశత్వంతో తిక్కశాస్త్రి లేచి]

తిక్క—(ఊర్వశిని చూచి) ఇది అచ్చగా జారిణివలె తోచుచున్నదే. (సభికులు నవ్వెదరు) ఈనిండుపండితవేదండాలతో, చతుస్స

ముద్రపరివేష్టితమైన సమస్త ధరాచక్రాన్ని పరిపాలించు వసుంధరాపురందరులతో అపరయుగంధరులవంటి మంత్రిశేఖరులతో, గుణగ్రహణపారీణులైన రసికాగ్రగణ్యులతో, నవరసభరితమైన కావ్యములు శ్రావ్యముగా రచించు కవిపుంగవులతో, ఆనంద లక్ష్మీప్రసాదం అనుభవిస్తున్న సుజనసముదాయాలతో అలంకరింపబడిన యీదర్బారు సభామధ్యమందు సిగ్గులేక తైతక్కలాడుతున్న యీజారిణి నన్నుజూచి, ముసిముసి నవ్వులతో జగిబిగి పువ్వులతో సిగ్గుపడటం ఎందుకో నాకేమీ అర్థం కావడంలేదు. (సభలో నవ్వు) ఉండండయ్యా మీనవ్వులు బంగారంగాను. నాగుండెలు గుబగుబామంటున్నై. అంతకంతకూ దాని చూపులు భగభగా మంటున్నై. కృష్ణ! కృష్ణ! హరిహరీ (చెవులు మూసుకొని) పాపం శమించుగాక. ఓ ఒయ్యారిభామా! ఇంతమందిలో యిప్పుడు నామర్యాద దక్కనీయవా యేమే? చూడక నావంక, సిగ్గులేని మంచి గంధపుకట్టె!

ను. ముగుదా! యేమగివానికైన త్రుటిలో మోహాంధకారమ్ముసి
జగివెన్నెల్ నగుమోమునుంచి యుదయించెన్గాదె? తచ్ఛర్వరీ
గగనాభ్రప్రమదాననాగరిమ సౌఖ్యశ్రీలలామమ్మువై
తెగువున్గాల్ లగువున్ నరాలబిగువున్ దెప్పింతువెల్లప్పుడున్.

ఇహా నీ ఒయ్యారాలు కట్టిపెట్టుకాస్త. సకలసద్గుణ సుకుమారరత్నముల గన్న భరతమాతా! నీవు విశ్వమాతవు.

సీ. చల్లనిదయయె పచ్చనిచల్వపందిరై
ఆనందలక్ష్మి కాహ్వానమంప
మెలిగుణాల్ రతనాలతోరణములై
సద్యశోరమ కర్ఘ్యపాద్యమిడఁగ

మృదుహృదయమ్ములు మెత్తనిశయ్యలై
ధర్మదేవతకు మోదమ్ముగొలుప
వీరలక్షణములు పెట్టనికోటలై
కుటిలజనమ్ముల గుండెతీయ
గీ. దండిగలవారలై నీదు తనయులెల్లఁ
గన్న జనకుండు గర్వలక్షణమునుండ
ఈస్వరాజ్య లక్ష్మిమణి నేలగలరు
మురిసి ముద్దులిడఁగ నీవు భరతమాత.

జన—(లేచి) ఈ మహామహుఁడు కవిసార్వభౌముఁడై అనర్గళమైన వాక్సుధారస ప్రవాహాలతో నా భరతమాత నోముపంటల్ని పండించటానికి వచ్చాడు. ధన్యులము.

కవిసార్వభౌమా !

మ. పరమాహ్లాదముఁ గొల్పు నీదు కవితా పద్యాలయాత్రన్వలో
ధరణీచక్రమునెల్ల నేలఁగల నా దర్బారు కేతెంచి, స
త్కరుణాశీర్వచనామృతార్ణవ నిత్యేక్షాలోకన శ్రీతతుం
పరలన్ జల్లితి; తల్లిదండ్రి కనుతెప్పల్ కంటు కన్నాకులై.

భరత—(లేచి) దయామయా ! సుకవినునామధేయా !

సీ. ప్రయతరమ్ముగఁ బసిపిల్లలఁ జల్లని
తెక్కలతో సాకు పక్కిగుంపు
రేగనీయక చంటిలేఁగదూడల యొంటి
నబ్బురమ్ముగ నాకు నాలమంద
గృహనిర్వహణ కంటికింపుగ శిశువుకు
చిన్ననాటనె నేర్పు చీమబారు

పౌరుషము కనులువచ్చిన పయి పసి
కొప్పఁజెప్పసివంగి గొప్పజట్టు

గీ. నాకడుపున బుట్టినవి పండబడి నోము
నన్ను కన్నవాఁడవు నీవు కన్నతండ్రి!
భరతమాతకు తండ్రి విద్వాంసులార!
సత్కవివరుండని జగాన చాటుడయ్య.

విద్యా—రవితేజశ్రీకరా! కవిరాజశేఖరా!

ఉ. నేను జగాన నిల్చి జననీ జనకుల్ తలపె నవేయు సం
తాన ఫల ప్రసూన సముదాయ సుధారస సౌరభంబు సం
ధానముఁ జేసి పంచుటకు ధర్మము కర్మము కల్గియున్న వి
ద్యానిధి నయ్య! నీదు కవితా ప్రతిభాగతి నుండు మండగాన్.

ధర్మ—అఖండధారుణీ మండల కవ్యాఖండలా!

ఉ. బంధువు లెల్ల మెచ్చ, పరిపంథుల కయ్యది నచ్చ, నా భుజ
స్కంధము లందు మోపిన, విశాల ధరావలయమ్ము రాజ గ
ర్వాంధత తల్లక్రిందులయి నంబుధి మున్గని తీరునన్ గృపా
సింధుఁడవై నిరంతరము సేయుము సాయము రాజకోటికిన్

బలుఁడు—నిర్మల ధర్మపథానువర్తీ! నిఖిల సుకవికుల చక్రవర్తీ!

మ. ఫలితంబౌ సుగుణ ప్రసూన ఫల విభ్రాజోన్నతంబైన శా
ఖలచే దిక్కుల నెల్ల క్రమ్ముకొని లోకాలన్ని కాపాడు నీ
డలదై భారత కల్పతర్వు కపునేక్కన్ పండ్లు పండించి యీ
బలునిన్ గావలిపెట్టె; క్రోతులకు నొప్పన్ జెప్ప నీ కెప్పుడున్

శూరు—భరతమాత జనకా! కవికులతిలకా!

ఉ. ఘోరపరాక్రమక్రమ మకుంఠిత రీతిగఁ జూపు శత్రు సం
చార విచార దూరగ్రహాచార పరీక్షక భేద్యమైన యీ

భారతమాత కోటపయి, వజ్రహాలాయుధపాణియైన యీ
శూరుని కెప్పు నీరసము నూపని వీరరసమ్ము వోయుమా.

రత్న—భువనైక మనోహరా! సులలితగాన కవితావిశారదా!

చ. చలువలుగూడుకట్టి గుణసంపదకింపుగ నిగ్గువెట్టి, ని
ర్మలహృదయమ్ములై భరతమాతపదాబ్జము వట్టిమ్రొక్కు—అ
న్నల చరణారవిందముల నాతలఁదాల్చుచు వారిసన్నిధిన్
సలలితసేవఁజేయుటకుఁ జల్లనిదీవెనలిండు నాకిలన్

తిక్క—ఇహ ఒప్పగింతలపాట లయినట్లేనా? ఉంటే రేపటికేవాయిదా. మీఅందరిలో, మాతృదేశారాధనకు సులలితవాక్సుధానిధి యైన విద్యానిధి తన రతనాలకలము పట్టినప్పుడు దానికితోడుగా నాగ్రద్దయిాకకలం గూడావుంచాలీ? పూజ్య, సామ్రాజ్యలక్ష్మీ పరివేష్టితమైన భూభారనిర్వాహణకు తేజోవంతుఁడైన ధర్మ రాజు ఖడ్గపాణియై భుజముపట్టినప్పుడు వెంటనావంటి అలిపిరికి సన్నాసి వేతెంకదండపట్టాలీ? భారతకల్పవృక్షానికి ఫలించు చున్న సమస్తఫలసంపదలకు శక్తి సామర్థ్యములతో, కావలిఁ గాయుచున్న బలులకు అలవిగాని క్రోతిమూకను ద్రోలటానికి నామాదిరి కొండ్రముచ్చు తోడుకావాలీ? వైరివీరమత్తేభాలక భేద్యమైన కోటముందు గస్తీతిరుగుచున్న వీరశూరసింహాకిశో రానికి ఇంకా ఈమార్జాల శాబకముగూడా చేరాలి? దేశ సేవాదురంధరుల పాదసేవచేయుచున్న పుత్రరత్నానికి ఈ ఉదరపారాయణ పౌరాణికుల దీవెనలుండాలి? బాగానేవుంది కథ. అయితే నేనింతమందికి అక్కఱకు వచ్చువాణ్ణైనప్పుడు, గర్భదరిద్రం మహాసముద్రమై నాకొంపమీాదెందుకు పడాలి? కవికి కడుపుమండనీయకండి. భువికి పిడుగురాలనీయకండి.

[దుర్గాగా దండధరుడు ప్రవేశం]

దండ—ప్రభూ! ప్రభూ!

విద్యా—(లేచి) ఏమి వచ్చి పడ్డది?

దండ—రాణీగారికి దుస్వప్నం వచ్చి మూర్ఛిల్లారు దొరా!

అందరూ—(లేచి) దుస్వప్నమా దుస్వప్నమా (నిష్క్రమింతురు)

[బెదురుచూపుతో తిక్క—శాస్త్రి నలుదిక్కులూ చూచి]

తిక్క—అదేమిటోగాని నాకు దుస్వప్నాలు రావటమే. ఇదేమిటో రాకరాక రాణీగారికి వచ్చిందో లేదో దొరలంతా గణాచారులై పరుగెత్తారు. రాజ్యలక్ష్మి దుస్వప్న మేమిటో నేనుగూడా విని వస్తా. సుఖకాపురం చేస్తున్న యీ రాజ్యలక్ష్మికి దుస్వప్నాలు రావటమేమిటి ఖర్మ.

(నిష్క్రమించును తెరపడును)

శ్రీ

# విశ్వస్వారాజ్యము

## ద్వితీయాంకము

### 1వ రంగం

[మహాసముద్రము మధ్యలంక చెట్లుచేమలక్రింద నివాసములు చర్మములూ ఆకులూ చుట్టుకొనియున్న భీకర వికారస్వరూపులు తిరుగుచూ ఒకరొకరిపై వొకరు బోర్లపడుచూ గంతులిడుచూ ఘోషిల్లుచుందురు. తనకొడుకుల్ని దరిద్రదేవత వోదార్చుచుండును.]

కీర్తన

[భేతాళుడు ప్రవేశం]

భేతా—తల్లీ! విలపించుచున్నా వెందుకు?

దరిద్ర—నాతండ్రీ! భేతాళా! వచ్చావుగదా. కూడుగుడ్డకు కఱవైన యీ లంకలో మిమ్మల్నిగని ఆకలిమంటలో పడేసి మలపుల మాడ్చుకొని తింటున్న నేను కడుపుపగిలి దుఃఖసాగరంలోబడి మీ బ్రతుకుతెరువుకోసం తూర్పుదిక్కుకు పోయాను. అక్కడ,

సీ. బంగారుకొండలే ప్రాకారములభంగి
చూపుకందనివౌచు చుట్టుగలవు
పాడియావులు నిచ్చు పాలధారలకెల్ల
జిడ్డుకట్టిన పోతుగడ్డ సుమ్మి

భువనైకసౌందర్యముగ రత్నములఁ జెక్కి
కట్టినమేడల గరిమయేమి
ఐశ్వర్యమదమున విశ్వవీరులపైక
కాలుద్రువ్వుజనాళి గర్వమేమి
గీ. చెప్పఁగలదానరా! నాదు త్రిప్పలెల్ల
దేవుని కెఱుక అచ్చోటి చేవయేమొ
తిరిగి రాకుండ నాకు బుద్ధినిడిరయ్య
భారతీయులు కండకావరము కొద్ది.

భేతా—(వెండ్లు కొఱికి) ఓరి క్ష్మాకరులారా! ఘనమబాంధులారా!

కీ ర్త న

ఔరా! భారతీయ! అష్టైశ్వర్యం మీకనులు ఫుల్లముచేసదిగా మీదుర్గర్వదురాగ్రహదుర్గమదోర్బలం యీభేతాళశక్తిపై జూపి వీరాలాపములాడుదురుగాక. మీఅసమానమేధాశక్తి యీభేతాళసామ్రాజ్యశక్తిపై డీకొలిపి విజయధ్వజము సంస్థాపించుకొందురుగాక. భారతసామ్రాజ్యధౌరేయ! భారతీయ! నీయింటి మకరాన్నే పెకలించి యురికంబముగా పాతి నిన్నురితీయనిదే నిద్రింతునా? నాచండశాసనం తిరస్కారంచేసి అజగచ్ఛత్రువైన మార్తాండుడుగూడా వెలుఁగగలఁడా? తల్లీ! భేతాళసామ్రాజ్యకల్పవల్లీ! ఇహ భారతదేశానికి పోయి

మ. కులముల్ జీలికపేల్కజేసి, కలిమిన్ గోత్రాలకెత్తించి, మూ
తులుఁగట్టించి, వధించి వీరవరులన్ ద్రోయించి పాథోధిలో
మెలతల్ గర్భములోని పిండములు భూమిన్ దొర్లగర్జించి, ఆ
వలభేతాళనృపాలకత్వమును నిల్పన్ జేసి యేతెంచెదన్.

సెలవిమ్ము తల్లీ! నీచల్లని దీవనలున్నప్పుడు మాకేం భయం.

దరిద్ర—అతలకుతలపాతాళలోకాలనెల్ల గడగడలాడించగల భేతాళా! నీశక్తి అఖండం. అంతకంటే భారతీయులశక్తి అలంఘ్యనీయం. కనుక నీకు తోడుగా నేను మోహినీవేషముతోవచ్చి, భారతీయులనందర్నీ వశపఱచుకొని నీకొప్పగిస్తాను. అప్పుడు నీచేతిలోంచి తప్పించుకొనటం వారితరంగాదు.

భేతా—అట్లే గావించుముతల్లీ! తమ్ముడా! భైరవా!

భైర—అన్నా! ఏమి అనుజ్ఞ.

భేతా—సమస్తమూ వింటివిగా. రేపు భారతదేశానికి ప్రయాణం. నీవక్కడ నావెంట జాగ్రత్తగావుండి శత్రువాసన పసిపట్టి చెబుతుండాలి.

భైర—పసిపట్టడమే గాక, నాకసికొద్దీ, ఆదుండగీండ్రను నీకాళ్లదగ్గఱ కీడ్చుకొస్తాను. పదా. (నిష్క్రమించు తెరపడును)

## 2వ రంగం

[భారతదేశ సంస్థానపు అంతఃపురం]

రాజ్యలక్ష్మి వొంటరిగా పూలశయ్యమీద కూర్చుని విలపించుచుండును

### కీర్తన

ఈ భయంకర దుస్స్వప్నభయానక దృశ్యం నా భావిభారత సామ్రాజ్యవినాశకాలాన్ని చూపిస్తున్నది. ఆ...ప్రచండశపథంచేసి నన్ను చెట్టబట్టిన నాపతులానన్ను విడనాడి అన్యసామ్రాజ్యకాంతకు పాదదాసులుకావటం? నేను సహించను. ఆ...ఎంతసాహసం? అన్యసామ్రాజ్యకులట నన్ను కాలితోతన్నుసుగా? అనుపమాన మేధాసంపన్నులై సింహపరాక్రమశాలులైన నాపతులు

నాఅవస్థజూచి మిన్నకుండెదరా ? దైవమా ! కటాక్షింపవా ! అత్తా ! భరతమాతా ! నీకోడలికింక దిక్కు భీకరమృత్యు దేవతాముఖమేనా ? మామా ! జనకరాజసార్వభౌమా ! నీకుమారులకూ, నాకూ ఎడఁబాటువటంవల్ల నీబంగారులోగిటికె అనర్థకముగాదా ? అయ్యో !భూదేవతా ! నాబ్రతుకు నీకుభారమా ?

[భరతమాత ప్రవేశం]

భరత—తల్లీ ! భరతరాజ్యలక్ష్మి ! ఎంత పిచ్చిదానవమ్మా !

చ. జగమున నేను గొప్పగ యశంబు గడించుట నీదు భర్తలై
దుగురి భుజాలలో బిగువుతోగదె ! తద్భుజ శక్తికెల్ల యీ
జగతియె భారమైన సిరిసంపద ఉండిగ నుండు భూమికిన్
దగని భరంబె నీవు కల తల్పకె నీతొగ కన్ను నల్పకే.

కలకు కలఁతపడదగునా ?

రాజ్య—అత్తా ! భరతమాతా !

చ. కలకలగాదు నాపసిఁడి కాపురమున్ మసిఁ జేసి, గంగలోఁ
గలిపి, యపూర్వ శౌర్యబల గర్వ యశోధనులైన ప్రాణ నా
థుల నెడఁబాటుచేసి పసితో కసితీరక దానికింక ని
క్కడి మగవారి కెల్లరకు గాజులు తొడ్గెడి పీడయే సుమీ

[రత్నం కోపంతో ప్రవేశించును]

రత్న—ఎందులకీ అకారణ భయం ?

చ. కలకు నులిక్కిపడ్డ, పులిగడ్డకు నంతలొ కాకిగ్రుడ్డు కా
వలసిన కర్మమే విధిగఁ బట్టునె ? నీ మగలెల్ల రంత గా
జులు తొడిగించుకోదగిన శంఠలటు యిల రాజ్యలక్ష్మి ! నీ
కలయె హుళక్కిగాని తఱిగాంతువు భారతజాతి శౌర్యమున్.

(నిష్క్రమించును)

[శూరుడు ప్రవేశం]

శూరు—ఏమిటీ వెఱ్ఱి మొఱ్ఱి అనుమానాలు.

మ. కల కేకల్లను బొంద, కోమల కళా కళ్యాణ కాంతి చ్ఛటా
 నిలయంబై విలసిల్లుచున్ ఫలితమా నీ రత్న గర్భంబులో
 గల పాపాయిలు వీరకేసరులుగా, గర్వించు టెట్లో గదే
 నళినీబాంధవ భోజరాజ తరుణీ, నారాజ్యలక్ష్మీమణీ.

(నిష్క్రమించును)

భరత—తల్లీ! రాజ్యలక్ష్మీ! నా చిన్నారి కడగొట్టు బిడ్డలు మాటలు వింటివా? పిచ్చిదాన! వగవక.

[బలుఁడు ప్రవేశం]

బలుడు—అమ్మా! భరతమాతా!

చ. అలకయుఁ గల్వరింతయు, భయావహమైనవిహీనచేష్టయున్
 గులమునకెల్ల హానిగలగొయ్యని తియ్యఁగలట్టి కుట్రయున్
 గలసయినన్ సహింపనివికాసిని భారతిరాజ్యలక్ష్మి, ని
 ష్కలుషగదమ్మ! పీడగలఁగాంచుటచే, మసకేమిమూడునో.

భరత—నాయనా! పరిపరివిధాల మీరుకూడా అధైర్యం పడకండి. ఫరవాలేదు. (బలుడు నిష్క్రమించును)

[ధర్మరాజు ప్రవేశించును]

ధర్మ—తల్లీ! ఏమిటీగొడవ?

సీ. పసిఁడిపీఠమున పేర్వాసితోఁగూర్చుండి
 మమ్ముఁగాచిన వేదమాతలార!
సుగుణలతలపై మెలఁగుచు మాకీర్తి సౌ
 రభముగుప్పెడి యశోరామలార!

ఐశ్వర్యఫలము ప్రజాభిమానసరణి
దయనిచ్చు పారిజాతంబులార !
పిడుగులురాల్చుచు హాడలగొట్టె రిపుసం
తతిముందు చెదరనిధైర్యలక్ష్మి !

గీ. సకలభాగ్యభోగ్యవిశాల సత్యధర్మ
శీలసుకుమారికా గుణశాలికావి
రాజితలతికయైన నారాజ్యలక్ష్మి
ప్రాణములుతీయు కలకుకారణమదేమి ?

(నిష్క్రమించును)

[విద్యానిధి ప్రవేశించును]

విద్యా—భరతసామ్రాజ్యలక్ష్మీ! నీపతులు దుర్గతుల పాలై పోతున్నారని చింతిస్తున్నావా యేమిటి ? ఎందు కింత దిగులు పడివున్నావు. మా ప్రభుత్వం నిరంకుశత్వముగా లేనప్పుడు నీ కేల యీపాడు వగపు ? దురాలోచన, దురాశాపీడన, దుర్మార్గపరివర్తన, దుర్నీతికథాశ్రవణ, భావికాలగర్భవిచ్ఛేదన, అకారణఖేదన, దుస్స్వప్నపరిచింతన, యీ మొదలైనవి దోషభూయిష్ఠములైనవని యెఱుగవా? మగువా? నీ తలంపుల కిది శ్రేయస్కరంగాదు.

ఉ. నీ నగు మోము రాజ్యమున నిగ్గుగ ముత్తెపు ముగ్గువెట్టె నే
డీ నృపకోటి గొప్పఁ దనమేలిన దానవె ! రాజ్యలక్ష్మి ! చం
ద్రానన వైన నిన్నిల నమాంతము ద్రింగెడి పాడురాహు వే
దైన తటస్థమయ్యెనె ? భయాన మృణాళమురీతి వాడకే.

(నిష్క్రమించు)

భరత—అమ్మా ! నీ మామగా రొస్తున్నారు.

రాజ్యలక్ష్మి, భరతమాత నిలబడెదరు

జనకు—అమ్మా! రాజ్యలక్ష్మీ! సర్వమంగళప్రదమైన నీ బంగారు పాదాలు నాయింటికి వన్నె దెచ్చిపెట్టినై. నా కుమారుల కీర్తి ప్రతిష్టలకు అలంకారం తెచ్చిపెట్టినై. నీ ఉత్తమామలమైన మా జన్మ తరింపఁ జేసినై.

ఉ. నీవరహాలనోమున వినిర్మలధర్మపథమ్ముఁదప్పకెం
తోవిజయమ్ముగానడుచు దోర్బలవంతులు నాదుబిడ్డలీ
చేవఁగలట్టిగడ్డపయి చెడ్డకలల్ కనపడ్డమాత్రమే
జీవముతోయిరాజ్యము త్యజింతురె? చింతిలకమ్మ కోడలా.

[తిక్క—శాస్త్రి ప్రవేశం]

తిక్క—కలా! కలకలా! ఈకలా? పీకలా? పోకలా?

జనకు—అదేమిటండోయ్ మీగొడవ?

తిక్క—గొడవా? కలాగొడవా? కలకలాగొడవ? ఈకలాగొడవ? పోకలాగొడవ?

జనకు—తెలియలేదండి.

తిక్క—కలకా? కలకలామనిరాద్ధాంతం? ఈకలాలేవు పీకలాలేవు. పోకలాలేవు. పిట్టమోగదా పట్టుకుందామంటే, అర్ధరాత్రి కలా! ఆడదానికలా అబద్ధానికి దాఖలా.

(నిష్క్రమింతురు తెరపడును.)

## 3వ రంగం

### సముద్రపుదరి

[భేతాళుఁడూ, భైరవుఁడూ, మోహిని పడవలోంచి ప్రవేశింతురు]

భేతా—తల్లీ! ఈభరతఖండం ఎంతభాగ్యవంతమైందమ్మా?

భైర— ఆహా! భూమండలం మీద యిటువంటి బంగారుగడ్డ వుందని యిదివరకు మనకు తెలియదుగదా. ఇక్కడ వీస్తున్న గాలికే బ్రతుకవచ్చు.

మోహి— బిడ్డలారా! మీపటుతరధైర్యసాహసాలతో మీమహేంద్రజాలవిద్యాప్రభావంతో, ఈ హిందూదేశంలోని గాలినికూడా మనకాలిదగ్గరకు రప్పించుకొని మనదయవున్నప్పుడే నలువైపులా పోవటానికి అనుమతి నియ్యాలి.

ఉ. జారినకొప్పు నాకపుడు చక్కని దూముడి కెల్లవచ్చు; ఈ
మారణభూమిపై కడుపుమండిన మంటకు, కంటిమంట చ
ల్లారు; త్రిలోకవీరులెదురై మిమునడ్డినగూడ, మీరలీ
భారతజాతినిన్ విడువవద్దతికాలను ద్రొక్కిపట్టుఁడీ.

ఉ. తాళుము నీదుకంటితడి తక్షణ మారకమున్నె; సర్వభూ
గోళముమోయుఁ గల్మిగల కూర్ముఁడు శేషుఁడు మాడు చిట్లి పా
తాళములోన గూలఁబడు తాకిడి ద్రొక్కిడి మాడునట్లు భే
తాళుడు కాలునెట్టుఁగదె తాండవమాడఁగ భారతావనిన్.

లోకభీకరమైన అస్త్రప్రచండ వీరరౌద్రభయానక భీభత్సరసాలతో ప్రళయకాలసముద్రాన్ని పుట్టించి యీభరతఖండాన్ని వొకతెప్పపాటుకాలంలో ముంచివేస్తాను. ఇంకావెవఁడు డీకొనగలడో చూస్తాను.

మోహి— కుమారా! తొందరపడకుము. భారతీయులు సామాన్యులు కారు. వారిని శూరత్వంతో గెలవటం ఎవరితరంగాదు. మనంవారిని మహామాయోపాయాలతో వశంచేసుకోవాలి. అంచేతయిప్పుడిక్కడ మీమహేంద్రజాలవిద్య నుపయోగించాలి. దానికింకాతోడుగా మోహినీవేషంతో నేను మీా

వెంటవచ్చినవాళ్ళని వశంచేసుకొని మీకొప్పగిస్తాను. అప్పుడింకా యీభారతవీరులలో నొక్కొక్కరికీ ద్వేషాలుపుట్టించి సాధించి జయించగలం. మీరు వర్తకులుగా చెప్పుకోండి. నన్ను మీతల్లియని చెప్పండి. అదిగో! ఆభయంకరస్వరూపుడు ఈదేశరక్షకభటుడు, ఇటేవస్తున్నాడు. వాడేమన్ననూ మీరు కోపగించుకొనక వాడేమి చేసిననూ, మీరతివినయంతో పడియుండండి. భయంలేదు మీకన్నివిధాలా నేను రక్షకురాలనై యుంటాను.

భేతా—తమ్ముడా! భైరవా! వింటివా! తొందరపడక.

భైర—(ముందుచూచి) భటుడువస్తున్నాడు.

(అందరూ మిన్నకుందురు)

[ప్రభంజనుడు ప్రవేశం]

ప్రభం—ఎవరు మీరు?

భేతా—మేము వర్తకులం స్వామి!

ప్రభం—మీరీ దేశస్తులుకారే? మీ దేదేశం?

భేతా—మాది పడమటిదేశం.

ప్రభం—పడమటిదేశమా? ఇక్కడికెందుకొచ్చారు?

భేతా—వర్తకం చేసుకొని బ్రతకటానికి.

ప్రభం—ఆమె యెవరు?

భేతా—ఆమె నాతల్లి. అతడు నాతమ్ముడు.

ప్రభ—మీరు పరదేశస్థులు కావడంమూలాన మాప్రభువుగారి అనుమతి తీసుకోవాలి. లేదా మీ రొక్కనిముషం కూడా యిక్కడ నొక్క అడుగుమేర గూడా నిలవటానికి వీలులేదు.

భేతా—ఎక్కడికి పొమ్మంటారు?

ప్రభం—ఎక్కడికో చెబుతానులే, నోరెత్తకుండా ఇహ నావెంట రండి.
భేతా—చిత్తం.

(అందఱూ నిష్క్రమింతురు. తెరపడు)

4 వ రంగం

భారతదేశ రాజకీయమందిరం

[విద్యానిధి, ధర్మరాజు, బలుఁడు, శూరుఁడు, రత్నం ఆసీనులై వుందురు. దండధరుఁడు ప్రక్క నిలబడివుంటాడు.]

విద్యా—దండధరా!

దండ—ప్రభూ!

విద్యా—రాజ్యంలో సామంతరాజులంతా క్షాత్రవిద్యాసంపన్నులై, ధర్మపరిపాలనా దక్షులై వున్నారా? లేక అల్పరాజ్యాధికార మదోన్మత్తులై ప్రజల్ని హింసించుచున్నారా?

దండ—ప్రభూ! ఏలినవారి ధర్మశాసనపరిపాలనా బద్ధులై వున్నారు. ప్రజల్ని కన్నబిడ్డలమాదిరి చూచుకొంటున్నారు.

ధర్మ—దండధరా!

దండ—ప్రభూ!

ధర్మ—రాజ్యంలో పంటలుపండి ప్రజలు చతుర్విధపురుషార్థాల్ని బాగుగా పాటించి నడుచుకొనుచున్నారా? లేక జారచోరాది భయాల్తో బాధపడుచున్నారా?

దండ—ఏలినవారి ధర్మపరిపాలనానిర్వహణంవల్ల సమస్తైశ్వర్యాలతో దైవభక్తితో ప్రభువులను కన్నతండ్రులుగా పూజించుకొని ప్రజలు నిత్యానందభరితులై సుఖజీవనం చేస్తున్నారు.

బలుఁడు—దండధరా!

దండ—ప్రభూ!

బలుడు—రాజ్యంలో సమస్త శిల్పకళావృత్తులకు పెట్టుబడులు ముట్టుతున్నయ్యా ?

దండ—ఏలినవారి ధనలక్ష్మీకటాక్షంతో సమస్త శిల్పకళావృత్తివిద్యలకు పెట్టుబడులు విరివిగావుండి చాలా అభివృద్ధిలో వున్నై.

శూరు—దండధరా !

దండ—ప్రభూ !

శూరు—రాజ్యంలో హాలికులైన రైతులును ధాన్యాన్ని పండించుకొని, ప్రభుహింసలేక శూరులై నీతివిద్యావిశారదులై వున్నారా ?

దండ—ఏలివారి అవ్యాజకరుణాకటాక్షంతో రైతులు పాడిపంటలు సమృద్ధిగాపండి నీతివిద్యావిశారదులై, శూరాగ్రేసరచక్రవర్తులై వున్నారు.

రత్న—దండధరా !

దండ—ప్రభూ !

రత్నం—రాజ్యంలో ప్రజలు మాతృపితృభక్తిపరాయణులై దేశారాధకులై, విశ్వజనసౌభ్రాతృత్వంకలవారలై, ఆయురారోగ్యభాగ్యాలుగలవారలై జీవించుచున్నారా ?

దండ—ఏలినవారిచల్లనిదయతో ప్రజలు తమతలిదండ్రులపై భక్తిగలవారలై, మాతృదేశారాధకులై దీర్ఘాయురారోగ్యభాగ్యవంతులై కలసి మెలసి బ్రతుకుతున్నారు.

(ప్రభంజనుడు, భేతాళుడు, భైరవుడు, మోహిని వరుసగావచ్చి నిలబడెదరు)

విద్యా—ప్రభంజనా ! వీరంతా యెవరు ?

ప్రభం—పడమటిదేశస్థులు.

విద్యా—ఏమిఅవసరంమీాద వచ్చారు ?

ప్రభం—వర్తకం చేసుకొంటానికి.

విద్యా—ఏమివర్తకం ?

ప్రభం—పింగాణీవర్తకం.

విద్యా—వీరిపేర్లేమిటి ?

ప్రభం—(వర్తకులతో) మీ పేర్లు చెప్పండయ్యా !

భేతా—నాపేరు ఆనందం. నాతమ్ముని పేరు సత్యం నాతల్లి పేరు జగన్మోహిని.

విద్యా—మంచి సునామధేయులు, వినయసంధేయులు.

ధర్మ—ప్రభంజనా ! వీళ్లకు తగు మర్యాదతో నివాసాలు చూపించండి.

ప్రభం—చిత్తంప్రభూ !

బలుడు—ప్రభంజనా ! వీళ్లకు కావలసిన పెట్టుబడులన్నీ యిప్పించండి.

ప్రభం—చిత్తంప్రభూ !

విద్యా—ఆనందసునామధేయా ! మా విశ్వసామ్రాజ్యంలో, వ్యాపారం చేసుకొని సుఖజీవనం చేయండి.

భేతా—చిత్తంప్రభూ ! ఏలినవారి అనుగ్రహభాగ్యంతో చక్కగా జీవిస్తుంటాం.

ధర్మ—ప్రభంజనా ! ఆలస్యంచేయకుండా వీళ్లకు చక్కని నివాసాలు చూపించండి.

ప్రభం—చిత్తంప్రభూ ! అయ్యా ! ఆనందంగారు నాతో దయచేయండి.

(అందఱూ నమస్కరించి నిష్క్రమింతురు)

విద్యా—దండధరా ! రాజ్యంలో ప్రజలు ఏవిధమైన కష్టాలు పడకుండా చూస్తుండుము పొమ్ము.

దండ—చిత్తంప్రభూ ! (నమస్కరించి నిష్క్రమించు)

విద్యా—ధర్మరాజా! ఈవచ్చిన పరదేశస్థులు చాలా మర్యాదస్థులు. బుద్ధిమంతులు.

ధర్మ—చిత్తం. అఖండవ్యాపార విద్యాపాటవం గలవారిమాదిరి కనిపిస్తున్నారు.

బలుడు—చిత్తం. అనుపమానమేధావంతులుగా కనిపిస్తున్నారు.

శూరు—అన్నలారా! ఆశ్చర్యంగా వుంది.

ఉ. వచ్చిన క్రొత్తవారి పరివర్తన మెట్టిదొ గాంచకుండ బల్
మెచ్చుట బుద్ధిమంతులకు మేల్పనిగాదది; లోకమందు పెన్
ముచ్చులు పట్టుకుచ్చులుగ మొట్టమొదల్ కనిపించి పిమ్మటన్
గుచ్చితరీతి గొంతుకురికుచ్చులమాదిరి మారవచ్చునే.

రత్నం—అన్నలారా!

ఉ. వర్తకులన్న మున్నెపుడు వచ్చినమోములు గారె వీరు? ఆ
మూర్తులఁబట్టిచూడ భువి, మున్ మయి రావణమూకలో కళా
వర్తకులో, స్వతంత్రసుగుణప్రియ భాషిత భారతావని
కల్పలతామతల్లులకు కేవలమావల వేరుపుర్గులో

విద్యానిధిలేచి

విద్యా—కార్మికరత్నమా! అమంగళకర వాక్యాల్ని రానీయకుము. అతిథులు, ఆర్తులు, ఆపన్నులు ఆశ్రయించటాని కొచ్చినప్పుడు లేనిపోని ఊహాపోహాలకు పోరాదు. మీరు చంటివారు. మీకు తెలియని మాటలు పెద్దలెదుట బోధకుల మాదిరి తెగించి ప్రసంగించకూడదు.

(నిష్క్రమించును)

ధర్మ—తమ్ములారా! అన్నలంత అవివేకులుగారు (నిష్క్రమించు)

బలుడు తమ్ములారా! అన్యథా ఆలోచించక అధిక ప్రసంగాలు చేయక మీ మీ కర్తవ్యాలలో వుండండి. (నిష్క్రమించు)

శూరు—తమ్ముడా! కార్మికరత్నమా! కూలివీరా! మనమీద, మన సలహామీద యెన్నడూ విసుగందని అన్నలకు యింతలో కోపం రావడానికి కారణమేమోగదా.

రత్నం—అన్నా! రైతురాజా! "ప్రమాదో ధీమతామపి" ఎంత పెద్దవారికైనను పొరబాటు వస్తునేవుంటుంది. ఇంకొకరు తమ పొరబాటు చూపించి చెప్పినప్పుడు కోపం రాకతప్పదు. అందులో మన వంటి చిన్నవాళ్ళు చెప్పినప్పుడు కోపంరాక శాంతం వస్తుందా? పదా.

(నిష్క్రమింతురు తెరపడు)

శ్రీ

# విశ్వస్వారాజ్యము

## చతుర్థాంకం

### 1వ రంగం

[జగన్మోహినీ గృహము, చక్కని అలంకారాలు చేసుకొని మోహిని ప్రవేశం]

కీర్తన

భారతసామ్రాట్టు లంతా నావలలో బడ్డారు. ఇంకా వీళ్ల సకల సామ్రాజ్యం నా హస్తగతం చేసుకొని నా కుమారుడైన భేతాళుని కొప్పగిస్తాను. ఈ భారతసామ్రాట్టులనెల్ల నాపాద దాసులుగాజేర్చి అడుగులకు మడుగులొత్తించుకొంటాను. ఎదిరించిన చెడుగులను నానాహింసలూపెట్టి నాకాలిక్రింద అణచిపెట్టి వుంచుతాను. అప్పుడుగాని అంత హంసతూలికాతల్పమున కులుకుతున్న భారతమాత అడవులపాలై, దిక్కులేనిదై, చచ్చిచావనిదై వెనుకటి యైశ్వర్యమదాంధత పోగొట్టుకోదు. నవరత్నాభరణాలతో కులుకుతున్న యీభారతరాజ్యలక్ష్మి అప్పుడుగాని నాకుమారుల పాదము పట్టదు. తనకుమారుల శక్తిసామర్థ్యములు చూచుకొని యింతమిడిసి పడుతున్న యీజనకమహారాజు చెట్టుగుట్టలువట్టి, ఘోరసంకట

దావాగ్నిగుండాల్లోబడి, కుమిలికుమిలిగాని చావఁడు. ఆనాఁడు గాని నాకనులు చల్లారవు. నాకుమారుడయిన భేతాళప్రభుత్వంలోగాని నానోములన్నీ పండవు.

[భేతాళుడు ప్రవేశం]

భేతా—తల్లీ! మన సమస్తసంకల్పాలు నెఱవేఱుసమయం వస్తున్నది. నామహేంద్రజాలమంత్రం పాఱుతున్నది. ఈ భారత సామ్రాట్టులలో నొకరొకరికి మనస్పర్ధలు పుడుతున్నై. ఒకరొకరిపగసాధించుకొంటానికి నన్ను సలహా కోరుచున్నారు. సహాయం కూడా చేయాలని వేడుతున్నారు. నేను వొకరితో నన్నమాట వేఱొకరికి తెలియకుండా నా స్వస్తివాచకాలతో అక్షతలు తుద కందఱితలపైనా చల్లటానికి ప్రయత్నిస్తున్నాను. తల్లీ! నీవీలోగా నీదగ్గఱకు వచ్చినరారాజుల నెల్ల మోహాంధుల్ని జేసి యొక మూల కట్టిపడవేయుము. అప్పుడు నాఅభినవ చాణక్యుని చాకచక్యం సిద్ధిస్తుంది. అదిగో! చూడు వారిలో జ్యేష్ఠుఁడైన విద్యానిధి వస్తున్నాఁడు. కడుజాగరూకతగా మెలగాలి. భైరవుఁడు కడునేర్పుతో కావలి కాయుచున్నాడు. మాట్లాడక. (మౌనంతో వుందురు)

[విద్యానిధి ప్రవేశం]

భేతా—దయచేయండి.

విద్యా—నమస్కారం. ఆనందంగారు (ఆసీనుఁడై) మీరు చెప్పినట్లు నాతమ్ములంతా కుట్రకుదిగి నన్నీ నిఖిలసామ్రాజ్యాధికారంనుంచి తొలగించి నాసింహాసనంగూడా వాళ్ళే స్వాధీనం చేసుకొందామని పన్నుగడ పన్నుతున్నారు కృతఘ్నులు, విశ్వాసఘాతకులు.

ఉ. పైత్రసమందుఁ జూపువడి పెద్దనితల్పకరాజదుర్మదో
న్మత్తతచేఁ గలేబడినమాత్రమె భారతజాతిరాజ్యసం
పత్తికి విత్తనంబులిలపై వెదఁజల్లుసువర్ణలేఖినీ
చిత్రమదేవిపత్తునను జిల్లదుచిట్టెన భూమిపెట్టదే.

“వినాశకాలే విపరీతబుద్ధిః” ఇటువంటి దుష్టులచేతిలో ఇంకనూ రాజ్యం నిల్వనిత్తునా?

భేతా—మీరేమాత్రం భయపడవద్దు. మీకొఱకు మాసర్వస్వం ధారఁబోస్తాం.

మ. అపచారమ్ముల కాటపట్టులయి దుర్వ్యాంకారధిక్కార ధీ
రపరాధీనవికారమానవులుగా భ్రాతృత్వమున్ వీడి, మీ
కపచారమ్ముఘటించు మీయనుజదుర్వ్యాపారమున్ గూల్చియీ
తపనన్ మిమ్ముఁక భారతావనికి నేతన్ జేతు విద్యానిధీ.

మోహి—నాతండ్రీ! ఈపూజ్యులే సర్వసామ్రాజ్యాధిపత్యానికిఅర్హులు. తప్పనిసరిగా నీవీపనికి నడుంకట్టుకోవాలి. అసలు మనకిచ్చుట భిక్షపెట్టి నిలపెట్టింది యీమహామహులు.

విద్యా—అదేమిటి! మీరడుగుపెట్టిన వేళావిశేషమే మీకుసుస్థిరమైన నివాసంచూపించింది. మీకుమేము చేసినసహాయం రవ్వంతయూ లేదు.

భేతా—అట్లాసెలవివ్వకండి. ఇదంతయూ తమ అనుగ్రహామే.

[భైరవుఁడు ప్రవేశం]

భైర.—అన్నా! ధర్మరాజుగారు నీకోసం కబురుచేశారు.

భేతా—అయ్యా! వెళ్ళి సమస్తం తెలుసుకొస్తాను.

విద్యా—మంచిదిబాబు. (భేతాళ భైరవులు నిష్క్రమింతురు)

విద్యా—నా తమ్ములంతా వొకట్టై నన్ను పదభ్రష్టుని జేసి ఒక్కక్షణం సింహాసనాధిష్ఠులై వుండగలరా ? దీనికి రాజ్యలక్ష్మి సమ్మతించునా ? ఒకవేళ సమ్మతించి నట్లైతే, దాని పూర్వవైభవం నిల్చునా ?

మోహి— ఆమెకు మీ పయిన భక్తివుందని యింకనూ మీకు నమ్మకమేనా ?

విద్యా—లేకేమి !

మోహి—చాలా భక్తిగానేవుందిలెండి. మీరు నా గెడప త్రొక్కుట మీ రాజ్యలక్ష్మికి గిట్టక, నన్నన్ని ఆడిపోస్తేయేమిగాని, మీరు దైవసమానులైన భర్తలుగిదా; మీ తమ్ముల్ని కూడా దూరి అసహ్యగించుకోట మెందుకు ?

విద్యా—అదెప్పుడు ?

మోహి—మీ తమ్ములు మీ మీద నిందవేసినప్పుడు.

విద్యా—ఏమని ?

మోహి—పాశ్చాత్య మోహినీదాసుండని.

విద్యా—ఔరా ! కృతఘ్నులారా ! ఇంక మీరు నాకు తమ్ములా ? పాపకర్ములుగాని.

ఉ. పౌరుషమున్న నీ భరతవంశ విభూషిత సద్యశోమణీ
హారమునున్న నన్ను పరిహాసముసేయుటగాదు; సర్వ భూ
భారముఁ దాల్చునా కలపుపాళి మొనన్ గదలించి మీ మహా
వీర పరాక్రమంబున నో, పెద్దెడి పేరునో మోయుఁడీ ధరన్.

మామకరసరాజ్యమనోభిరామసరణీ ! జగన్మోహినీ !

మ. కలలోనన్ మనకాలిగోటికె పరీక్షన్ బోల్పగా నిల్తురే ?
నళినీ కోమలపాణి పల్లవకళానైర్మల్య సుస్నిగ్ధగ్రం

ఢలతాతన్వియు; రాజ్యతంత్రఘనమేధాయోధసాధోధి ద్రో
ర్బలధౌరేయులు; నందచందములలో రాజ్యాధిపత్యంబులోన్.

తమ్ముల బెదరింపులకూ ఈరాజ్యలక్ష్మి అదరింపులకూ, మనమా జంకువారలం ?

మోహి—మనోహరా! సకలవిద్యాధురంధరా! అనంతమైన మనప్రణయ సుధారసప్రవాహం చెదరచేయటానికి చూస్తున్న మీ తమ్ములు మనకెంకా పగవారు. వాళ్ళపాగతీయనిదే మీకు నేను దక్కను. దక్కనూ నిష్ప్రయోజనం.

విద్యా—తమ్ములుకారు ఇనుపకమ్ములు. కొలిమిలో బెట్టి సాగగొట్టిస్తే గాని దారికిరారు. వారి కండకావరు మేమిటో చూచివస్తా.

(దూకుడుగా నిష్క్రమించు)

మోహిని—ఇప్పటి కతనికి తమ్ములపై పగ తలకెక్కింది. ఇంకా కార్యసాధనం సుకరం. దుర్గర్వతేజోవంతుఁడు ధర్మరాజు. ఇతని కోరలీతిక్షణమేలాగిస్తా (చూచి) వస్తున్నది ధర్మరాజేనే. (ధ్యానము)

[ధర్మరాజు ప్రవేశం]

ధర్మ—జగన్మోహినీ చిన్నబోయి వున్నావేమి ?

మోహి—దయచేయండి విందురుగాని.

ధర్మ—(ఆసీనుఁడై) ఏమది ?

మోహి—ప్రళయం.

ధర్మ—(ఆశ్చర్యంతో) ప్రళయమే ?

మోహి—ధర్మరాజు రాజ్యాధికారాపహరణం.

ధర్మ—(కోపముతో) ఏక్రూరుని దుష్టసంకల్పమో ?

[భైరవుఁడు ఇనక్కబుడ్డి పెట్టిపోవును]

మోహి—తొందరపడకండి. మీకది తెలియదేమోఅని చింతిస్తున్నాను. సర్వమూ విన్నవిస్తాను. (ఇస్కీ అందిస్తూ) కొంచె మిది స్వీకరించండి. మంత్రగేంద్ర దురాలోచన ఇహ సాగనిస్తానా?

ధర్మ—(ఇస్కీ పుచ్చుకొంటూ) ప్రళయకాల బడబానలమునైనా (గుటకలువేసి) డీకొనటం?

మోహి—మీపెద్దన్నగారయిన విద్యానిధులట దీని కంతటికీ కారణం.

ధర్మ—ఆ ఆ అనుకొన్నంతా అయినదిగా!

ఉ. మానవనాథులందఱికి మాన్యుఁడనై మదినిన్ను పెద్దగా
బూనియు నీగురుత్వము, ప్రభుత్వము నేఁ గలఁదాల్చుచుండి నీ
మానము నిల్పఁబట్టి చెడుమార్గమునట్టి నిరాశపుట్టి, వి
ద్యానిధి! రాజపీఠమున తావకపాదము పెట్టనెంతువా?

[విద్యానిధి కోపావేశంతో ప్రవేశించును]

విద్యా—ఏమిటిప్రేలుతున్నావు?

ఉ. ఓరి! కృతఘ్న! మామకమహోగ్రశతఘ్నిభయాగ్నిఁ జెల నీ
దారుణరాజగర్వబలదౌష్ట్యపుకోటకు మట్టుముట్టె నీ
పౌరుషభాషణంబులిఁక పల్కుటకుల్కుట కట్టిపెట్టు, నీ
ధీరతనంబదేమొఱుక స్త్రీలకు? ప్రేలకు వారిముంగటన్.
అగ్రజుని నీవావంచించునది?

ధర్మ—(నిలబడుతూ) ఆక్రమపరివర్తనాలలో అగ్రజుడైననేమి? అజరుద్రాదిదేవతలైననేమి? ప్రభువులకందఱూ సమానులే.

విద్యా—నీకీ ప్రభుత్వపీఠం వేసిందెవరు?

ధర్మ—ఓహో! కలుపుపుల్లలు పుచ్చుకొన్న విద్యానిధులనుకొన్నాం.

(భేతాళ భైరవులు గొలుసులు పట్టుకొనివచ్చి ధర్మరాజుపై కలియబడి బంధించెదరు)

ధర్మ—మీకీసాహసం ఎక్కడిది?

శ్వేతా—కలప్రుపోయిలోనిది.

విద్యా—(కంఠంలో సంజ్ఞ వేయును)

ధైర—ఇక్కడిది. (పడియున్న ధర్మరాజును తన్నును)

ధర్మ— తల్లీ! జగజ్జననీ! (పడిపోవును)

(అందరూ సంకెళ్ళువేసి తీసికొనిపోదురు)

మోహ—ఇతని క్రౌర్యం శౌర్యం నేటితో మడిగిపోయింది. ఇంకా ధనగర్వంలో మునిగిపోతున్న బలుని కూడా దుర్బలుని చేయాలి. అప్పటికిగాని సమస్త విశ్వస్వారాజ్యం చేజిక్కినట్లు గాదు. బలుడు కాబోలు వస్తున్నాడు. (మౌనము)

[బలుడు ప్రవేశం]

బలు—నా జగన్మోహనీ! నేడిట్లా కళాకాంతులు తప్పియున్నావేమి?

మోహ—దయచేయండి. వినవచ్చును.

బలు—(ఆసీనుడై) ఏమిటి?

మోహ—మీ అన్న మరాలోచనలు.

బలు—(ఆశ్చర్యంతో) ఏమని?

మోహ—(ఇస్కీ అందిస్తూ) ఇది స్వీకరించండి. [illegible]కురుగాని, బలుని రాజ్యాధికారాపహరణం.

బలు—(ఇస్కీ త్రాగుచూ) వీరి దుర్మదాంధత (గుటకలువేస్తూ) అంత పనికి తెచ్చునుగా?

మోహ—మీ రది యింకా వినలేదేమోనని చింతిస్తున్నాను.

బలు—(కోపోద్రేకంతో)

ఉ. వెనుకటి పెత్తనం బిడిన పిమ్మట నెత్తిని గొర్గినట్లు మీ
తెలివితనంబు నేటికి, బరీక్షగ కక్షకు నిల్చిగాని ద్రో
హానికి బూనలేము; బలు, డున్న సదా అడలున్న మీకు వి
ద్యాసిథ! గుండెలెక్కడని? అస్మదఖండ బలమ్ముగాంచవే.

[విద్యానిధి ప్రవేశం]

విద్యా—

ఉ. చాటునఁజేరి ముష్కరులు చాల వచింపఁగ సాహసింతురే
పాటిపివేకమద్ది? ప్రతిభాగతిభాసురమైన సింహమె
చ్చోటనొ గర్జనల్ సలుపుచున్ గదలన్ చెదరంగఁ బోచ్చి, యే
మాటునొ చేరియో పనికిమాలిన కుక్కలు మొఱుగుకైవడిన్.

అగ్రజుని నీవా దండించేది?

బలు—(కోపంతో) దుష్టవర్తను శిక్షించుటనేమి? సృష్టికర్తలయిన నేమి? దుష్టత్వమున్నప్పుడు శిక్షార్హులే.

విద్యా—నీకీ శిక్షాధికార మెవరిచ్చారు?

బలు—ఓహో! తెల్లకాగితాన్ని నల్లకాగితం చేయఁగల మొనగాళ్లు.

[భేతాళభైరవులు గొలుసులు పట్టుకొనివచ్చి కలియబడి కట్టివేస్తారు]

బలు—మీకీ బలమెక్కడిది?

భేతా—గల్లాపెట్టెలోది.

విద్యా—(కంటితో సంజ్ఞ చేయును)

భైర—(తలపై తన్ని) ఇక్కడిది.

బలు—తల్లీ! విశ్వమాత! (పడిపోవును)

(అందఱు కలసి పట్టుకొని పోదురు)

మోహి—ఇప్పటికి నాతంత్రాలన్నీ చాలా జయసూచకంగా కన్పట్టుచున్నై. ఇంకా అఖండకార్యఘటనాధురీణుఁడైన యీవిద్యానిధినిగూడా చెఱపెట్టాలి. అప్పుడుగాని నాసిగ ముడిపడదు. ఇతని మధుపానమత్తునిచేసి నాదగ్గఱ మైమఱచి పడివుండే సమయంలో ఇతణ్ణి బంధింపచేయాలి.

ఆవచ్చేదెవరు? ఓహో! ఈవెఱ్ఱినాఁడా! ఇతఁ డెప్పుడు సమయం కనిపట్టి నాదగ్గఱకు వచ్చుచుండుట కారణమేమో తెలుసుకొంటాను.

[తిక్క శాస్త్రి ప్రవేశం]

మోహి---దయచేయండి.

తిక్క---ఇంత తిప్పలుపడి వచ్చినప్పుడు తిన్నగా ముఖసందర్శన భాగ్యమైనా లభించకముందే దయచేయటమేనా?

మోహి---కాదండి. కూర్చోండి.

తిక్క---అంతేకదా. బ్రతికిపోయినాలే. (కూర్చుంటాడు)

మోహి---ఎన్నఁడూ మాపయిన దయచూపని పెద్దలు నేఁటికి ఈదాసురాలిపై అనుగ్రహం కలిగివచ్చారా?

తిక్క---దయ లేకపోవటమేమిటి? నిజంగా నీమీద వున్న దయా, తీపి నాప్రాణాలపైన గూడా లేదంటే నమ్ము.

మోహి---అయితే! మీవల్ల నేము తరించే దెప్పుడు?

తిక్క---ఎప్పుడు పడితే అప్పుడు.

ఉ. పేరిమితోడ నీనయనవీధిని చక్కని ప్రేమసౌధ మిం
పారఁగఁ గట్టుకొంటి; తిరమై మృదువై మనదివ్యమైన సం
సారమె; అందు దైవకృప చల్లనివేళ గృహప్రవేశమై
కోరికదీర నా కుసుమకోమలగాత్రి! సుఖించుటెన్నఁడో.

మోహి---(సిగ్గుతో దూరంగా నిలబడును)

తిక్క---జగదేకసుందరీ! ఇంతసిగ్గెందుకు?

చ. నిరతము పాయపాయలయి నీనునుసిగ్గులనిగ్గు లేరులై
వఱదలువట్టె, చుట్టునెటుపాదము మోపుటకైన వీలులే
నిరకముఁ జేయునేమొనను; నిక్కముదానికిమాత్రమేను ని
ద్ధరణినిసైపలేను సురదానవులడ్డినగూడ పాత్రిరో.

మోహ — వేదశాస్త్రపారంగతులయిన మీరు కాముని జయింపలేరా?

గీ. హంసతూలికా శయ్యలనంటియుండు
దివ్యతరమైన రారాజు దేహబలము
బూదిసేయుచుండిన రుద్రభూమినుండు
మన్మధాంతకుని స్తవమ్ము మానకయ్య.

తిక్క — అది అసాధ్యము.

గీ. నీదు ప్రాణికి నాదు ప్రాణికనయమ్ము
యీయెడ నెరపి లేక వర్షించు ప్రణయ
వృష్టి నిత్యముసేయు ప్రవీణుడెవడొ
మొక్కుకొందము సూడుమో ముద్దులాడి.

మోహి — ఏమిటీ వెఱ్ఱితనం? ఉత్తమజ్ఞాన సంభూతుడవైన నీకిది
తగునా? సిగ్గులేదా?

తిక్క — (లేచి) నీవేమన్ననూ నాచెవులకింపుగానే వుంటుంది.

గీ. ప్రేయసీ! నీకిసీయని విసుగుపుట్ట
లేనిదొసంగులకుంగూడ నేను దాసు
డనయి, నొప్పుకొందునుగాని, వినవె! నాదు
కినుకకీవట్లు దాసివై కిసలయోష్ఠి.

మోహి — (ఆగ్రహంతో, ఛీ! దుర్మార్గుడ! నీముఖం చూడగూడదు
(లోనికిపోయి తటాలున తల్పువేయును)

తిక్క — తలుపులావేసేది? గట్టిగానా చెంపలా? (అటు నిటు చూచి
చూచి) దీని అంతు కనుక్కొందే పోగూడదు. (మోహిని తెర
లోంచి, పోతావా పోవా? బుద్ధి చెప్పించ మన్నావా?)

తిక్క — ఎంతదానవే

సీ. నీ ప్రసూన లతికానిర్మలదేహ మం
దేమిగలదో సాధ్య మెపుడు గావు
నీ నిగారపు హారిణేక్షణాశూల మం
దేవిసమంటునో యెరుంగకుంటి
నీ కుల్కుతళ్కుల నీచిర్నగవు కెర
టాలలోగా లేమొ తెలకుంటి
నీ పల్కు మంజాకినీప్రవాంతిలో సుడి
గుండములేవో మున్గులకు తావు
గీ. లేక యుక్కిరిబిక్కిరై సికల బలి
యాచుచుంటినే ! నామీద యాశలేశ
మైన లేదని మొదటనే గానకుంటి
మర్మమున వన్నెలాడివే మాయలాడి.

ఇంకముందు నీగుమ్మం తొక్కవచ్చునా ? కసాయి దుకాణం దగ్గఱ కాకులూ కుక్కలూ ముసరినట్లు నీ దుకాణందగ్గఱ కామోద్రేకులు ముసురుతారు. కసాయివాండెన్నిసార్లు కొట్టినసూసరే; రుచిమఱిగి తిరిగివస్తున్న కాకులూ, కుక్కలూమాదిరి నీవద్దకు విటులు వస్తుంటారు. (చూచి) అయితే; యిక్కడ రుచిమఱిగిన పురుగులేవో వస్తున్నట్లున్నై.

ఇది ప్రాణప్రమాదమైన ఘట్టమే. కానిమ్ము. (పై కొల్లాయి గుడ్డని జోలె చేసుకొని) సీతారామచంద్రపరబ్రహ్మణేనమః. అమ్మా! ఉపాదానబ్రాహ్మణ్ణి. ఇవాళ్ల దశమీ శుక్రవారం వర్జంలేదు.

[భేతాళ భైరవులు ప్రవేశింతురు]

భేతా—(పెద్దగా) ఎవడవురా నీవు ?

తిక్క—(ఉలిక్కిపడును)

భైర—ఎందుకల్లా వులిక్కిపడి దొంగచూపులు చూస్తావ్ ?

తిక్క—ఉపాదానం అడుగుతున్నా బ్రాహ్మణ్ణి బాబు.

భేతా—ఇదివుపాదానం పెట్టే గుమ్మంకాదుపో.

తిక్క—చిత్తం. అల్లాగే (మెల్ల మెల్లగా బోతూ కాలుజారి పడినట్లు నటించి మాటలు వింటూవుంటాడు)

భేతా—ఇంకా విద్యానిధి భరతంపట్టాలి. తరువాత భరతసామ్రాజ్యమునకెల్లా మనం పట్టంకట్టుకోవాలి.

(తిక్కశాస్త్రి చెవులు మూసుకొని శ్రీహరీ శ్రీహరీ అనును)

ఖైర—అదేమిటి ఇక్కడ బాధపడుతావ్. పొమ్మంటును.

తిక్క—పోతున్నా బాబు! మావాళ్ళందరూ పోయేకాలం వచ్చింది కాని నాకుమట్టుకు రావటంలేదు అంద్రే పోతున్నా కోప్పడక.

(నిష్క్రమించు)

ఖైర—ఏమిటో పిచ్చివాడులే. అయితే నీవిప్పుడు చెప్పిందికూడా మన తల్లి సలహాతీసుకొని చేద్దాం.

[మోహిని ప్రవేశం]

మోహి—నా బిడ్డలారా! ఆవదరుబోతెక్కడ?

భేతా—వదరుబోతెవరు?

మోహి—పేద బ్రాహ్మణుడు.

భేతా—నిన్నేమైనా అన్నాడా? చెప్పు. ఊడ్చుకొస్తాను.

మోహి—పిచ్చివాడల్లే వున్నాడు. వాడి జోలెందుగ్గానీ విద్యానిధియేడి?

భేతా—కోట దగ్గఱున్న సైన్యాల్ని చుట్టుపట్లకి పంపించటానికె పోయాడు. ఇప్పుడే వస్తాడు.

మోహి—మంచి అదును దొరికింది. విద్యానిధి వచ్చిన తక్షణమే మాలిమి చేసుకొని మధుపాన మత్తుణ్ణి చేస్తాను. వానిని గూడా

వెంటనే బంధించి, పిమ్మట, కోటలో ప్రవేశించి, భరతమాతను, జనకుణ్ణి శూరుణ్ణి, రత్నాన్ని బంధించి చెఱసాలలోఁ బెట్టి భరతరాజ్యలక్ష్మిని మీరు చేపట్టబట్టండి. అపుడు నా కళ్లు చల్లారుతై.

భేతా—మా సంకల్పం గూడా సంతే. (చూచి) విద్యానిధి వస్తున్నాడు (మౌనము) దయచేయండి.

[విద్యానిధి ప్రవేశం]

విద్యా—మిగతా మిగిలినవారిని పట్టుట బహుసులభం. కోటదగ్గఱ సైన్యాల్ని ఇంకో చోటికి పంపించటమైంది.

భేతా—సకలసద్గుణనిధీ ! విద్యానిధీ !

మ. సుముహూర్తంబునుజూచి సర్వదిశలన్ శోభిల్లగాఁజేసి, భూ
రమణుల్ కానుకలంప, యీభారతసామ్రాజ్యంబు నీకింక, ప
ట్టముఁగట్టించుచు మామనోరథము వేడ్కన్ వేగ నీడేరగాం
చమె; నీకోమల పాదసన్నిధిని ప్రశాంతంబు విశ్రాంతియున్.

విద్యా— ఆనందసునామధేయా !

ఉ. ఎమ్మెయిఁదమ్ములొంటిపయి నీగనువాలఁగనీయనట్టి భా
వమ్మునగాచు నగ్రజుని వంచనచేయఁగడంగినట్టి, యీ
తమ్ములు నాకిఁకేల ? శపథమ్ముగ నన్నుతరించు దూరదే
శమ్ములవారు మీరలె నిజమ్ముగ తమ్ములు నమ్ముడీ నుడిన్.

భేతా—మేమూ ఆమాదిరిగానే త్రికరణశుద్ధిగా భావిస్తున్నాం కొంచెం సేపు తమరిచ్చటే విశ్రాంతి తీసుకోండి. తదుపరి భావికర్తవ్యం ఆలోచిద్దాం. మేమిప్పుడేవస్తాం.

విద్యా— మంచిది. వెళ్ళిరండి బాబు (భేతాళభైరవులు నిష్క్రమింతురు)

మోహి—ఈ మాయదారిగొడవలో చాలా బడలిక పడ్డారు.

విద్యా—నాకు బడలికేమిగాని, పాపం మీ ఆనందానికి మీ సత్యానికి
బడలిక రావచ్చు. చాలా కష్టపడ్డారు.

మోహి— వాళ్లు పుట్టిపెరుగుతున్నది మొదణ్ణుంచీ, ఒకుదుమ్మకైన
కాపురాల్లోనే వాళ్ళకి బడలికేమిల్లెండి.

విద్యా—మీరు సాధుజనవంశీయులు కనుక కష్టాలు చెప్పుకోరు

ఉ. కానఁగ నింక ఈభరతఖండమునెల్ల మదీయబాహులన్
దీనదయాసముద్రులయి నీసుతులందఱు మోపుచుండిరీ
లోన ముదమ్ముగా రసికలోకము నిన్గొనియాడునట్లు వి
ద్యానిధినీకరంబులకు దక్కెనె ! నాంభువన్త కమోహినీ.

మోహి— ఇప్పటికి ధన్యురాల్ని అయినాను. (ఇస్కీయిస్తూ) కొంచె
మిది స్వీకరించండి. బడలిక తీరుతుంది.

విద్యా—(ఇస్కీ త్రాగి) నాజగదేకసుందరి ! నీకన్న నాకు పంచప్రాణా
లూ తీపిగావు యీవిస్కీలూ తీపిగావు. అనుపమానమైన ని
కోమల కమనీయకరుణాకటాక్షమే నాకష్టైశ్వర్యము.

స. తళుక్కుబెళుక్కులఁ జూపి పుల్కరింపుచు మేను
పల్కరించి మనస్సు కల్కబెట్టు
కులుక్కుకల్కము వంటఁ జిల్కరింపుచు, గుండె
గొంతుకలోన రేగింతు మంట
తలపుతెరలనుండి వలపురసము పిండి
అన్నహితముగూడ మన్నుసేయు
పిలుపు సంజీవితో బలుపుఁ దెప్పింపుచు
భయనిశీథిని పట్టపవలుసేయు
సీగులాబితెబ్బలిక బాగోగులెంచ
కాలుబిడ్డల నాగంగ పాలుసేయు

కలిః! నీపాదసన్నిధి మెలఁగినపుడు
కష్టములు కనపడవేమి కారణంబు.

మోహ—ఇక విశ్రాంతి పుచ్చుకోండి.

[విద్యానిధి పరుండును, మోహిని పాదసేవజేయు. విద్యానిధి మత్తువచ్చి స్వప్నావస్థ నుండును]

భేతాళభైరవులు వచ్చి బాధించి తీసుకొనిపోదురు

మోహి—ఇంక సమస్త భరత సామ్రాజ్యం చేజిక్కినది. ఇక నా కుమారులను భరతసామ్రాజ్యపట్టాభిషిక్తుల్ని చేయాలి. మిగిలిన వారిని అవలీలగా జయించవచ్చు.

(నిష్క్రమించు) (తెరపడు)

## 2వ రంగం

అంతఃపురం

[రాజ్యలక్ష్మి విలపించుచుండును]

రాజ్య—అపారసంసారదుఃఖాటవిలో కేవలం వొక్క— బక్కచిక్కిన పేదవారలేకాదు చిక్కుపడినది.

ఉ. అక్షులచే నదీనదములన్నియు నాపఁగలట్టి ఆసహా
స్రాక్షుఁడు చొర్వలేని గహనాంతరభూముల కేలికైన హ
ర్యక్షము వేటగాని వలయందగఁజాల్లను చిక్కినట్లు నేఁ
డక్షితినాథులెల్ల హరిణేక్షణకొక్కతె కారచిక్కరే.

నన్నుతక్క అన్యుల్ని కలలోనైన కన్నెత్తి చూడమని శపథం చేసిన నానాథులెంతపనికి పాల్పడ్డారో చూడండి.

[శూరుఁడు ప్రవేశం]

**శూరు**—

గీ. అన్యకాంతను నాదు పెద్దన్నలెల్ల
పాదదాసులై రాజ్యసంపదలనెల్ల
పాడుసేయుచున్నారన్న నాఁడు నీవు
చెవిని నిడితివే రాజ్యలక్ష్మిలలామ.

నేఁడైననూ తెలుసుకొంటివా? దానిగడప తొక్కినప్పట్నుంచీ అన్నలు ఏవిధంగా మారారో చూడు.

ఉ. కంటికి రెప్పలై తుదకు కాలికి త్రోవకు చెప్పులై కృపన్
మింటను గొడ్డులై కడుపునిండెడి ప్రేమనుగన్నవారలై
పంటవలంతిగా భరతవర్షము నొసంగినట్టి యీ
యింటిలో తల్లిదండ్రులను నేడు పరాకొచ్చిరి దుష్టచిత్తులై.

రాజ్య—మీరు చెప్పినా వినకున్న మీ తల్లిదండ్రులు చెప్పి చూచినను వినకుందురా?

[రత్నం ప్రవేశం]

రత్నం—అన్నలు కారు అహంకారులు.

ఉ. పిన్నలు మీరటంచు గణియించి గణించక మమ్ము నింటి పె
ద్దన్నలుసూచి, మూలఁగల యాపది గూడ తెగించి, మీను పె
ద్దన్నలటంచుఁ బల్కుతుద కానడమంత్రపువారిచేత పె
ద్దన్నలు కీలుబొమ్మలయినాఁడు యేమ్మొముగమ్ము వెట్టినా?

**శూరు**—తమ్ముఁడా! కార్మికరత్నమా! నీవు చెప్పిందంతా వాస్తవం.

రత్నం—అన్నా! శూరాగ్రేసరా! నాగేటిపాటుదొరా!

మ. శ్రమకెంతో చెమటోడ్చి, మొక్కుబడులశ్రాంతంబు నీడేర్చి, భూ
రమణుల్ మూపున మోపఁబడ్డ ధరణీరాజ్యంబు పూల్‌పల్లకీ

సమమున్ జేసెడి కష్టజీవులకు విస్పష్టంబుగా నింక రా
జ్యములో సౌఖ్యములేని దుర్దశని సంస్థాపించుటే యన్నలే.

శూరు—తమ్ముడా! అన్నలు అంత దుర్దశ తెచ్చిపెట్టినట్లైతే.

మ. ఇదిగో! భూధవులన్ ధనాధిపతులన్ హిందూ ముసల్మానులన్
పదిలంబౌగతిప్పెడి మేడలపయిన్ పాదంబులెట్టించు బ
ల్మిది. బల్కల్మిది, నాహలాయుధము; బల్మిన్ భూమినిద్దానిచే
కుదళింతున్ విదళింతు దుర్దశలకున్ ఘోషించ భూవల్లభుల్.

[భరతమాత జనకుడు ప్రవేశింతురు]

భరత—నాచిన్నారితనయులారా!

[ఆదుర్దాతో తిక్కశాస్త్రి ప్రవేశం]

తిక్క—(ఆదుర్దాగా) అయ్యా! జనకమహారాజా! ప్రళయం ప్రళయం

జనకు—ఏమది? (అందఱు నిలబడి చూతురు)

(తిక్కశాస్త్రి దుఃఖముతో వుంటాడు)

జనకు—అయ్యా! కవిసార్వభౌమా! దుఃఖపడెద రెందుకు?

తిక్క—కుమారులు బంధింపబడ్డారు.

భరత—నాతండ్రులారా (పడిపోవును.)

రాజ్య—మామా (పడిపోవును.)

[శూరుడు, రత్నము, భరతమాత దగ్గరకూర్చుందురు]

జనకు—(రాజ్యలక్ష్మివద్దకు వచ్చి) అమ్మా భారతరాజ్యలక్ష్మి! భయము లేదు. అయ్యా! కవిసార్వభౌమా ఏదుష్టులచేతులో బంధింపబడ్డారు.

తిక్క—పరదేశ వర్తకులచేతిలో.

జనకు—మాబిడ్డలారా!

శూరుడు—నాఅన్నలారా!

తిక్క—ఎంత శ్రీమంతమైన విశాలభారతదేశకుటుంబానికి కష్టకాలం దాపరించెరా?

శూరుడు—రత్నమా నీవు యుద్ధసన్నద్ధుడవై ఉండుము. నేనిప్పుడే సర్వసైన్యాల్ని సిద్ధంచేసి వస్తాను. (నిష్క్రమించు)

తిక్క—ఔరా! విశ్వాసఘాతకులారా;

ఉ. దిక్కొకటిలేకముష్ట్ బ్రతుకు నెర్పఱకు వర్తకవేషధారులై
ఇక్కడ కాలుమోపుటకు నేకులరీతిగవచ్చి మేకులై
మొక్కనుబోని యీభరతపుత్రులమాడున నేటికౌర, మీ
టక్కరినక్కజిత్తులకటా ప్రకటించిరె అన్నయింటిలో. అకటకటా.

సీ. చల్లనినీడుసంసార సాగరనౌక
    నీతిమింగిలజాతి యెపుడుకనియె?
పచ్చని నీకుటుంబపు కల్పవృక్షమ్ము
    నీవేరుపురుగుల వెఫ్లుసూచె
చేవగలట్టి నీసిరిలోగిటి మకరం
    బులకీ చెదలుపుట్టెపుడిలపట్టె?
ముద్దులుగుల్కు నీయద్దాలమేడపై
    నీచిచ్చులపిడుగు లెపుడురాలె?

గీ. నేడునీయసమాన నిర్నిద్రశౌర్య
ధైర్యసింహపరాక్రమధుర్యులైన
తనయులందఱు పిఱికిపందలయి, పట్టు
బడిరె! చెడుగులచేతిలో భరతమాత.

రత్న—(కోపంతో) ఏమంటివి.

చ. చెడుగులు పన్ను పన్నుగడ జీవితమందెపు డెంచనట్టి పే
ర్పడియు నమాయకత్వమున భారతవీరులు ధీరులౌదురే

గడుసులుగాంచని నివురుకప్పిన గొప్పప్రతాపవహ్నినిన్
పడగలనెత్తమో పిరికిపందల నూదుమొ చూతువి తరిన్.

[శూరుని ప్రవేశము]

శూరు—రత్నమా! భరతసామ్రాజ్యకోట కూలినది.

రత్న—ఏమనీ

జనకు—అదేమిటి,

శూరు—సైనికశిబిరములో సైనికులెవ్వరూ లేరు, ఆయుధసామగ్రియూ లేదు.

తిక్క—సైన్యాల్ని గూడా స్వాధీనం చేసుకొన్నారా? అయితే ప్రళయమే!

జనకు—ప్రళయమూ లేదు నిళయమూ లేదు. మాట్లాడకండి మీరు.

రత్న—కోటకూడా ముట్టడించటానికి ప్రయత్నిస్తున్నారేమో. మనం గూడా సిద్ధం కావాలి.

(ఫిరంగిమ్రోత వినబడును)

తిక్క—(ఉలిక్కిపడి ముందుకు పడును)

శూరుడు—(తిక్కశాస్త్రిని లేవతీసి) మీకు వచ్చిన భయం లేదు. భయపడకండి.

జనకు—నలువంకల చూచును.

తిక్క—(వణకుచు) మా యింటిదగ్గఱ సమాచారం ఎట్లా ఉందో చూచొస్తా. (పోబోగా తిరిగి ఫిరంగి మ్రోగును. తిక్కశాస్త్రి ఉలిక్కిపడి అమ్మో అని వెనుకకు వచ్చును)

జన—బిడ్డలారా భయపడకండి వీరిని పంపించి ప్రభంజనుడు దండధరుడు ఎక్కడున్నారో జాడతెలుసుకొని తీసుకొనివస్తాను. మీరు

మీతల్లిదగ్గరా రాజ్యలక్ష్మిదగ్గరా బహుజాగ్రత్తగా ఉండండి. రండి తిక్కశాస్త్రిగారు!

తిక్క—ముందు మీరు త్రోవతీయండి బాబు (నిష్క్రమింతురు)

(రత్నం భరతమాతదగ్గర శూరుడు రాజ్యలక్ష్మిదగ్గర కూర్చుంటారు)

రత్న—తల్లీ దుఃఖించకు

భరత—మాతండ్రీ అభయంకర దారిద్ర్య పిశాచి చేసిపోయిన ప్రతిజ్ఞ చెల్లించుకొంటానికి నాగుమ్మం యింతిగా త్రొక్కనదాఏమిరా

రత్న—తల్లీ అట్లున్నటికి తలంచవద్దు.

ఉ. నీకడుగొట్టుబిడ్డడల నివిడుచల్లనికూర్మిదీనెల్
సోకి, విశాలభారతియశోలతికా, కమలాయతాక్షినిక్
వ్యాకులమవ్రులేని తనవజ్రపుటెక్కలపై ననిల్పి, సు
శ్లోకుడటంచుదెల్పబడి చొర్వగనిచ్చునె తామదేవతన్.

రాజ్య—అత్తా భరతమాత వెనకవచ్చిన దుస్స్వప్నపిశాచపు బలమేనా ఇది ?

శూరు—దేవీ! భారతసామ్రాజ్యలక్ష్మీ! నీవట్లాఎన్నటికి శంకించి చింతించవద్దు.

గీ. ఈసమస్తజీవులకెల్ల గ్రాసవాస
ముల నొసగికాచుచుండెడి బలిమిగల, హా
లాయుధుడు భారతీయుడు శ్రీయుతుండు
పీడకలజేసి రాజ్యమ్ము విడచునేమి ?

(ఫిరంగి మ్రోగును)

రత్న—అన్నా! ఆశతఘ్ని మ్రోత యెక్కడ ?

శూరు—తమ్ముడా! జాగ్రత్త. శత్రువులు కోటముట్టడిస్తున్నట్లున్నారు.

భరత—నాతండ్రులారా! మీతండ్రి ఇంకను రాకపోయెనే ?

రత్న—రాగలదు భయపడకతల్లీ. (చూచి) అన్నా ఆదుష్టుడెవడు లోపలికొస్తున్నాడు (లేవబోగా తల్లిపట్టుకొనును)

శూరు— (లేచి) ఓరీ దుర్మదాంధ నిలువక్కడ. (పోబోగా రాజ్యలక్ష్మి పట్టుకొనును)

[భేతాళ భైరవులు ప్రవేశింతురు]

భేతా—(నవ్వి) పెద్దన్నల బలాబలములేవో బట్టబైలయినవి. ఇంక మీసరుకుకాస్తా మిగిలింది.

రత్నం—నాలిముచ్చునవ్వులు కట్టిపెట్టు.

భైర—కట్టిపెట్టటానికే వచ్చింది.

శూరు—ఈతెంబళ్లమొగాలేనా కట్టవచ్చేది.

భేతా—ఇంతకుముందు ఏ మంగళప్రదమైన మొగాలు బంధకానలో పడ్డవి ?

రత్నం—మాకుండటానిక పంచనిచ్చి బ్రతికటానిక శాశ్వతజీవనోపాధి జూపించినవదాన్యులు.

భైర—ఏ మహావీరులవల్ల ?

శూరు—తిన్నయింటి వాసాలు లెఖ్ఖబెట్టుడి వీరులవల్ల.

భేతా—(నవ్వి) సీ. ఓహో ! మీఘనధైర్య సాహసదీపిక
జూపి, మీమొగములు సూపుడింత ?

రత్న— అహహ; మాధైర్యసాహసలక్ష్మినిన్ గాంచ
కనులున్నవో మీకు కనులులేవో !

భేతా— ఔర ! మీతెల్వులు పారలేవిపుడింత
వదరకమాకాళ్లు పట్టుడింక

శూరు— మీమేకపోతుగాం భీర్యముసాగదు
క్రేలక, నోర్కట్టి పెట్టుడింక

భేతా— ఏమి! యుద్ధైర్యమే మెచ్చుటగనలేదు
బహుమానమిత్తుము పట్టుడింక

రత్నం— తమరిప్పటి కవమానమును ముట్టకమున్నె
వచ్చినదారిని పట్టుడింక

భేతా— ఎన్నిచెప్పిన వినకున్నమాత్రమె మీకు
తప్పునా తుదకు మా దండనీతి?

శూరు— ఎంతమర్యాద మే మిపుడు కాపాడిన
మీబుద్ధికేంక యీ మేదినిపయి

రత్నం— గీ. వనుఝ్మఁ బోలినపిన్నలు తమ్ములిడెడి
తగినశాస్తి కావలెనేమొ బిగువువదల

భేతా— మీకెమాట్లాడుకుడి, మిమ్ము మ్రింగివైతు

శూరు— వలిలేసెట్టి పొట్టఁజీల్చు చెడుగ.

భేతా—సైనికులారా! ఊఁ...(రత్నం శూరుడు నిలిచి చూచుచుండ సైనికులు చుట్టుముట్టడివేసి బంధించుచుందురు)

భరత—(దుఃఖమున) నాబిడ్డలారా! మీతల్లికె దిక్కెవరురా? (లేచి దగ్గరకు వచ్చును)

భేతా—(బిగ్గరగా) నీకు దిక్కా? మున్ను నీచేత వెడలగొట్టబడిన దరిద్రదేవత (కాలితో తన్ని పడద్రోయును)

భరత—నాతండ్రులారా! ఎంతదురవస్థ పట్టెరా.

[బంధించబడిన శూరుని, రత్నమును తీసుకొని పోవుచుండగా
రాజ్యలక్ష్మివెంట నంటుచూ]

రాజ్య—(దుఃఖమున) నాప్రాణనాథులారా! ఈభారతరాజ్యలక్ష్మికి దిక్కెవరు?

భేతా—ప్రచండశపథము చెల్లించుకొన్న యీ భేతాళుడే. (దగ్గరకువచ్చు)

రాజ్య—(కోపముతో) ఛీ! దుష్టుడా దూరముగా నిలబడుము.

భేతా—దూరముగా నిలిచెద, తమ్ముడా! భైరవా! దానిజుట్టుపట్టి యీడ్చుకొనిరా!

రాజ్య—(భయకంపితయై) దైవమా!

కీర్తన

నిగమశాస్త్రనేతలారా!
నిజాచారఘనమునీంద్రులారా!
ఓ మహాత్ములారా!
ప్రజలు దురాత్ములు మా స్వరాజ్యధనలక్ష్మి
బట్టి యీడ్చుచుండిరి ॥ని॥

భైర—(దూకుడుగావచ్చి జుట్టుపట్టుకొని లాగి) కదలు గయ్యాళిగంప.

రాజ్య—(దుఃఖమున) అత్తా! భరతమాతా! పురుష సింహులయిన నీకుమారులేరి? మామా! జనకరాజసార్వభౌమ! నీకుమారుల బలపరాక్రమము లడుగంటెనా? (నిష్క్రమింతురు)

[భరతమాత అక్కడ పడియుండును. ఆభయానక గేహమున విషాదధ్వనులతో ప్రక్కవాద్యములు మారు మ్రోగుచుండవలెను]

భర—సాటిలేని నారత్నగర్భము దుర్భర శోకాగ్నిగుండము జేసితివా? లోకరక్షకా! అనుపమాన నవరత్న దేదీప్యమానమగు ఈభరత సామ్రాజ్యకోట కూల్చి పాడుపడ్డ కొంపచేసితివా? మహానుభావా! అసమానమేధాసంపన్నులగు విద్యానిధులారా! మిమ్ముగన్న యీభారతమాతజనని యీనిరంకుశ భేతాళభూపాలకుల కమ్ముకొంటిరా! అనివార్య శౌర్యధుర్యులైన పురుషసింహు

లారా! భరతవంశ సత్క్షత్రియులారా! ఈ మీకన్నతల్లిని కటికవాండ్ర కొప్పజెప్పితిరా! అతులిత వజ్ర వైడూర్యమణి హర్మ్యములలో! ముద్దుముచ్చటలతో కాపురములుసేయు నా ధనఘనులైన కుమారులారా! మిమ్ముగన్నతల్లి కడగండ్లు కనుపించుటలేదా?

గీ. నాదునాగేటి పాటుదో గా! దురంత
కష్టజీవి సహోదరా! కడకు నీదు
కూలితమ్మునితోపాటు కూలిపోయె
భరతమాత నీభేతాళ వ్రాత కడిగె.

(పడిపోవును)

[జనకుడు ప్రవేశము]

జనకు—(ఆశ్చర్యముతో) ఏమిది! నాబిడ్డలేరి (దుఃఖమున) ఈ నెత్తుటి బిందువులెచ్చటివి (భరతమాతవద్దకు వచ్చి) తనయు లెక్కడ? రాజ్యలక్ష్మి యెక్కడ? (దుఃఖమున) నీవు కూడా నన్నొక్కని జేసిపోతివా? భరతమాతా! అష్టైశ్వర్యవంతురాలవై వీరాభిమన్యుల విశ్వదాతలను కని! తుదకు అష్టకష్టములకు లోనయి నన్ను మందభాగ్యుని చేసి పోతివా? విశ్వవిఖ్యాతి గడించిన నీతనయులు నీవు నాకంటికి కట్టవైనచో నాకీప్రపంచపుజోలియేల?

సీ. నీకన్న నోర్పు కన్పించు భారతమాత
భూదేవి! మిడిసిపోబోక నీవు
నీకంటె సుగుణమణియె; నాభరతరాజ్య
లక్ష్మి ప్రకృతికాంత లగ్గుపడక
నీకన్నచల్లని నృపతులే భరత ప్ర
భులు సుధాంశుడ! పైన కులకకీవు

నీకంటె బహుతేజ నీయులే భారతీ
యులు, సహస్రాక్షుఁడా యుబ్బిపోక

గీ. దశదిశాంతశుద్ధాంతసౌ దామినీ, ల
తాంతములు వన్నెకెక్కించు నస్మదీయ
భారతీయ నృపాలకత్వములు విడవ
తమ వెలుఁగు లన్నియెందుకు చముదుచేఁ॥.

(తెర పడును)

3 వ రంగం

[1 వ ఖైదు విద్యానిధి మాసిన గడ్డముతో పిచ్చిదానివలె నుండును]

విద్యా—ఎంతఘోరము, ఎంతవిశ్వాస రాహిత్యము. సకలవిద్యా శేముషీధురంధరుఁడనై నానల్గురి సోదరులను చేతబట్టుకొని విజయుడనై భరతఖండము పరిపాలించుచున్న నేను, మత్తేభము మాదిరి యీనాఁడు కుటిలులు త్రవ్విన గోతిలోఁబడితినే

(వార్డరు తిరిగపోవును)

2 వ ఖైదు ధర్మరాజు మాసినగడ్డముతో పిచ్చివాడై యుండును.

ధర్మ—ఎంతనమ్మించిన స్వామిద్రోహము. ఎటువంటి కపటనాటక సూత్రధారులు అఖండభరతరాజ్య పరిపాలనాదక్షుఁడనై, ధర్మరాజునని పిలువఁబడి తుదకు మదించిన వృషభముమాదిరి యుంగిడిగడ్డిమేసి క్రూరులచెఱలో గిలగిల తన్నుకొనిచావవలసివచ్చినది. (వార్డరు తిరిగిపోవును)

3 వ ఖైదు బలుఁడు మాసినగడ్డముతో పిచ్చివాడై యుండును.

బలుఁడు—ఎంత దురాగతము. ఎంత మాయవేషధారులు. అనంత కోటి ధనాగారములపై పడగలెత్తించి భరతసామ్రాజ్యము

నష్టైశ్వర్యములతో తులదూగించు బలుడనై కడకు జాలరివాని గాలమునకు, జిక్కిన చేపమాదిరి దుష్టులకు చిక్కితిని ?

(వార్డరు తిరిగి పోవును)

[4 వ ఖైదు శూరుడు చినిగి మాసిపోయిన గుడ్డలతో కృశీభూతశరీరుడై యుండును]

శూరు—తల్లీ ! భరతమాత ! తండ్రీ ! జనకరాజసార్వభౌమ ! దేవీ ! భారతరాజ్యలక్ష్మీ ! ఈశూరుని రక్తనాళములలో ప్రవహించు వేడిరక్తము చల్లారలేదు. దుఃఖింపకుము. ఈశూరుని బొందిలో ప్రాణముండువరకు మీమీ మనోవాంఛాఫలసిద్ధికే పాటు పడును. (భరతమాత జనకుడు కనిపింతురు) జననీజనకులారా ! బిడ్డలపై మీప్రేమ అపారము.

(వార్డరు తిరిగి పోవును)

[5 వ ఖైదు రత్నము చినిగిన గుడ్డలతో వికారస్వరూపము చే యుండును]

రత్నం—తల్లీ ! భరతమాత ! దుఃఖింపకుము. తండ్రీ జనకరాజా ! ధైర్యము గోల్పోకుమయ్యా ? దేవీ ! భారతరాజ్యలక్ష్మీ ! ధైర్యము విడనాడకుము ! జననీజనకులారా ! మీరత్నగర్భమున జన్మించి మీచల్లని ఆశీర్వాదములచే పెరిగి మీఅమృతదృక్కులు ప్రసరించుచోట్ల దిరిగి చిరంజీవులమై భోగభాగ్యసమన్వితమైన సంపన్నగృహస్థులమైయున్న యీ మాకడసారి తనయులు తుదకు మీవార్ధక్యదశలో కష్టకాలమున కొట్టుకొని పోవుచున్నను మీపావనపాదపద్మముల తలదాల్చుట మాను కొనరు. అమూల్యమైన మీపుత్రవాత్సల్య ఋణమును దీర్చ

నిదేమన్నను మీకడగొట్టుబిడ్డను యీభౌతికదేహమును విడిచి పెట్టను. (భరతమాత, జనకుడు కనిపింతురు) లేచి నన్నుగన్న తలిదండ్రులారా! నమస్కారములు (దీవించి అదృశ్యులగు దురు) మీ అపారమైన పుత్రవాత్సల్యము కడుపారబిడ్డలగన్న తలిదండ్రులకే తెలుసు.

(నారదరు తిరిగి పోవును)

## 4వ రంగం

[భేతాళ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవము ఏనుగుఅంబారీలపై భేతాళుడు భైరవుడు కూర్చుందురు. అశ్వారూఢులు ముందు నడుచు చుందురు. సైనికులు కదముత్రొక్కుచూ నడుచుచుందురు. బ్యాండు మేళములు వాయించుచుందురు. ఫిరంగులు ప్రేల్తురు. భేతాళమహారాజు గారికి జయజయ శబ్దములు మిన్ను ముట్టుచుండును.]

[తిక్కశాస్త్రిముక్కుపై చేయిపెట్టుకొని ప్రవేశము.]

తిక్క—ఎంత కష్టకాలమువచ్చినా భారతసామ్రాట్టులు పదభ్రష్టులై దుష్టరాజులు గజారూఢులై నడివీధులలో నూరేగుచుండిరి? నాకడుపుపగిలి వచ్చుచున్న దుఃఖాగ్నిజ్వాలలు ఈ నిరంకుశ భేతాళప్రభుత్వ భవనములనెన్నడు మారణముసేయునో అప్పుడే నేను కన్నుమూతును. (నిష్క్రమించును)

[ప్రభంజనుడు దండధరుడు ప్రవేశము]

ప్రభం—దండధరా! ఎన్నడు తిరిగి మన భారతదేశ చక్రవర్తుల జూతుము.

దండ—ఇంకా చూచుట దుర్ఘటము. ఈభేతాళ శక్తిని డీకొను వారెవరు?

ప్రభం—నిజమే! వీనిబలము ఆత్రిమూర్తులకు గూడ అలవిగానిది.

దండ—వీనికొలువులో సేవకావృత్తికంటె, ఆకులు, అలములు నట్టడవిలో తిని బ్రతుకుటె ఉత్తమము.

ప్రభం—ఇంత వూపిరి పీల్చుకొనుటకైనా వీని ఆజ్ఞ కావలసి వచ్చుచున్నది.

దండ—అడవిలో మేతగూడా మేయుటకు ఆటకాయించునేమోగా;

ప్రభం—చూడగా చూడగా అంతే ఐనేమో. పద. ఆలస్యమైతే కొంప మునుగుతుంది.

(నిష్క్రమింతురు)

(తెరపడును)

## 5 వ రంగం

[భేతాళ ప్రభుత్వభవనము. భేతాళుడు ఆసీనుడై యుండును. సేవకులు, దండధరుడు, ప్రభంజనుడు ఇరుప్రక్కల నిలిచి నమస్కరించుచుందురు]

[మోహినీ ప్రవేశము]

మోహి—కుమారా! భేతాళా! ఈ భారతదేశ ప్రభుత్వపీఠము నీ వధిష్ఠించితివి. నీక్రిందనున్నతోద్యోగస్థులుగా మనదేశీయుల నియమించినను యింతవైశాల్యముగల దేశములో కప్పము రాబట్టుకొనుట కష్టతరము.

భేతా—నిజమే! ఇప్పటికి శిస్తులు వసూలు కాలేదు.

మోహి—అందుకని విద్యానిధిని మన మంత్రిగాను, ధర్మరాజును సామంత రాజుగాను, బలుని షరాబుగాను, నియమించుకొన్నచో, సుళువుగా శిస్తులు వసూలు కావచ్చును. వారిని మట్టుకు తక్షణమే బంధవిముక్తుల జేయుము.

భేతా — ఈసలహా అన్నివిధముల బాగుగానున్నది. ప్రభంజనా!

ప్రభంజ — ప్రభూ!

భేతా — నీవీక్షణమే కారాగారములోనున్న విద్యానిధిని, ధర్మ రాజును, బలునివిడిపించి నాదగ్గఱకు తీసుకొనిరమ్ము.

ప్రభం — చిత్తం. (నిష్క్రమించును)

మోహి — భేతాళా! ఇక్కడమతము మాపి మనమతము స్థాపించవలెను. ఇక్కడివిద్య చెఱిపి మనవిద్య నాటవలెను. ఇక్కడ నాగరికత నేలఁగలిపి మననాగరికత నెలకొల్పవలెను. ఇదియే మనరాజధర్మము. దీనివలననే మనప్రభుత్వము వేళ్ళుపోసుకొనును.

భేతా — తల్లీ! నీవుచెప్పినది రాజనీతి.

మ. సకలైశ్వర్యబలోన్నతాశయులు ప్రజ్ఞావంతులీ భారతీ
యకులాంధస్థ్యులు కార్యదక్షులు సుధీయుక్తాశ్చర్యశౌర్యక్రియా
భ్రుకుటీమధ్యనికేవఘాటకలు తోల్బొమ్మల్ వలెన్ జక్కరే
యికభేతాళుని డీకొనన్ బుడమిపై నెవ్వాఁడు జన్మించునే.

మోహి — పుట్టలేదు. పుట్టలేదు. పుట్టరు. కాని మనమిచ్చట ఏతీరుగా ప్రవేశించి జయించగలిగినామో అదిమనము మరువగూడదు. యిక్కడ వీరిలో వీరికొప్పటికప్పుడు ఏవిధముగానైనానసరే మిత్రభేదము పుట్టించుచుండిన కాని మనమిచ్చట నిలువలేము. ఆచాతుర్యమే మనకు ప్రాణరక్ష.

భేతా — యదార్థము.

[విద్యానిధి ధర్మరాజు బలుడువచ్చి భేతాళునకు నమస్కరించి నిలబడెదరు. దండధరప్రభంజనులు యిరువంకల నిలుతురు.]

భేతా — నీ ధర్మబుద్ధికి నీవిశ్వాసవిధేయతకు మెచ్చి మిమ్ముల విడిపించినాను. విద్యానిధీ!

విద్యా—ప్రభూ !

భేతా—నీవీ నిమిషమునుంచి నా ప్రభుత్వములో ప్రజలందరికి నా మతము,నావిద్య నా నాగరికత నేర్పించుటకు మంత్రిగానుండుము.

విద్యా—చిత్తం.

భేతా—ధర్మరాజా !

ధర్మ—ప్రభూ !

భేతా—నీవు నేటినుండి నా ప్రభుత్వములో కొన్ని పరగణాలకు సామంతరాజువై ప్రజలవద్ద శిస్తు వసూలుచేసి రెండువంతులు మాకు పంపుచు నాచెప్పుచేతలకు లోబడియుండుము.

ధర్మ—చిత్తము.

భేతా—బలుడా.

బలు—ప్రభూ !

భేతా—నీవు నేటినుంచి మాదేశపు వస్తువులను దెప్పించి యిక్కడ వ్యాపారము కొనసాగించుకొనుచు అవసరము వచ్చినప్పుడెల్ల మా ప్రభుత్వపు కోశాగారములకు డబ్బు పెట్టుబడి పెట్టుచుండుము.

భటు—చిత్తము.

భేతా—దండధరా ?

దండ—ప్రభూ,

భేతా—మిగిలినశూరుడు రత్నము పొగరుపోతులు. వారినీతక్షణమే ఆజన్మాంతము ద్వీపాంతరవాసశిక్ష అనుభవించునట్లు నట్టనడి సముద్రముమధ్య ద్వీపములో నిడిపెట్టెరండు. ప్రభంజనా ! నీవీముగ్గురిని నీవిప్పుడు చెక్కిళ్ళనులకు పంపుము.

ప్రభం—చిత్తం. రండిబాబు. (అందరు నమస్కరించి పోదురు)

భేతా—తల్లీ ! నాతమ్ముని భైరవుని సర్వసైన్యాధిపతిగా నియమింతును.

మోహి— ఆపదవిలో సీతమ్మనుదప్ప మఱొకనిని ఎప్పుడు నియమించ వద్దు.

భేతా— తమ్ముడు వచ్చుచున్నాడు.

[భైరవుడు ప్రవేశము]

భేతా— తమ్ముడా భైరవా యీసకలభారత సామ్రాజ్యసైన్యమునకు నీవు సర్వసైన్యాధిపతిగా నుండుము.

భైర— అన్నా! నేనదే కోరదలచుకొన్నాను.

మోహి— మీరిరువురు కడుంజాగరూకతతో యీభారతజాతిపై నొక కన్నుంచుడు. నమ్మగూడదు.

(నిష్క్రమింతురు)

తెర బడును.

శ్రీ

# విశ్వస్వారాజ్యము

## పంచమాంకం

### 1వ రంగం

భేతాళగృహము.

[ఆచరణములన్నిటిని తీసివేసి మాసినచీరతో
దుఃఖపరవశియై రాజ్యలక్ష్మి ఉండును]

రాజ్య—ప్రాణనాథుల విడనాడి పాపిష్టిజీవితము గడుపుకొనుచున్న నావంటి మొండిదాని బ్రతుకు, ఓ భూదేవీ! నీకు భారముకాదా! ఏల నన్ను మోసెదవు. ఏ నడిసముద్రములో నయినను పడద్రోయుము. నీకు భారము తప్పును! నాకు విచారము తప్పును.

సీ. దుమికి బ్రహ్మాండంబు దూకొటలఁ బ్రేలఁజేయు
దరికడలి కెరటాల్ తగ్గఁబట్టి
కన్పించి గుండెలు కరగించు గిరికోట
తేల్కాగా గంటఁక తేలబట్టి
వినిపించి! ప్రాణంబులను గుప్పెటకు దెచ్చు
సింహగర్జనలు నశించబట్టి
రానిచ్చి! కాళ్లఁడగానని సెలవిచ్చు
ప్రభుశీవి బొత్తిగా వదలబట్టి

గీ. మనము ప్రాణమువలె నైకమత్యబలము
గలపతులు దుర్గతులపాల నిలువబట్టి
మహిమచితికి యీభరతసామ్రాజ్యలక్ష్మి
చచ్చి చావనిబ్రతుకంగో చావవలసె.

నాప్రాణధనులు, నామనోరథసారథులు, నాఅభిమానసామ్రాజ్య ధౌరేయులు, నాప్రణయగాన సుధాప్రవాహరాజహంసలు, నా భారతశూరాగ్రేసర వీరాభిమన్యులు, యీనిరంకుశ భేతాళప్రభుత్వకారాగారములలో ఎన్ని పడరానిపాట్లచే, కృశించు చుండునోగదా!

[మోహిని కోపంతో ప్రవేశం]

మోహి.—శుభమా! అంటు నాతనయులు నిన్ను చెట్టబట్టుట ఏమిటి యీఏడ్పుగొట్టుమొఖంతో నీవీమాదిరి వడియింట బడి ఘోష పెట్టుటమేమిటి, నీతీరు నాకేమి బాగుండలే.

రాజ్య—(మౌనముతో తలవంచుకొనును)

మోహి—నావంక చూచి మాట్లాడుటకే సిగ్గనిపించు చున్నదిగా.

రాజ్య—(దుఃఖమున) నాకు స్వస్థతగా లేదండి.

మోహి—స్వస్థతగా లేకపోవడానికి తీపరమా, పొద్దస్తమానము మనసు ఎక్కడో ఉంచుకొనే దాపరంగాని, లేవవేమి. అత్తగారన్నగౌరవంగూడా లేనిపాపిష్టిపిల్లవు దొరికావు, ఎట్లాగైతేనేమి.

రాజ్య—పాపిష్టిరాలితో, బహుశా బుద్ధిమంతులైన మీకొడుకులకు సంబంధమెందుకు. విడచిపెట్టక.

మోహి—ఎంత గడుసుదానవే చచ్చినా మాటపడవు (కోపముతో) యీతడవ నోరెత్తి సమాధానము చెప్పచూస్తాను. పెద్దంతరము చిన్నంతరము లేక ఈవరస తెగబలిసి కూయరాని కూతలెల్ల

కూస్తావా (భేతాళుడు ప్రవేశము) (ఏడ్పుగొంతుకతో) నేనే నా డుచేసుకొన్న మాయింటి ఆయనచేతనైనా పల్లెత్తుమాటపడి ఎరుగను దీనిపాట్లపగల. దీని నోరెప్పుడు పడుతుందోగానీ.

భేతా—ఏమదితల్లీ!

మోహి—నీవే యిప్పుడు రాకల్లుతే యీబ్రహ్మరాక్షసి చేతిలో చచ్చిపోయేదానినే రా నాతండ్రీ!

భేతా—(కోపావేశముతో) నీ పూర్వదుర్గర్వ మింకను సాగించదలచితివా (పోయి జుట్టుపట్టుకొని తన్నుచుండ)

[విద్యానిధి, ధర్మరాజు, బలుడు ప్రవేశము]

రాజ్య—(అపార దుఃఖమున లేచివచ్చి విద్యానిధీ ధర్మరాజు బలుల కాళ్ళపై బడుచు) నాప్రాణధనులార రక్షించుడు.

భేతా—తన్ని జుట్టుపట్టుకొని లేవనెత్తి (పడద్రోసి) ఎవడేనన్నడ్డగించేది?

రాజ్య—(పడి) అయ్యో దైవమా ఆపద్బాంధవా యింత నిర్దయా!

మోహి—(కోపముతో తన్ని) సిగ్గులేక గయ్యాళివై వాళ్లవాళ్లపై పడుచుంటివిగా.

విద్య—మహాపాతకము. నీప్రాణనాథుని ధిక్కరించటం తగునా?

బలు—దోషము, నీప్రాణపతిని ఎదిరించి మాట్లాడుట.

మోహి—అట్లా గడ్డిపెట్టండి నాయనా బుద్ధివచ్చునేమో?

భేతా—ఛీ! దీనిని పాపమని తలంపకూడదు పదండి పోదాం.

(అందరు నిష్క్రమింతురు)

మోహి—ఛీ! కన్నెత్తి దీనిమొఖమైనా చూడకూడదు.

(నిష్క్రమింతురు)

రాజ్య—(దుఃఖము) జగద్రక్షకా జనక నిర్విశేషా దయామయా ఆపద్బాంధవా!

చ. పతిని పతివ్రతానిరతిసాకిన సాధ్విని పేరుబడ్డ! భా
రతజననయిత్రి, పుత్రపదరాజము దాల్చిన రాజ్యలక్ష్మినై
క్షితిపై యీగిరాతునకుజిక్కి పరాభవమందునప్పు నా
పతులకు పౌరుషంబు కనుపట్టని దుర్గతికింక చచ్చెదన్.

(పడిపోవును)

తెరబడును.

2వ రంగం

నడిసముద్రపుమధ్య ద్వీపము

[శూరుడు, రత్నం చిరిగిమాసిపోయిన గుడ్డలచే వికారస్వరూపములు పడియుందురు]

శూరు—తమ్ముడా! మనజన్మ యీనడిసముద్రపుమధ్య గడచిపోవలసినదేనా!

రత్న—సముద్రునికి మనపై దయలేకపోయినప్పు గడువవలసినదే.

శూరు—

ఉ. మమ్ములగన్న మాభరతమాత పదాబ్జముబట్టియీపెభా
వమ్మునకెల్ల సంతసముపట్టగ భారతరాజ్యలక్ష్మితో
నిమ్మహిపై ప్రశస్తిగడియించు కుమారులబట్టె యీపిశా
చమ్ముల నల్పెరాక్రమల చందముసాగర జాలిలేదురా!

రత్న—ఆగర్భశ్రీమంతుడవనియూ నీవుపుల్లాసంతో ఎగసిపడుతున్నావు.

ఉ. నీకెరటాలచేతులలో నిక్కగనీటుగకొల్కుచున్ననీ
రాకొమరుల్గతుల్ పుడమిరాలిన మాకవిజాలిపుట్టురా?
నీకడభారతీయులకు నీచపుదుర్గతిపట్టెనేడు, ర
త్నాకరసాగరా తుదకుఅంతయు నీకును జాలిలేదు.

**శూరు**—నీఘోరమైన ఘోషగాని నీగభీరతరమైన స్వభావముగాని, నీ అనంతమైన విశాలహృదయముచేగాని,

ఉ. దేశముకై సమస్తము విధేయతగా నిలధారపోసి, ఆ
వేశముత్తిగ్గనట్టి రణవీరులకెమ్మెయినైన, సాయముల్
లేశముజేసిచూపెనె కసీసము వీసముగూడ ఆ సదు
ద్దేశము నీకిదేడ? అదదీనదయాబ్ధికిగాక సాగరా.

రత్నం—నీ అనివార్యశౌర్య గాంభీర్యముచేగాని ప్రచండబడబానల కీలావళియుతంబైన దివ్యతేజస్సుచేగాని నీ అపూర్వబలగర్వ సర్వహరణానేక పిరాలాపములచేగాని మావంక చూడుము.

మ. ధరణిన్ మూర్ఖులు మత్సహోదరులు సిద్ధాంతీణ్య ద్రోష్టః క్రియా
నిరతిన దుర్మతిఖనిన్ కటాకటికివాసినిన్‌బోలి దుర్మోహి నీ
పరతన్ భారతికామధేనువును నిర్బంధించి హింసించుచుం
డిరి యీలేగల పద్మునింతనిని తండ్రీమమ్ము రక్షించరా.

అన్నా! ఎంతమొఱపెట్టుకొన్ననూ; ఈసముద్రుడు జాలిపడ కున్నాడు. మనవంటి కష్టజీవులలో, బక్కచిక్కినవాళ్ళతో మాట్లాడటం అతని హోదాకు చిన్నతనం కాబోలు.

**శూరు**—తమ్ముడా! ఉన్నకొద్దీ, ఈ సముద్రుడు రౌద్రాకృతి దాలుస్తున్నాడు. ఇప్పుడితనికి ఆదరణంటే యేమో తెలియదు. ఆ త్రిజగన్మోహనుడైన దయాసముద్రుని ప్రార్థించుదాం రమ్మ.

రత్నం—అన్నా! నాకు ఆకలివేస్తున్నది.

**శూరు**—(కన్నీరుకారుస్తూ) ఆపద్బాంధవా! మా కష్టకాలంలో ఈ ఆకలిమంటలుకూడా యేమిటి? తమ్ముడా! కూలిరత్నమా! ఆకలివేసినప్పుడల్లా, యిక్కడ తీర్చువారెవరున్నారు? గుక్కెడు ఈ ఉప్పునీళ్లుత్రాగి చల్లార్చుకోవాలి. వార్ధరుకాబోలు వస్తు

న్నాడు. మనమిక్కడికి రావటంచూచి మండిపడతాడేమొ పోదాంపద.

ఇద్దరూ వెళ్లుచుండగా త్రాచుపాము కాటుతో శూరుడు "అబ్బా" అని పడిపోవును

రత్నం—ఏమిటి అన్నా!

**శూరు**—అబ్బా! పాము కాటువేసిందిరా.

రత్నం—అదిగో! కోడెత్రాచు, నా అన్నను కాటువేసి పొదలో దూరుతున్నది. అయ్యో! దైవమా! ఈదిక్కులేని అండమాను దీవులలో నా అన్నను నా నాగేటిపాటుదొరను పాము వాతను పెట్టితివా? అన్నా! హలాయుధా! శూరాగ్రేసరా! ఎక్కడ పాము ముట్టినది? మాట్లాడవేమి? ఈ భేతాళసామ్రాజ్యంలో, నా నాగేటిపాటుదొరను, నా రైతురాజును, నా శూరాగ్రేసర చక్రవర్తిని అకాలమృత్యుదేవత పొట్టనుపెట్టితివా! దైవమా! ఈ నిరపరాధులపైన, ఇంత నిరుపేదలమీద నీ కింత క్రౌర్యం ఎందుకయ్యా? దయలేదా ఓ పంచభూతములారా! మీకైననూ ఈ దీనులమీద దయపుట్టదా? ఓ అనంతగంభీర సాగరా! ఎంత కసిదీర్చుకొంటివిరా? ఓపాపిష్టికాలకర్కోటకా! నీ కసిదీరినదా ఓరీ! దరిద్రదేవతాపుత్రకా! సాధుజనహంతకా నీ కన్నులు చల్లారెనా?

**శూరు**—అబ్బా! అబ్బా! బ్రతకను తమ్ముడా!

రత్నం—(కౌగలించుకొని) అన్నా రైతురాజా నిన్ను విడిచిపెట్టి నేనుండలేను. బ్రతుకలేను.

**శూరు**—అయ్యో! తమ్ముడా! కూలిరత్నమా! నీగతి యెవరు చూస్తారు.

సీ. ధర్మచక్రముఁ ద్రిప్పి దైత్యబాధను బాపు
విద్యానిధుల గన్న వేదవతికి
ధర్మఖడ్గమువట్టి ధరణీతలంబేలు
ధర్మరాజులగన్న ధరణిసతికి
ధర్మలక్ష్మి గడించి ధర్మకర్మల నడ్పు
ధనబలులనుగన్న ఘనమహిళకు
ధర్మసంస్థలనెల్ల తమభుజమ్ము మోయు
కర్షకరాజుల గాంచినట్టి

గీ. భరతమాతకింక విధాతవ్రాతకతన
బలిమి నీకడగొట్టు బిడ్డలు బలియగు
చుండి రీనాడు వగవక గుండెపగిలి
మనదు బాపులతీరురా మాతృఋణము.

(పడిపోవును)

రత్నం—(దుఃఖముతో) అన్నా! రైతురాజా! నీకూలితమ్ములకింకా దిక్కెవరు? అన్నా! మనతల్లికి భరతమాతకు నేనేమనిచెప్పేది? శతవృద్ధుఁడైన జనకుని నేనెట్లా చూచేది? ఓ అండమానుదీవీ! నన్నుకూడా నీపొట్టబెట్టుకొని ఆకలి చల్లార్చుకో.

ఉ. అన్న! స్వతంత్రరాజ్యసుగుణాంబుధి? మంజులవాక్ప్రసూనసం
పన్నకళామృతాంజలి కృపానిధి! భారతవీరశూరభా
స్వన్నృపచంద్రశేఖర! ప్రచండహలాయుధ! భారతావనిన్
పెన్నిధివై శాంతములు పిక్కటిలన్ బడిపోతి వక్కటా.

అన్నా! నీపసితమ్ముని దిక్కుమాలిన అండమానుదీవికి నొప్ప జెప్పి పోతివా. అన్నా శూరాగ్రేసరా!

[వార్డరు ప్రవేశము]

వార్డ—నక్కి నక్కి యీమూలకు ఆమూలకు వచ్చి దాగటమేమిటి. కంటబడ్డప్పుడు దొంగివేషాలలో ఎక్కి ఎక్కి ఏడ్చుటేమిటి పారిపోవటానికి ఎత్తులా ఇది.

రత్న—అయ్యా! మాఅన్నను పాము గరచినది.

వార్డ—పాములేదు గీములేదు. పద ఎక్కడ (చూచి) కైలాసానికి దోవ పట్టాడుగాని పద.

రత్న—అయ్యా! మాఅన్నయ్య

వార్డ—అన్నా చచ్చాడు. సముద్రంలోకి యీశవస్థాములే నీవెందు కక్కడ? పద.

రత్న—సముద్రమా! మాకు దిక్కు. అన్నా నేనీ దుఃఖసముద్రంలో ఉండలేను (దూకుడుగా పోయి సముద్రంలో దూకి కనిపించకుండా పోవును)

వార్డ—ఆగే! ఏమిటీచిత్రం. పీడ సముద్రంలోకి దుమికాడేమిటి. పీడ వదలిందిలే మాకు. (నిష్క్రమించును)

3 వ రంగము

అరణ్యము.

[భీకర ఘోర క్రూరమృగావళులు ఘోరముగా ఘూర్ణిల్లుచుండును. దీనవదనులై భరతమాతా, జనకుడు సంచరించుచు కర్తవ్యాలోచనము సాహసదరు.]

భరత—ఆవచ్చునదెవరు?

జన—మనసంస్థానకవులు గాబోలు.

భరత—తిక్కశాస్త్రిగారా?

జన—అవును మనరాజ్యపతనముతో యీమనకవిసార్వభౌమునకుగూడ బ్రతుకుతెరువులేక అడవుల పాలైరిగా? ఔరా! ఎంత పాపిష్టికాలము దాపరించినది.

[తిక్క—శాస్త్రి ప్రవేశము]

జన, భరత—కవిసార్వభౌమా! నమస్కారములు (నమస్కరింతురు)

తిక్క—పరమేశ్వరా ఈపురాణదంపతులు యీఅష్టైశ్వర్య భోగ పారాయణులకు నేటికెంతదురంతకష్టము బట్టి నట్టడవిలోపడి రయ్యా! (కన్నీరు పెట్టుకొనును)

జన—కవిసార్వభౌమా! చింతిల్లకుము కుశలమేగదా భారతీయులు.

తిక్క—ఈనిరంకుశ భేతాళప్రభుత్వంలో కుశలమెక్కడిది. కుమారుల సౌఖ్యమెక్కడిది. అండమానులలో కొమిలికృశించుచున్నారు.

భరత—(దుఃఖమున) నాతండ్రులా,

చ. పుడమినివీరపుత్రుల నపూర్వయశోధన గేహమందు పు
ట్టెడుకడుపార ప్రేమగని ఏలినభారతమాతనేడు కా
రడవులగూలె యీవగపుటశ్రుకణమ్ములుచిమ్మువృష్టిలో
బడిపై మేఘగర్జనవిపాతవిఘాతములెన్నిసూచెనో.

జన—నాభారతవీరపుత్రులారా!

గీ. మేము బంగారుగడ్డపై మిమ్ముబెంచి
మీమృదుకుసుమ ప్రేమాంజలీమణి ప్ర
సూనడోలికలఁపసికూనలవలె
పెరుగుమాపై పిడుగులు గుప్పించదగునె.

కవిసార్వభౌమా! యీవార్ధక్యదశలో కుమారుల బలిమికలిమి గోల్పోయిబ్రతుకుట దుర్ఘటము.

తిక్క—జనకమహారాజా చింతిల్లకుడు వృద్ధదంపతు లిట్లు కన్నీరు బెట్టుటచే సకలక్షమాగుణ సంపన్నురాలగు భూదేవిగూడ నడగి సముద్రములో గలసిపోవును. ఆ వినవచ్చు ఆర్తకంఠధ్వని ఎవరిది?

భరత—(దుఃఖమున) నాబిడ్డడేమొ.

జన—పిచ్చిదానా నీబిడ్డలందరు నిర్బంధింపబడిరి.

తిక్క— అందరుకాదు హలాయుధుడైన శూరుడు. నిరాయుధుడైన కార్మికరత్నము.

జనకు—మిగిలినముగ్గురు.

తిక్క—మిగిలిన విద్యానిధి ధర్మరాజు బలుడు విడుదలకాబడి అనిరంకుశ భేతాళ నృపాలకులలోబడి బానిసలై బ్రతుకుచున్నారు.

భర—నాతండ్రులారా మీకెంత దురవస్థపట్టెరా వింటిరా తిరిగి ఆ ఆర్తారవము నా కడగొట్టుబిడ్డడే.

తిక్క—రత్నమేకాబోలు.

జన—మనబిడ్డడే.

భర—నాతండ్రీ! (కౌగలించుకొనును.)

జన—కుమారా! (కౌగలించుకొనును.)

తిక్క—ఆహా పుత్రవాత్సల్యము! అమూల్యము. జననీజనకుల ప్రేమ అపారము. నాయనా రత్నమా కుశలమా నీయన్న శూరుడు గూడా వచ్చుచున్నాడా.

రత్నం—అన్నా (దుఃఖమున బడిపోవును)

భరత—నాతండ్రీ శూరుడెక్కడ?

జనకు—దుఃఖపడెదవేమిరా తండ్రీ.

రత్నం—(దుఃఖమున) అన్నను పాము కరచినది.

భరత—(దుఃఖమున) నాతండ్రీ నా నాయనా (పడిపోవును)

జనకు—నాతనయా నాగేటిపోటుదొరా (పడిపోవును)

రత్నం—అన్నా! రైతురాజా (పడిపోవును)

తిక్క—దైవమా అమృతదృష్టిగల నీవు కూడా విషదృష్టి గలవాడవైతివా. అనుపమాన ధర్మపథానువరులైన నిరపరాధులైన నా భారతయోధులు నా నాగేటిపోటుగాండ్లు నీకేమి యెగ్గొనరించిరయ్యా, ఆపదోద్ధారకా!

భరత—(దుఃఖమున)

మ. కొడుకానగుమోములయ్య కొడుకా గోవర్ధనోద్ధారకా
పుడమిన్ భారతమాతజీవితము మాపున్ మోయగా నిత్తరిన్
కడుభారంబయి కూల్చితేమి కొడుకా, నావంశరత్నాకరా
చెడుగా కాలుడ నాహలాయుధుని నాచిన్నయ్యనిన్ జూపవా.

జనకు—(దుఃఖమున)

మ. సతమున్ బిడ్డలమీదచూపున తరించన్ గల్గు యీవృద్ధ దం
పతులీ ఘోరవిషాదవహ్ని కికగర్భచ్ఛేదమే వారియే
కుతలంబున్ మనుపన్ దురాగతము లీక్షోణీస్థలిన్ బుట్టె దు
ర్మతులారా ప్రళయాంబుధిన్ మునిగిపోరా మీరు మీరాజ్యముల్.

తిక్క—జనకమహారాజా!

జన—స్వామీ!

తిక్క—ఇప్పుడు మనమెంత విలపించినను ప్రయోజన మేమున్నది? ఇది అరణ్యము ఆలకించువారెవ్వరు? ఆదరించువారెవరు? అరణ్యరోదనమగును.

జనకు—అయ్యా నిజమే భావి కర్తవ్యమేమి

తిక్క—రాజ్యాధికారములోనున్న బిడ్డల పాలిటబడి మన దురవస్థ తీర్చుకొన జూచుటే.

జనకు—అవును మీరు భద్రముగా మాకు మార్గదర్శకులై గొనిపొండు.

(తెరబడును)

## 4 వ రంగము

### విరహప్రదేశము

[భేతాళుడు విద్యానిధి ప్రవేశము]

భేతా— విద్యానిధీ!

విద్యా— ప్రభూ !

భేతా— నాభాషాప్రభుత్వ పీఠము కడు నేర్పుతో అధిష్ఠించితివి. గాని మీ భాషారాక్షసులను కుంకుడువేళ్ళతో సయితము లాగించితివా.

విద్యా— చిత్తము చాలాభాగము నిర్మూలము జేసితిని.

భేతా— మతము సంగతి.

విద్యా— అదియు చాలభాగము చితిపివేయించినాను.

భేతా— సరే, ప్రజలకు మా ప్రభుత్వముపైన భక్తి విశ్వాసములు గలుగజేయించుచుండుము.

(భేతాళుడు నిష్క్రమించును)

విద్యా— బలవంతులదే రాజ్యము. కనుకనే ఏకఛత్రాధిపత్యముగా భరతఖండ మేలగల్గుచున్నారు. (చూచి) వీరెవరు ప్రేత మొగాలు.

[భరతమాత, జనకుడు, రత్నం, తిక్కశాస్త్రి ప్రవేశము]

విద్యా— ఈవికారస్వరూపములతోనున్న మీరందరెవరు ?

భరత— నాతండ్రీ నేను నీతల్లిని. వారు నీతండ్రి. వాడు నీతమ్ముడు. వారు కవిసార్వభౌములు. మమ్మునురచిపోతివా ?

విద్యా— (ఆశ్చర్యముతో అసహ్యగించుకొనుచు)

ఉ. ఎబ్బెరికంపురూపముల వేమిటి ? సిగ్గునులేక మీర లీ
దబ్బరలాడనేటికి వృథాధిషణా లిపినాన్నృపాలనర్

బెబ్బులియైనవాడెచట పిల్లికిబుట్టినవాడటంచు పె
ల్లబ్బురరీతి పిల్వబడెనల్పముగా ముదివోగ్గుదంపతుల్.

రత్నం—

మ. పులిగర్భంబున పిల్లికూనలయి భూపుల్ శేముషీదోర్బలుల్
కవికాలార్భటినున్న ఘోరరిపు భూకాంతాళినిన్ గెల్చుచున్
బలగర్వంబున తల్లిదండ్రులను యేడ్పించొచ్చి మైమర్పుతో
కొలువున్ దీర్చి కృతఘ్నులై తిరశతఘ్నుల్ ప్రేలుమీ ఆగ్రోమ్ములన్.

జనకు—నాయన తొందరపడకు.

విద్యా—ఓగీ అర్భకా ఏల నిరర్థకముగా ప్రేలెదవు.

భరత—నాతండ్రీ వాడు చంటివాడు. నీనాలవతమ్ముడు. నాగేటిపోటు
దారి శూరుడు.

ఉ. నీనినుమేనికాంతి కడునిగ్గుగదెచ్చిన రైతురాజు భూ
జాని కిరీటరత్నమణిసంపుట సద్ఘృణిజాలతేజుడున్
మానుషవేషరోషబల మానితకీర్తికి చక్రవర్తివి
ద్యానిధి యీకిరాతనృపదైత్యదురాగ్రహావృత్తి గూలెరా.

విద్యా—మీరెవరో నాకు తెలియదు. నీరోదన నాకేమియు
అర్థము కావటములేదు. మీమొగములు మీరు రాజద్రో
హముజేసిన వారివలె నున్నారు. ఏల యీవంకబొంకులు
చాలించుము. మిమ్మంటయుండిన మాకుకూడా దోషమాపా
దించును.

తిక్క—ఎంత కృతఘ్నతాదోషభూయిష్ఠులై తల్లిదండ్రుల నిరాదరించి
పోవుచుండిరి. భరతమాతా ఇటువంటి బిడ్డలగన్న దానవు నీవెట్లు
సుఖించగలవు.

జన—ఈరాజద్రోహము కుమారులదికాదు. మాపూర్వజన్మసంచితము
నకు ఫలము.

రత్నం—తల్లిదండ్రులారా అదిగో చిన్నన్న ధర్మరాజు వచ్చు చున్నాడు.

తిక్క—ఇతడైనా ఆదరణగలవాడగునా.

భర—నాపుణ్యము బాగుండిన బలుడుకూడా వచ్చుచున్నాడు.

తిక్క—ఇతడు కోశాధికారి ధనగర్వంబున మిట్టిపడువాడు యీతడు మట్టుకు తల్లిదండ్రులపై విశ్వాసము జూపగలవాడగును.

[ధర్మరాజు బలుడు ప్రవేశించుచుండగా]

రత్న—సీ. రత్నగర్భంబున రత్నాలుపొదిగిన
తలిదండ్రులిట్లు పేదలగుటేల
స్వర్ణపాలికలలో బ్రహ్మాదివనలచే
పెంచినవారిట్లు వెరచుటేల
గొప్పలోగిళ్లలో ద్రిప్పినవార లీవల
చెట్టుగుట్టలు పట్టుటేల
అమృతాన్నమును కడుపార బెట్టినవారు
తినుటకేలేక రాత్రింబవళ్లు
గీ. ఘోరదారుణాభీల సంక్షోభకార
జ్వాలవాలమైన క్షుధాగ్నికీలనడుమ
కుములుటేల కటకట మీగుండెగరుగ
దేలవినరేల మొర భారతీయులార.

తిక్క—ఆ చంటివానివాక్కు నొక్కింత వినియైనపొందు.

ధర్మ—చంటివానివాక్కు నీచంకకెత్తుకొని విను.

బలు—చంటివానివాక్కా మేము వినవలసినది.

భర—నాతండ్రులారా! మేము మీ తల్లిదండ్రులన్న సంగతి మరచితిరా.

జన—నా బిడ్డలారా! మీ చిన్నారితమ్ముడు హలాయుధుడు రైతు రాజు ఈ శ్వేతాశ్వప్రభుత్వములో చనిపోయినాడు తమ్ముల దురవస్థ తెలియదామీకు.

(ధర్మరాజు బలుడు కలిసి)

ధర్మ, బలు—తమ్ములెవరు ఇనుపకమ్ములు రాజద్రోహులకు చావుగాక బ్రతుకు కాయపడునా. పొండు అడవులలోబడి బ్రతుకుచుండుడు.

(నిష్క్రమింతురు)

తిక్క—భరతమాత సువీరకుమారుల కడుపుకోతకు పాపిష్టి కిరాతులు (చూచి) అదిగో మధుపానమత్తుడై భైరవుడు దుర్గార్వాతిశ యమున చిందులు త్రొక్కుచు వచ్చుచున్నాడు.

రత్నం—ఈగర్వపోతులు త్రాగుబోతులై అన్నలకు మాకు మోస బాటు గలుగజేసిన ఖలులయిన నేను సహించను.

(మీదికి బోవును)

భరత—(పట్టుకొని) నాతండ్రి తొందరపడకుము.

[భైరవుడు తూలుచు సోలుచు ప్రవేశము]

కీర్తన

రత్నం—(తల్లిచేతులలోనుంచి తప్పించుకొని దూకుడుగా పోవును)

భైర—ఓరీ! అర్భకా! ప్రేలుచున్నావేమి. అహహాహ నీఅన్నలుగా మీరంతా నాకొడుకులోయి. మీకు ప్రభువెవడు-నేనే. తెలుసునా అ హ హ హ నిల్చిచూడు. నేను చూచుచున్నా, చూడు నాదెబ్బ. (తూలిపడుచు) ఈతప్పు కాపాడి చూడు.

రత్న—(భైరవునిచేతిలో కత్తిలాగి పొడిచి చంపును)

జన—నాయనా! ఆగుము.

భరత—పాపము చంపకుతండ్రీ.

తిక్క—నిషపురుగును చంపకుండరాకూడదు. నాతండ్రీ!

రత్న—ఈభేతాళప్రభుత్వం వినాశనానికి ఈమాదిరి జాతర్లేలవసరం.

తిక్క—యదార్థం.

జన—నాకుమారా ఇది ప్రమాదసమయం. ఇచ్చట నిలువకూడదు.

తిక్క—ఇదియునిజమే. ఎచ్చటికిపోవుదము.

భర—ఎచ్చటకు వెళ్ళినను పట్టుపడక తప్పదు. ఈదాపుననే ఉండుట కొంతమంచిది.

తిక్క—నిజమే. ఇప్పుడెచ్చటికి పరాయికాకూడదు.

రత్న—ఆచెట్టుక్రందకు పోవుదమురండి. (నిష్క్రమించును)

[మోహిని ప్రవేశము]

మోహి—ఏమిది మాభైరవుడా ఏమిటిజనవదంతి భైరవా, భైరవా, ఎంచతగిన సన్యాసములేనిదే ఒంటరిగా పోవద్దని నేనెంత మొత్తుకొనుచున్నను వినకుంటివిగద. ఈ విపత్పర్వతము నీ తలపై ఎన్నడు ఎగిరిపడెరాతండ్రీ. నాతండ్రి మీఅన్న భేతాళున కీవార్త ఎపుడు తెలియునురా దగ్గరనెవరునూలేరుగదరా నాయనా గర్భదరిద్రముచే స్వదేశమువిడచి ఇచ్చటికివచ్చి సుఖముగా బ్రతుకుచుంటిమిగదాయని యువ్విళ్లూరుచుంటిమి గదరా. ఇంతలో ఈప్రళయమువచ్చి పడునని కలనైనా తలప లేదుగదరా కొడుకా ఎక్కడపడివుంటివిరా నాతండ్రి. ఈభరత మాత బ్రహ్మరక్కసియై నిన్ను బలిగొరెనాతండ్రీ.

గీ. ఇంత ఘోరదుర్దాంతదుష్టాంతమనుజ
హంతక కృతాంతపాపిష్టిసంతతులను
కంటివిపాటు నాదుకడుపును గాల్చితివిపాటు
పాతికే ఘాతకీ ఓసి భరతమాత?

నీకన్నబిడ్డలపై నీకెంతటిప్రియో నాబిడ్డలపై నాకంత ప్రియయని తెలియకున్నదా పాపిష్టిరాల నావరహాలతండ్రిని ఎక్కడ నీపొట్ట పెట్టుకొంటివి దయదాల్చి నిన్నిప్రాణములతో విడచిపెట్టినందుకు నావిధి బాగామా కృతఘ్నురాల!

మ. కొడుకా నాకొడుకా మరెప్పుడిది నాకొంపన్ప్రవేశించి నా
కడుపీమాదిరి కాల్చగల్గినదిరా కాలానలజ్వాలలన్
పుడమిన్ బ్రద్దలుజేసి ఆనెరియలన్ పూడ్పింతునో భారతీ
యుడనిన్నున్ పడద్రోసి నీజనని ఆయుర్దాయముం తీతురా.

కొడుకా నాకడుపుమంట చల్లారునట్లు కొడుకా భైరవా నీవెంట నన్నుకూడ తీసుకొనిపోక పోతివా.

[భేతాళుడు ప్రవేశము]

భేతా—అదేమితల్లీ దుఃఖించుచుంటివి.

మోహి—నాతండ్రీ.

గీ. పాపభీతిలేనట్టి యీ భారతీయ
జాతి దారుణకారణ వీతిహోత్ర
పు నుడిలోన మారణమయిపోయినాడు
రాకొడుక ! నీదు తమ్ముండు బ్రదుకగలమె.

భేతా—ఓరీ ! కృత్రిమాలోచనపారాయణులార ! భారతీయులార ఎంతసాహసము చూపించగల్గితిరి ఆత్రిభువనాధిపతులు అడ్డగించినను నా అప్రతిహతమై ప్రచండ ప్రతాపాగ్నిహోత్రపుగుండములో మిమ్ము మారణము చేయనిదే విడతునా నా తమ్ముని నీ పొట్టబెట్టుకొన్నప్పుడు నేను మీ ముప్పదిఆరుకోట్లజనమును నా పొట్టబెట్టుకొననిదే నిద్రింతునా ! ఈ భేతాళుని సమానదుర్బలభయంకరానల ప్రభలారెనని ఉట్టూతలూగుచుండిరిగా

విద్యానిధీ ఇంకను ముగ్గురిప్రాణములు తీతును నా తమ్ముని ఎవరు చంపిరో చెప్పుడు.

విద్యా— (భయమున) అయ్యా! దైవసాక్షిగా మే మేపాపమెరుగము తమరు సెలవిచ్చుచో హంతకు లెవ్వరైనదీ వెతకిపట్టి మీకు నొప్పగింతును.

మోహి—అప్పగింతురా.

ధర్మ—ముమ్మాటికి అప్పగించెదను.

భేతా—ఒప్పగించనిచో.

బలు—మమ్ము వురితీయుడు.

భేతా— సరే శీఘ్రమే వెతకి ఆ హంతకుల పట్టుకొనిరండు, పొండు.

(విద్యానిధి, ధర్మరాజు, బలుడు నిష్క్రమింతురు)

భేతా—వగవకు

ఉ. రోసమువచ్చి మోముపయి రోతగ ప్రేతకళల్ జనించి, స
న్యాసులుగా మదీయచరణమ్ములు వట్టినభారతీయులీ
మోసమునున్న వారిశిరముల్ నొసిమిన్ బలిమిన్ ధరిత్రి నీ
దోసిట తర్పణంబు నిడుతున్ నొలివెచ్చని రక్తధారన్.

మోహి—అప్పుడుగాని నాకడుపుమంట చల్లారదు.

భేతా—అదిగో వచ్చుచున్నారు యీమూర్ఖులే తమ్ముని జంపినహంతకులై యుండవచ్చును.

[భరతమాత, జనకుడు, రత్నం, తర్కశాస్త్రి, విద్యానిధి, ధర్మరాజు, బలుడు ప్రవేశింతురు]

విద్యా—ప్రభూ! వీరలే తమసోదరులను జంపిన చెడుగులు.

ధర్మ—తమతమ్ముని పొట్టబెట్టుకొనిన ఘాతకులు.

బలు—తమసోదరుల వధియించిన హంతకులు.

భేతా——ఔరా! పాపిష్టినష్టజాతకులారా! నరహంతకులార! ఈప్రచండ ప్రళయకాల పాథోధి బడబాగ్నిజ్వాలభీభత్స్వరూప రౌద్రాకృతి నుంచి తప్పించుకొనిపోగలరా? నిలుడు.

రత్నం——అయ్యా! యేల? ఈనిరర్థకనిష్కారణ శుష్కగర్జన.

భేతా——అవురా! అర్భకా! నిర్భయముగా మాట్లాడుచుంటివి. ద్వీపాంతరవాసమునుంచి యెట్లు వచ్చితి.

రత్న——అది మా సాహసము.

భేతా——ఏదీ సాహసము. ప్రభంజనా దండధరా!

[ప్రభంజనుడు దండధరుడు ప్రవేశము]

భేతా——శీఘ్రమే వీని గొంపోయి చిత్రవధ.

భర——అయ్యా! పసివానిమాటలకు తామసము తగునా!

మోహి——ఓసీ! గయ్యాళిగంపా! నా పసికూనను చంపతగునా. దీనిని కూడ గొనిపోయి వధించుడు.

భేతా——ఆరక్కసినిగూడ గొనిపొండు.

జన——ఆ పతివ్రతారత్నమును జంపిన మీ కేమిలాభము.

భేతా——నిన్నుగూడ చంపమందువా.

తిక్క——అయ్యో! అదికాదు. నిరపరాధులము. కొంచెము విచారించుడు.

భేతా——ప్రభంజనా! వీరినందరిని గొనిపోయి వురితీయుడు.

రత్న——

సీ. కడగండ్లలో మోసికనిపెంచినట్టి మా
తల్లికి కాళ్ల బంధాలువేసి
అల్లారుముద్దుగా అఖిలభాగ్యములిచ్చు
తండ్రికి సంకెళ్లు దయదగిల్చి

వేదోక్తనాదోక్తముగా తోడబుట్టిన
తమ్ముల నడిసముద్రమునబెట్టి
చల్లని ఆశీర్వచనమిచ్చి గాచెడి
కవిసార్వభౌముల కాలదన్ని
గీ. ఈనిరంకుశభేతాళదానవేశ్వ
రపరిపాలనా ఖండధురంధరత్వ
ముందు బలియిచ్చుటకు మీకుబుద్ధిపుట్టి
తీసికొనివచ్చిరా భారతీయులార
మిన్నకుండెదరేల నా యన్నలారా.

భేతాళనామధేయా సకలసామ్రాజ్యభాగేయా నాతల్లిదండ్రులు వృద్ధులు. వారు తమ్ముని చంపినవారుకారు. ఈకవిసార్వభౌముడు. అమాయకుడు. బలహీనుడు ఇతడు హంతకుడుగాడు నేనే. నీతమ్ముని జంపినది. హంతకుడ నేనే? వారిని వదలి నన్నుగట్టియుడు. మీభేతాళ సామ్రాజ్యము వర్ధిల్లజేసుకొనుడు.

భర—నాతండ్రీ నాకు దిక్కెవ్వరు.

జన—నాకుమారా నావంక జూచువారెవరు.

తిక్క—నాపుత్రరత్నమా మామొర వినువారెవరు.

భేతా—ప్రభంజనా దండధరా! యీహంతకుని బంధించి వారందరిని వదలిపెట్టుడు రేపు ఈహంతకుని చిత్రవధజేయుటకు తగిన సన్నాహములు భద్రపరుచుడు. (నిష్క్రమించును)

ప్రభం—(రత్నమునకు సంకెళ్లువేసి మిగతా వారిని వదలివేసి) పొండయ్యా మీరు. ఆలస్యముజేయకుడు.

దండ—మరల మీకు పట్టిన యురి, మాకు పట్టునేమో పదండి పదండి త్వరగా.

భర—(దుఃఖమున) నా తండ్రీ (కౌగలించుకొనును)

జన—(దుఃఖమున) నా బంగారుతండ్రీ (కౌగలించుకొనును)

రత్నం—తల్లీ భరతమాతా. జాతస్యమరణం ధృవం పుట్టినవాడు చావకమానడు. పుట్టి తల్లిదండ్రుల సేవజేసి చచ్చినవాడు ధన్యుడు మీ పూజనీయమైన మీపాదరవిందముల సేవజేయుటను భగవంతుడు నాకు ఆయుర్దాయమిచ్చిన కృతార్థుడనయ్యెడి వాడను. జనకా చింతింపకము. అయ్యా మీ యోపికకాలము. ఇట్టి చింతలకు వ్యర్థముజేయక ప్రపంచశాంతికి అరణ్యసీమలో తపస్సుజేయుడు. కవిసార్వభౌమా ఇంత పిచ్చివాడవేమయ్యా. సమస్తము తెలిసిన మీ వంటి కొప్పగొప్పలిట్లు దుఃఖించుట తగునా కరుణారసమ్ము జిమ్మి వీరరసమును బుట్టించు నాటకములు నవలలు రచించి చరితార్థులుకండు మీ వంటి కవిచక్రవర్తులవలననే ఏనాటికైనా ప్రపంచశాంతి జేకూరును. చింతిల్లకుము, జననీజనకులారా మా కడగొట్టు బిడ్డపొందించు యీ కడసారి కృతఘ్నతాపూర్వకమైన అభివందనములు గైకొనుడు. ధైర్యము విడనాడకుడు.

(భరత, జనక, తిక్క—శాస్త్రి) కొడుకా నా వరహాలతండ్రీ!

ప్రభం—ఓహో! బాగానే వుంది యీవ్యవహారము.

రత్నం—జననీజనకులారా! చింతిల్లకుడు.

(భరత, జనక, తిక్క—శాస్త్రి నిష్క్రమింతురు)

5 వ రంగము

[దండ, ప్రభంజనుడు ఖడ్గపాణులై రత్నమున కిరుప్రక్కల నిలువబడుదురు]

రత్నం—ఈశ్వరా జగదీశ్వరా అవ్యాజ కరుణాకటాక్షము. ఈభౌతిక దేహమందు నన్ను పడలేని అమూల్యమైన వివిధాలంకారము

లతో శోభిల్లజేయుచుండిన యీ విశ్వనికేతనమునకు పంపి నా వలన ఏమిజేయుచుంటినయ్యా నీఅపారకృపావారాన్నిధిలో నెలకొల్పబడిన నిత్యభక్తి ధర్మస్వర్ణ సౌధములందు దిరుగాడి అమృతాహ్నముల అనుభవించి మైమరచి యుంటినేగాని సార్థకము సంపూర్ణముగా సంకల్పశుద్ధిగా మాతృదేశారాధనమైన సేయక పోతినిగదా.

[రాజ్యలక్ష్మి ప్రవేశించుచూ]

నర్తన

ఎంతటి కఠినతజూపె నరాత్ముడకట
కూలివారిపైన జాలిలేకుండిన
కలుషుడు యీనృపదైత్యుడు ॥ఎంత॥
కూలిరాజసార్వభౌముడఖిల
రాజశిరోభూషణుడౌట
నేటికని తెల్పని భేతాళుండవనీస్థలీ ॥ఎంత॥
ఎన్నికష్టములనురాని ఎవ్వరడ్డుపడినగాని
సాహసమున కూలిదొరను గావనిదిక నిదురింతునె ॥ఎంత॥

ప్రభంజనుడు—దండధరా ఆదెయ్యమెచ్చటిది.

దండ—దయ్యమెచ్చటరా (రాజ్యలక్ష్మి వికారరూపిణియై ప్రవేశము)

రాజ్య—దయ్యమే! నేను దయ్యమై మిమ్ముబట్టటానికె వచ్చాను. విశ్వాసఘాతకులారా! మీరీగడ్డపై నుండి కదలిపోయె అంతవరకు నేను దయ్యమైపట్టి మీకువూపిరాడనిత్తునా.

దండ—అరే! దొరసానిగారురా.

ప్రభం—అమ్మా క్షమింపుడు. నాకది ప్రభువువారిచ్చిన ఆజ్ఞ.

రాజ్య—ఇదిరాణీగారిఆజ్ఞ వదలిపొండు. లేదామీకు పుట్టగతులుండవు.

ప్రభం—వెనుకకు పోయినను గొయ్యి ముందుకు పోయిన నుయ్యి అన్న సామెతగా వున్నది మనఖర్మము.

దండ—వీరికికాదురా వురి మనయిద్దరి మెడకు జుట్టుకున్నది.

రత్నం—దేవీ రాజ్యలక్ష్మీ నీకీ వికృతాకారమేమి.

రాజ్య—

గీ. చతురుదధి పరివేష్టిత చాతురీవ
సుంధరాచక్రమును భుజస్కంధముపై
మోయుకూలి తండ్రికి నేటికాయులేల
దీరు చిత్రవధకు మాపుమారిపోయె.

రత్నం—దేవీ చింతించకు.

గీ. పడతి యీఘోరమారణపాలనా! ని
రంకుశ నృపాలభేతాళరాజ్యనాశ
నమ్మున కిలపై నావంటి తమ్ములెంద
రింక బలికావలయునో సహించగలవే.

రాక్క—అదిగో భేతాళుడు వస్తూన్నాడు.

గీ. యీనిరంకుశభేతాళుడే గదా! మ
దీయవజ్రహాలాయుధుదిక్కు మొక్కు
లేనివానిగాజేసినా నాప్రాణధనుడ
వైన కూలిదొరా నిన్నమాంతమిపుడు
ప్రమింగ చనుదెంచుచుండె తిమింగలముగ

అక్కటా ఆడదాన నేనడ్డగలనే.

రత్నం—నాభరతరాజ్యలక్ష్మీ? అపారవిద్యాసముద్రులైన అన్నలు మానసముద్రాలంకారులై అఖండ బలపరాక్రమసింహులయిన

అన్నలు వంటి పిరికిపందవై కిరుకిర్వ్రతమువంటి ధనికులైన అన్నలు చాతగాని సలిమిడిసుద్దులై ముసుగువేసుకొని మూల బడి బానిసలైనప్పుడు.

గీ. ఆడదానవై అబలవై అఖిలభార
తావనీ కోమలారామ జీవమృదుస
రోవరమృణాళనాళమై నీవకట క
టా! నిరంకుశగజముల నడ్డగొనుట?

ప్రభం—దండధరా ప్రభువురా.

దండ— ప్రభంజనా ఆడదొరసానిగారిని పొమ్మనరా.

ప్రభం—అమ్మా దొరసానిగారు దొరగారొస్తున్నారు. మీకు మాట వస్తుంది మీరుపొండి.

(రత్నమున కిరుప్రక్కల ఖడ్గపాణులై నిలబడెదరు)

రాజ్య— నానాగేటిపాటి దొరను. నాకడనొట్టు కూలిందొరను. మీదొరల పొట్టనుబెట్టి నేనెచ్చటికి పోదును? యింకా యీభరత రాజ్యలక్ష్మి మీకు మీదొరలకు దక్కనిచ్చెదనా? అన్నఆహారాల్ని ముట్టనీయక కంటికి నిద్రపట్టనీయక రూపుమాపనిదె వదలిపోవునుగా?

[విద్యానిధి, ధర్మరాజు, బలుడు, మోహిని భేతాళుడు ప్రవేశింతురు]

భేతా—(కోపోద్రేకంతో)

శా. పారావారపరీత భూవలయ శుంభద్గ్రావ దంభోళినై
వీరానేకపసింహమై చెలగు ఈ భేతాళునిన్ నేడు, ధి
క్కారం బెవ్వడు సేయునో యతని మస్తకంబుచే గూల్చి, భూ
భారంబె నుడిగింతువాడు పసిపాపండైన నూకొందునే.

రాజ్య——(మొదరుగా బోయి) ప్రభూ! పతిభిక్ష పెట్టి యీ దీనురాలి కాపాడుము.

భేతా——పతిభిక్ష గాదు నీకు పుత్రభిక్ష పెట్టెదను. దండధరా దాని నావల కీడ్చుకొనిపొమ్ము.

దండ——చిత్తము మహాప్రభూ (రాజ్యలక్ష్మిని గొనిపోవు చున్నప్పుడు)

రాజ్య——(రత్నసింహునకు నమస్కరించి) నాధా! నాకూలిదొరా నీదాసు రాలికి సెలవిమ్ము.

రత్నం——సౌభాగ్యవతీ! దుఃఖించకుము నాభరతమాతను, నాజనక రాజసార్వభౌముని మరచి యుండకుము పొమ్ము. కష్టసుఖములు శాశ్వతములు గావు.

భేతా——దండధరా ఏమది తీసుకొనిపొమ్ము.

దండ——చిత్తము (రాజ్యలక్ష్మిని నిష్క్రమింపుచు)

భేతా——విద్యానిధీ వధగావింతమా.

విద్యా——చిత్తము.

భేతా——ధర్మరాజా ఇటువంటి రాజద్రోహులు దయదగ్గవచ్చునా.

ధర్మ——సుమ్మాటికి దయదాల్పరాదు.

భేతా——బలా వీనిని పాపమనవచ్చునా.

బలు——పాప మేమిటికి ఇటువంటి రాజద్రోహులను పాపమనుట మహా పాతకము.

భేతా——తల్లీ, భేతాళసామ్రాజ్య కల్పవల్లీ ఇదిగో నా తమ్ముని పొట్ట బెట్టుకొన్న యీ దుష్టుని ఖండించి నీ కడుపు సల్లార్చెదను (ఖడ్గమెత్తును)

మోహి——నా తండ్రీ నా కడుపుమంట చల్లారును.

రత్నం—అన్నా అసమాన విద్యానిధీ అన్నా ధర్మరాజాగ్రణీ అన్నా ధన బలా. కడ కివె మీా కనేక నమస్కారములు మన తలిదండ్రుల కున్నటువంటి దుఃఖరణమెట్లు మారునో తెలసికొనుడు. వారికి నాకడసారి నమస్కారము లందజేయుడు. దీనదయాళ్వా అపార ప్రేమాంబుధీ నాశతవృద్ధులైన తలిదండ్రుల కాపాడుము. అది యేనా తుదిసారి ప్రార్థన.

భేతా—(క్రోధోద్రేకము) నరహంతకా నీకిదియే తుదిశిక్ష (దూకుడుగా బోయి రత్నమును బడద్రోసి నరికి ఖండలు విరజిమ్ముచు భీకరముగా)

యీభేతాళ సామ్రాజ్య శాసనోల్లంఘనము సేసినవారి కెల్లా యీచిత్రవధ తప్పదు. ఇది నాశపథము.

(అందరు నిష్క్రమింతురు)

అప్పుడు భూనభోంతరాళాలు పిక్కటిల్లునట్లు విషాదధ్వను లతో వాద్యములు వాయించవలయు)

[భరతమాతా జనకుడు ప్రవేశము]

భరత—(దుఃఖముతో) నావరహాల తండ్రీ కూలి ద్వారా యెక్కడున్నావురా.

జనకు—నారతనాలబొజ్జా కూలిద్వారా యెక్కడికి పోతివిరా.

భరత—నాథా నాకూలిరత్న మెక్కడ.

జనకు—ప్రేయసీ! మనకూలిపాపణ్ణి కూడా యీనిరంకుశ భేతాళుడు పొట్ట బెట్టుకున్నాడేమో.

భరత—

సీ. బక్కచిక్కిన పిక్కబలిమి తెక్కబలిమి
బొర్రన్నలకు ధారవోయువాఁడు

ముదుతలువదు టొక్క తపముచుఁగలవారి
బొక్కసములనెల్ల పూడ్చువాఁడు
ఱాతిఅప్పను మ్రింగి నిల్చుకొని డే
గలకంట గువ్వగాఁ బడినవాఁడు
రైతు రాజాగ్రణి రతనాలకోటలో
కోడిపుంజుగతిర్గ కూలిబిడ్డ
గీ. డకటకట ! బలియాయెనే అసురభీక
రమ్యగభేతాళపాతాళ రాజ్యమందు
కూలిపాపఁడు బలియైన గూడనింక
బ్రదికియుంటిమి జీవచ్ఛవాలవోలె.

జనకు—దేవీ ! (దుఃఖమున) ఈరుధిరప్రవాహ మెచ్చటిది ?

భరత—నాథా ! నాకూలిరత్నమును ఈకిరాతకులు వంచించిరా ఆశిర స్సెవరిది. (దగ్గరకు పోయి చూచి) నాతనయుడే, నాకూలి రత్నమా! నాచిన్నయా! నానగుమోములయ్యా. (పడిపోవును)

జన—ఎంతఘోరము! ఎంత పరంతపాపభూయిష్ఠులు! వృద్ధులకన్నీరు లోకమునకు క్షేమమా ! క్షామముగాని (దుఃఖమున) నాకూలి తండ్రీ ! నాకార్మికరత్నమా ! నిన్ను చంపుకొని జీవచ్ఛవములై యున్న యీతలిదండ్రుల లెంతపాపులోగదా ! నాకూలిదొరా! నీవుకూడ నాగేటిపోటుదగ్గరకు పోతివా ! నాతండ్రీ !

[తిక్కశాస్త్రి మహాజనముతో ప్రవేశము]

తిక్క— కీర్తన

భేతాళ సామ్రాజ్య విధ్వంసమునకు
బాలభారత వీరశూరాభిమన్యుల్

ప్రతియింటిలో బుట్టి వర్ధిల్లవలయును
భేతాళసామ్రాజ్య విధ్వంసమునకు.

ఈ నెత్తుటికాలువ నా కూలిరత్నంలోనుంచి ప్రసవించినదా యేమి ? (చూచి దుఃఖమున) నా కూలిరత్నమును చిదిమి రక్తప్రవాహమై యీ నిరంకుశభోగలాలసుల సుఖాసీనాగారాల పురుషూలములకు దప్పికదీర్చు చున్నాను, నానాగేటికి పాపదారి నాకూలిరత్నము యీ నిరంకుశ భేతాళప్రభుత్వంలో నుసియై బలియైన సంగతి నేటికైనను తెలియు చున్నదా, సోదరులారా ! భారతపుత్రులారా ! యిది ప్రశాంత సమయముకాదు. ఇదిగో నా ప్రియమైన మన కిసాను తమ్ముడైన కూలి రత్నం తునియతునియలయినాడు చూడుడు. దేశమాత కంటికి మింటికి నేకధారగా నశ్రువులగార్చుచున్నది. మన సుందర మాతృ పుత్రులము మనకు యిచ్చదశ ఆమె కటాక్షవీక్షణములచేతనే ఆమె దుఃఖోప శమనము మన విధి ఆమె అశ్రుధారల నరికట్టుటకు మనము రక్తధారల కార్చుటకైనను వెనుదీయ కూడదు. కలకాలము బానిసలమై జీవచ్ఛవం బుల మాదిరి యీ భేతాళప్రభుత్వపాదరక్షల ప్రహారణములు తగిలిపడి యుండుటకంటె చచ్చి వీరస్వర్గమనుభవించుట మేలు, జీవించితిమా స్వతంత్ర జీవనము ప్రమందితిమా వీరస్వర్గము కవిసార్వభౌములార, పండిత వేదండములార, మేము అద్వితీయ ప్రతిభా సంపత్తులను యీ సమయ ములో పుష్పమకరందము నాస్వాదించు సోమరితుమ్మెదలమీదనే వృథా చేయకుడు. ఈసమయము భట్రాజుకవిత్వమునకును, సమయముకాదు. దేశమందంతటను ఈకవిత్వములే తాండవించుచున్నవి. దేశబానిసత్వ మును పటాపంచలుచేయగల వ్రాతలే వ్రాతలు, దేశబానిసత్వమునకై పాడబడు గేయములే గేయములు, దేశబానిసత్వ విధ్వంసమునకై ఆడ బడు సినిమాలే సినిమాలు, దేశబానిసత్వ విచ్ఛేదనమునకై నటించే నటులే

నటరాజులు, మనదేశ బానిసత్వకళంకమును తుడిచివేయగల వీరులే వీరులు. దేశబానిసత్వమును నిర్మూలింపగల విద్యలే విద్యలు. వీర రస ప్రధానరచనలకే యిది సమయము. ఓ అభావకవులారా! యీకూలి రాజును పుణ్యారక్తస్రవంతిలో స్నానముచేయించు.

కీర్తన

తల్లులందరు వీరగ్రంధములు దీసి
వీరపూజలు చేసి స్పృహ తప్పియున్న
భరతమాతను లేపి ధైర్యంబు గొల్పి
జయభేరితో జగతి కంపించునట్లు.

(తెరపడును)

## స వ ర ణ ప ట్టి క.

| పుట. | పంక్తి. | తప్పు. | సవరణ. |
|---|---|---|---|
| 4 | 12 | శృంగార | సుస్నిగ్ధ |
| 16 | 4 | లేదండి | లేరండి |
| 17 | 16 | మీరేమి | మీపేరేమి |
| 26 | 5 | తనయులెల్ల | తనయులుండ |
| 29 | 7 | దుస్స్వప్నాలు | దుస్స్వప్నాలురోజూ |
| 33 | 23 | హాళక్కి | హాలుళక్కి |
| 37 | 12 | | ఛేతా :— |
| .. | .. | ముప్నె | ముస్నె |
| 40 | 4 | పట్టుబడులు | పెట్టుబడులు |
| .. | 7 | రైతులును | రైతులు |
| .. | 10 | ఏలివారి | ఏలినవారి |
| 48 | 7 | పొగతీయ | పొగరుతీయ |
| 50 | 19 | దెచ్చునుగా | దెచ్చెనుగా |
| 56 | 11 | భరతవర్షము | భరతవర్షమునెల్ల |
| 60 | 2 | సంస్థాపించుటే | సంస్థాపించుటే |
| .. | 5 | లెట్టించు | పెట్టించు |
| 61 | 2 | స్త్రీవంత | శ్రీమంత |
| .. | 25 | ఛీరు | భీరు |
| 64 | 13 | మా | మీ |
| 68 | 9 | పిచ్చిదాని | పిచ్చివాని |
| 70 | 14 | వచ్చినా | వచ్చి |
| 72 | 16 | పుట్టలేదు | పుట్టుటలేదు |
| .. | 19 | చుండిస | చుండిన |
| 83 | 8 | కొమిలి | కుమిలి |
| 87 | 7 | రళతఘ్నుల్ | రకృతఘ్నుల్ |
| .. | 8 | నాయన | నాయనా |
| .. | 10 | నాలవ | నాల్గవ |
| 97 | 8 | కాయులెల్ల | కాయువెల్ల |
| 98 | 1 | వంటి | వట్టి |
| 102 | 18 | మేము | మీరుమా |